శనివారం
14•12•2019
కరీంనగర్

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

• వెల. రూ. 6.50
• సంపుటి 9 • సంచిక 169
• పేజీలు : 14 +16

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE









## ఆ నలుగురిని ఉరితీయండి

- పటియాలాహౌస్ కోర్టులో నిర్భయ తల్లి వ్యాజ్యం
- బుధవారానికి విచారణ వాయిదా
- అక్షయ్ రివ్యూ పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ సుప్రీంలో నిర్భయ తల్లి ఇంప్లీడ్ పిటిషన్
- మంగళవారం విచారణ.. దోషులకు 16న ఉరి లేనట్టే!

III



## సుప్రీంకోర్టు చెప్పేదాకా మృతదేహాలు భద్రపర్చండి

- చటాన్‌పల్లి ఎన్‌కౌంటర్ కేసులో హైకోర్టు ఉత్తర్వులు
- సుప్రీం ఆదేశాల నేపథ్యంలో జోక్యం చేసుకోని హైకోర్టు
- ఎన్‌కౌంటర్ కేసు విచారణ నిరవధిక వాయిదా

3

## లోకాయుక్త చట్టానికి సవరణ

- ఫైల్‌పై గవర్నర్ సంతకం
- ఆర్డినెన్స్ జారీచేసిన ప్రభుత్వం
- హైకోర్టు రిటైర్డ్ జడ్జిని లోకాయుక్తగా నియమించుకునే అవకాశం

2

## మోడల్‌స్కూల్ టీచర్లకు సర్వీస్‌రూల్స్

- 3వేల మంది పీజీటీ, టీజీటీలకు వర్తింపు
- జీవో జారీచేసిన ప్రభుత్వం
- ఉపాధ్యాయుల హర్షాతిరేకాలు

2

# క్యాబ్‌పై జగడం!

**పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలుచేయబోమంటున్న పలు రాష్ట్రాలు**

- తిరస్కరించే హక్కు లేదన్న కేంద్రం
- క్యాబ్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్లు
- దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు
- ఈశాన్య రాష్ట్రాల్లో కర్ఫ్యూను ధిక్కరిస్తున్న ప్రజలు
- జపాన్ ప్రధాని భారత పర్యటన వాయిదా
- అమిత్‌షా ఈశాన్య రాష్ట్రాల పర్యటన రద్దు

**న్యూఢిల్లీ/కోల్‌కతా/గువాహటి/ముంబై, డిసెంబర్ 13:**

పౌరసత్వ సవరణ చట్టం (క్యాబ్) రగిలించిన వివాదం కొనసాగుతున్నది. తాజాగా మరో కొత్త వివాదం ముందుకొచ్చింది. క్యాబ్‌ను అమలు చేయబోమని పలు రాష్ట్రాలు ప్రకటిస్తుండగా.. ఈ అంశం కేంద్రం జాబితాలో ఉన్నదని, తిరస్కరించే హక్కు రాష్ట్రాలకు లేదని కేంద్ర ప్రభుత్వం తేల్చిచెప్తున్నది. శుక్రవారం క్యాబ్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. మరోవైపు దేశవ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో మొదలైన నిరసన.. క్రమంగా ఇతర రాష్ట్రాలకూ విస్తరిస్తున్నది. శుక్రవారం ఈశాన్య రాష్ట్రాల్లో ప్రజలు కర్ఫ్యూను ధిక్కరించి రోడ్ల మీదికి రాగా, ఢిల్లీలో జమియాత్ ఉలేమా ఏ హింద్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. పశ్చిమబెంగాల్ రణరంగంగా మారింది. తెలంగాణ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లోనూ ఆందోళనలు కొనసాగాయి. ప్రధానంగా ముస్లింలు నిరసనల్లో పాల్గొన్నారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో జపాన్ ప్రధాని షింజో అబే భారత పర్యటన వాయిదా పడింది. ఆయన ఈ నెల 15-17 మధ్య భారత్‌లో పర్యటించాల్సి ఉన్నది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం తన రెండురోజుల ఈశాన్యరాష్ట్రాల పర్యటనను రద్దు చేసుకున్నారు.




పార్లమెంట్‌లో ఆమోదం పొందిన పౌరసత్వ సవరణ బిల్లును వెనుకకు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ శుక్రవారం హైదరాబాద్‌లో వాదత్ ఏ ఇస్లామీ అధ్యక్షుడు మౌలానా మహ్మద్ నసీరుద్దీన్‌షా నేతృత్వంలో నిరసన తెలియజేస్తున్న దృశ్యం

భారత్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని అమెరికా, ఐక్యరాజ్యసమితి తెలిపాయి.

**పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలుచేయబోం**

పౌరసత్వ సవరణ చట్టాన్ని తమ రాష్ట్రంలో అమలుచేయబోమంటూ ఇప్పటికే కేరళ, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించగా శుక్రవారం మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ సైతం అదే బాటలో నడిచాయి. పౌరసత్వ సవరణ చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అమలుచేయబోమని మధ్యప్రదేశ్ సీఎం కమల్‌నాథ్, పశ్చిమబెంగాల్ సీఎం మమతాబెనర్జీ, ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ భగేల్ ప్రకటించారు. మహారాష్ట్రలోనూ ఈ చట్టాన్ని అమలుకానీయబోమని కాంగ్రెస్ నేత, రాష్ట్ర మంత్రి నితిన్‌రౌత్ ప్రకటించారు. సీఎం ఉద్ధవ్‌ఠాక్రే కూడా తమతో

మిగతా 5వ పేజీలో

## ఎలక్ట్రానిక్స్, అపారెల్ రంగంలో పెట్టుబడులు

**మంత్రి కేటీఆర్‌తో భేటీలో పారిశ్రామికవేత్తల ఆసక్తి**

**త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్న బృందం**

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఎలక్ట్రానిక్స్, వస్త్ర (అపారెల్) రంగాలకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారు. రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న వినూత్న విధానాలపై సర్వత్రా ఆసక్తి వ్యక్తమవుతుండటంతో ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కే తారకరామారావు శుక్రవారం బెంగళూరులో ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్ అసోసియేషన్ (ఐఈఎస్‌ఏ) ప్రతినిధులతోపాటు వస్త్ర పరిశ్రమ ప్రతినిధులతో వేర్వేరుగా భేటీ అయ్యారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా వారికి వివరించారు. పారిశ్రామికవేత్తలను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న టీఎస్‌ఐపాస్‌తోపాటు రాష్ట్రంలో పెట్టుబడులకు ఎంతో అనువైన వాతావరణం ఉన్నదని, మానవవనరులు, మౌలిక సదుపాయాలు, సులభతర వాణిజ్యం (ఈవోడీబీ)లో తెలంగాణ దేశంలోనే ముందంజలో ఉన్నదని మంత్రి కేటీఆర్ తెలిపారు. జౌళి (టెక్స్‌టైల్) రంగంలో కొరియా సంస్థ 'యంగ్‌వన్' భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో ఎలక్ట్రానిక్ పరిశ్రమకు మంచి అవకాశాలున్నాయని, ఇక్కడ ఏర్పాటుచేసిన రెండు ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్లలో పలు కంపెనీలు పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. మూడో క్లస్టర్ కోసం ఇటీవలే కేంద్రానికి లేఖ రాశామన్నారు. రాబోయే



శుక్రవారం బెంగళూరులో ఐఈఎస్‌ఏ ప్రతినిధులతో సమావేశమైన మంత్రి కే తారకరామారావు, పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్

రోజుల్లో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమకు పెరుగనున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని తెలంగాణలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని మంత్రి కేటీఆర్ వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్, చేనేత, జౌళిశాఖ డైరెక్టర్ శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

**కేటీఆర్‌తో భేటీ అద్భుతం..**

మంత్రి కేటీఆర్‌తో సమావేశం అద్భుతంగా జరిగిందని ఐఈఎస్‌ఏ ప్రతినిధులు ట్వీట్ చేశారు. అనేక అంశాలపై కేటీఆర్‌తో చర్చించి తమ సందేహాలను నివృత్తిచేసుకున్నామని వారు పేర్కొంటూ.. త్వరలో తెలంగాణలో పర్యటించనున్నట్టు వెల్లడించారు.

# రైతును రాజును చేస్తాం



శుక్రవారం రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అభినందిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి నిరంజన్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, అబ్రహం, గువ్వల బాలరాజు, హర్షవర్ధన్‌రెడ్డి కూడా ఉన్నారు

**సీఎం కేసీఆర్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**

- రైతుకు గిట్టుబాటు ధర అందేలా కృషి
- ధాన్యం నిల్వకు గిడ్డంగుల సౌకర్యం
- స్థానిక అవసరాల మేరకు పంటకాలనీల ఏర్పాటు: పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ
- అభినందించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీనేతలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

కళాశాలలు నిర్వహించే తనను ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో నమ్మకంతో రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా నియమించారని.. ఆయన నమ్మకాన్ని నిలబెడుతూ రైతును రాజుగా చేసేందుకు కృషిచేస్తానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చర్యలు తీసుకుంటామని.. రైతులకు, ప్రభుత్వానికి మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తానని తెలిపారు. రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా పల్లా రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రులు జగదీశ్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు.. పల్లాను చైర్మన్ సీట్లో కూర్చోబెట్టారు. అనంతరం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధికోసం ఒక ఇంజినీర్‌లా సీఎం కేసీఆర్.. ప్రజలకు అవసరమైన వివిధ పథకాలను రూపొందించి సత్ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో దెబ్బతిన్న వ్యవసాయరంగాన్ని గాడిలో పెట్టేందుకు చెరువుల పునరుద్ధరణ, ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలను అమలుచేశారని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఒక సమగ్రమైన వ్యవస్థ కావాలని భావించి రైతు సమన్వయ సమితిని ఏర్పాటుచేశారని పేర్కొన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి టీఆర్‌ఎస్‌లో చేరినప్పటి నుంచి పార్టీ కోసం అప్పగించిన ప్రతీ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించారని కొనియాడారు. హుజూర్‌నగర్ ఉప ఎన్నికల ఇంచార్జిగా టీఆర్‌ఎస్‌ను గెలిపించడంలో కీలక పాత్ర వహించిన పల్లా.. రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా కూడా విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుకు న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం కేసీఆర్ దేశవ్యాప్తంగా అందరికీ ఆదర్శంగా నిలిచారని మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. పార్టీ కార్యక్రమాల్లో సమర్థత చూపిన విధంగానే.. రైతు సమన్వయ సమితి చైర్మన్‌గానూ రైతుల సమస్యలు పరిష్కరిస్తారన్న నమ్మకముందన్నారు.

**రైతుల ఆదాయం రెట్టింపు చేస్తాం**

రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా తనను నియమించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. 'ఈ పదవికి నా పేరును ప్రతిపాదించినప్పుడు.. కాలేజీలు నడుపుకొనే ఆయనకు వ్యవసాయం గురించి ఏమి తెలుసని పలువురు సీఎం వద్ద అనుమానాలు వ్యక్తంచేశారు.. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినోడు రాజేశ్వర్‌రెడ్డి.. వానకాలమేదో, యాసంగి ఏదో తెలుసుకొని పంటలు పండించిన అనుభవం ఉన్నది. ఏ పనిచెప్పినా

మిగతా 2వ పేజీలో



బోరిస్ జాన్సన్

## బోరిస్‌కే జైకొట్టిన బ్రిటన్

బ్రెగ్జిట్‌కు మార్గం సుగమం

- ఎన్నికల్లో అఖండ విజయం.. మళ్లీ ప్రధాని పగ్గాలు
- పార్లమెంట్‌లో కన్జర్వేటివ్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం
- ఎన్నికల్లో చతికిలపడిన ప్రతిపక్ష లేబర్‌పార్టీ
- కశ్మీర్ విషయంలో భారత వ్యతిరేక వైఖరితో పార్టీకి దూరమైన భారతసంతతి ఓటర్లు

5

## రాహుల్ వ్యాఖ్యలపై లోక్‌సభలో రచ్చ

**'రేప్ ఇన్ ఇండియా' కామెంట్‌పై బీజేపీ ఎంపీల నిరసన**

- ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ప్రధాని మోదీనే క్షమాపణ చెప్పాలన్న రాహుల్
- యూపీఏ హయాంలో ఢిల్లీని 'లైంగిక దాడుల రాజధాని'గా పేర్కొన్నారని కాంగ్రెస్ నేత ప్రతివిమర్శ
- ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు
- ఉభయసభలు నిరవధికంగా వాయిదా

5



## కోటి కొట్టేస్తారు.. దర్జాగా చెక్కేస్తారు

**గాయత్రి అలియాస్ ఓజుకుప్పం గ్యాంగ్ అరెస్ట్**

- రూ. 20 లక్షల సొత్తు స్వాధీనం
- త్రీస్టార్ హోటళ్లలో బస
- రద్దీ బస్సుల్లో మహిళలు టార్గెట్
- దృష్టి మళ్లించి చోరీలు
- పదిరోజుల్లో పెద్దమొత్తంలో దోచుకొని ఉడాయిస్తారు

6

## ఆయేషా మృతదేహానికి రీ పోస్టుమార్టం!

సీబీఐ యోచన!

3

| చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.) | | | |
|---|---|---|---|
| ఫారం ధర | 85.00 | రిటైల్ లైవ్ | 107.00 |
| డ్రెస్డ్ | 155.00 | స్కిన్‌లెస్ | 177.00 |

| గుడ్ల ధరలు (వందకు) (రూ.) | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 425.00 | రంగారెడ్డి | 425.00 |
| మెదక్ | 425.00 | కరీంనగర్ | 428.00 |
| వరంగల్ | 428.00 | డజన్ ధర | 66.00 |

## 'దిశ' బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం

- లైంగికదాడుల్లో నేరం రుజువైతే దోషికి మరణశిక్షే
- వారంలో దర్యాప్తు.. 21 రోజుల్లో కేసులో తీర్పు
- తెలంగాణ ప్రభుత్వానికి జగన్ మరోసారి హ్యాట్సాఫ్

3

## చెరువులో మహిళ శవం

- మెదక్ జిల్లా రామాయంపేటలో ఆలస్యంగా వెలుగులోకి
- గుర్తుతెలియని మహిళ అనుమానాస్పద మృతిగా కేసు




## కేకేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కేకే ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, మరింతకాలం ప్రజాసేవచేయాలని ఆకాంక్షిస్తూ.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్రమంత్రి కే తారకరామారావు ట్వీట్‌చేశారు. కేకే అనేక మందికి మార్గదర్శక వ్యక్తి అంటూ టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్‌రావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్యవైశ్య సామాజికవర్గానికి భూమి కేటాయింపు

ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య సామాజికవర్గాల అవసరాలకు ఉప్పల్ భగాయత్‌లో ఐదు ఎకరాల భూమిని కేటాయించింది. ఈ మేరకు బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి సీ పార్థసారథి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంపై వైశ్యులు హర్షం వ్యక్తంచేశారు.

# రేపు విద్యుత్ ఉద్యోగాలకు రాత పరీక్షలు

- ఉదయం జేఎల్ఎంకు.. మధ్యాహ్నం జేపీవోలకు..
- 22న జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ పరీక్ష

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ ఎస్పీడీసీఎల్) పరిధిలోని వివిధ ఉద్యోగాల భర్తీ కోసం ఆదివారం రాతపరీక్ష నిర్వహించనున్నారు. జూనియర్ లైన్‌మెన్ (జేఎల్ఎం) ఉద్యోగాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, జూనియర్ పర్సనల్ ఆఫీసర్ (జేపీవో) పోస్టులకు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. గ్రేటర్ హైదరాబాద్‌లో జేఎల్ఎం పరీక్షకు 63 కేంద్రాలు, జేపీవో పోస్టుకు 40 కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఈ నెల 22న నిర్వహించే జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల పరీక్ష నిర్వహణకు గ్రేటర్‌లో 109 కేంద్రాలను ఏర్పాటుచేశారు.

టీఎస్ ఎస్పీడీసీఎల్‌లోని ఉద్యోగాలకు దరఖాస్తుచేసుకున్నవారి వివరాలు

| పోస్టు పేరు | పోస్టుల సంఖ్య | దరఖాస్తుదారులు |
|---|---|---|
| జూనియర్ లైన్‌మెన్ | 2,500 | 55,734 |
| జూనియర్ పర్సనల్ ఆఫీసర్ | 25 | 31,169 |
| జూనియర్ అసిస్టెంట్ | 500 | 99,193 |





రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అభినందిస్తున్న మంత్రులు జగదీశ్‌రెడ్డి, ఎర్రబెల్లి, మహమూద్ అలీ. చిత్రంలో మండలిలో చీఫ్ విప్ బీ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, కిశోర్, నాగేందర్, ఎమ్మెల్సీలు శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌కుమార్ ఉన్నారు.



పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అభినందిస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత. చిత్రంలో ములుగు జెడ్పీ చైర్మన్ జగదీశ్ కూడా ఉన్నారు.

# రైతును రాజును చేస్తాం

మొదటిపేజీ తరువాయి...

ఎందుకని అడుగకుండా చేసుకుంటూ పోతుండు.. అలాంటోడికి రైతు సమన్వయ సమితి బాధ్యతలు అప్పగిస్తే సమర్థంగా పనిచేస్తడు అంటూ సీఎం కేసీఆర్ ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా' అని పల్లా అన్నారు. రైతును రాజుగా చేయాలనేది కేసీఆర్ సంకల్పమని తెలిపారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే ఉద్దేశంతోనే ప్రజల ఆహార అవసరాలు ఏమిటి? ఏ పంట పండించాలి? ఎక్కడ అమ్ముకోవాలి? ఏ ప్రాంతంలో ఏ పంటలు పండుతాయి? అనే అంశాలపై వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా సీఎం కేసీఆర్ సర్వే నిర్వహించి.. అందుకు అనుగుణంగా పంటకాలనీలను ఏర్పాటుచేయాలని నిర్ణయించారని చెప్పారు. గ్రామస్థాయిలో 15 మంది, జిల్లాస్థాయిలో 24 మంది చొప్పున రైతు సమన్వయ సమితి సభ్యులున్నారని.. వీరందరితో సీఎం కేసీఆర్ త్వరలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి విధులు, బాధ్యతలపై స్పష్టమైన ఆదేశాలు జారీచేస్తారని తెలిపారు. రాష్ట్రంలో ఏయే పంటలు.. ఏయే ప్రాంతాల్లో పండించాలో నిర్ధారించే విధంగా రైతుసమన్వయ సమితి కృషిచేస్తుందని వివరించారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడానికి అవసరమైన మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసేలా పనిచేస్తుందన్నారు. పంటకు గిట్టుబాటు ధర రాకుంటే.. ఆ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి వీలుగా 25 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గిడ్డంగులను ఏర్పాటుచేసుకున్నట్టు చెప్పారు. అప్పటికీ గిట్టుబాటు ధర రాకుంటే.. వాటి ప్రాసెసింగ్ కోసం ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పడంపై సీఎం కేసీఆర్ ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారని తెలిపారు. ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లతో వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు విలువ జోడించి రైతుల ఆదాయాలను రెట్టింపు చేసేలా కృషిచేస్తామని పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నేతి విద్యాసాగర్, మంత్రులు మహమూద్ అలీ, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, ఈటల రాజేందర్, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, అల్లోళ్ల ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, పువ్వాడ అజయ్, సత్యవతి రాథోడ్, వీ శ్రీనివాస్‌గౌడ్, చామకూర మల్లారెడ్డి, టీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వరరావు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, టీఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు, ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు అభినందించారు.



పల్లా రాజేశ్వర్‌రెడ్డిని సత్కరిస్తున్న మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, ఈటల రాజేందర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ తదితరులు

# కొల్లూరు 'డబుల్' ఇండ్లు ఆదర్శం

- సీఎం కేసీఆర్ చొరువతో పేదల సొంతింటి కల సాకారం
- తెలంగాణ ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా గుర్తింపు
- హడ్కో చైర్మన్, ఎండీ రవికాంత్ ప్రశంసలు



సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూరులో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలిస్తున్న హడ్కో చైర్మన్, ఎండీ రవికాంత్

**పటాన్‌చెరు, నమస్తే తెలంగాణ/రామచంద్రాపురం:** కొల్లూరులో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని హడ్కోచైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం రవికాంత్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదప్రజల కోసం అద్భుతమైన ప్రాజెక్టును చేపడుతున్నదని కొనియాడారు. పేదలకు సొంత ఇండ్లు ఉండాలన్న నినాదం ఎన్నాళ్లనుంచో ఉన్నప్పటికీ.. తెలంగాణ ప్రభుత్వం దాన్ని నిజం చేసిందని పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూరు పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను హడ్కో చైర్మన్ రవికాంత్ పరిశీలించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్‌కుమార్ ఆయనకు ఇండ్ల నిర్మాణాలను చూపించారు. అత్యంత నాణ్యతతో, ప్రతిష్ఠాత్మకంగా నిర్మాణాలు జరుగుతున్నాయని లోకేశ్‌కుమార్ హడ్కో చైర్మన్‌కు వివరించారు. 124 ఎకరాల్లో 15,660 డబుల్‌బెడ్‌రూంలు నిర్మిస్తున్నామని చెప్పారు. 80 వేల జనాభా ఇక్కడ నివసించబోతున్నదని చెప్పారు. పట్టణ నిరుపేదలకు ఈ ప్రాజెక్టు వరంగా మారబోతున్నదని జీహెచ్ఎంసీ కమిషనర్ అన్నారు. పెరుగుతున్న అద్దెలతో సతమతమవుతున్న సామాన్యులకు ఈ పథకం గొప్ప ఉపశమనమని పేర్కొన్నారు. క్రీడామైదానాలు, పోలీస్‌స్టేషన్, ఫైర్‌స్టేషన్, కమ్యూనిటీ హాల్స్, షాపింగ్ కాంప్లెక్సులు, దవాఖానాలు, ఇతర సౌకర్యాలన్ని ఇక్కడ ఉంటాయని వివరించారు. అనంతరం అక్కడి కార్యాలయంలో రవికాంత్ మీడియాతో మాట్లాడుతూ.. మౌలిక సదుపాయాల కల్పనలో చాలా రాష్ర్టాలు వెనుకబడి ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతున్నదని పేర్కొన్నారు. పేదవాడికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్న ప్రభుత్వ పథకానికి హడ్కో అండగా ఉంటుందని చెప్పారు. కొల్లూరు ప్రాజెక్టు చూసిన తర్వాత తెలుగుబిడ్డగా సంతోషపడుతున్నానని రవికాంత్ పేర్కొన్నారు. ఇంత విలువైన స్థలాన్ని పేదలకోసం అందజేయడం గొప్పవిషయమన్నారు. ఈ స్థలాన్ని వ్యాపారసంస్థలకు, కంపెనీలకు కేటాయించే అవకాశం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణాల కోసం ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. ఇక్కడ నిర్మాణాలు పూర్తయితే ఇది చిన్నపాటి పట్టణంలా మారుతుందని చెప్పారు. సీఎం కేసీఆర్, ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ గొప్ప దార్శనికతను చూపెడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ కిషన్, ఈఈ నాగమల్లేశ్వర్, హడ్కో రిజినల్ ఆఫీసర్ సుధాకర్, డీఈసీ ఎండీ అనురుధ్ గుప్త, సీఈవో మధుసూదన్‌రావు, జీహెచ్ఎంసీ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పురపాలకశాఖకు 240 పోస్టులు సర్దుబాటు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని 82 కొత్త మున్సిపాలిటీలకు ఇతర శాఖల్లోని 240 పోస్టులను సర్దుబాటుచేస్తూ శుక్రవారం పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్‌కుమార్ జీవో జారీచేశారు. ఇటీవల 175 పంచాయతీలను 75 కొత్త మున్సిపాలిటీల్లో, మరో 131 పంచాయతీలను 42 పాత మున్సిపల్, కార్పొరేషన్లలో విలీనంచేసిన నేపథ్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ పరిధిలో 240 పోస్టులను తగ్గించి కొత్త మున్సిపాలిటీల్లో సర్దుబాటు చేశారు. ఆయా శాఖల్లోని మేనేజర్/రెవెన్యూ ఆఫీసర్ (మూడో విభాగం), సీనియర్ అసిస్టెంట్, అప్పర్ డివిజన్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జూనియర్ అసిస్టెంట్, బిల్‌కలెక్టర్లను పురపాలకశాఖ పరిధిలోకి తీసుకోనున్నారు.

### ముహూర్తం

సూర్యోదయం: 6.40 గంటలకు

సూర్యాస్తమయం: 5.34 గంటలకు

వికారినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, కృష్ణపక్షం విదియ ఉదయం 8.48 వరకు, తదుపరి తదియ, నక్షత్రం: పునర్వసు ఆదివారం ఉదయం 5.04 వరకు, తదుపరి పుష్యమి, అమృతఘుడియలు: లేవు, రాహుకాలం: ఉదయం 9.24 నుంచి 10.46 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 6.40 నుంచి 8.08 వరకు, వర్జ్యం: సాయంత్రం 5.27 నుంచి 7.00 వరకు.

# పల్లె 'ప్రగతే' స్ఫూర్తి

- ప్రతిగ్రామంలో వైకుంఠధామం, డంపింగ్‌యార్డు, నర్సరీ
- హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు
- ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన మంత్రి ఎర్రబెల్లి



రెండో దశ పల్లెప్రగతి ఏర్పాట్లపై టీఎస్ఐఆర్డీలో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు. చిత్రంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి వికాస్‌రాజ్ కూడా ఉన్నారు.

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** గ్రామాలను ప్రగతిపథంలో నడిపించేందుకు సీఎం కేసీఆర్ చేపట్టిన 'పల్లెప్రగతి' మొదటి దశ విజయవంతంగా పూర్తయిందని, అదే స్ఫూర్తితో రెండోదశను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది జనవరి 2 నుంచి 11 వరకు నిర్వహించే రెండోదశ పల్లెప్రగతిలో ప్రతి గ్రామపంచాయతీలో వైకుంఠధామం, డంపింగ్‌యార్డు, నర్సరీని ఏర్పాటుచేసేలా కార్యాచరణ అమలుచేయనున్నట్టు చెప్పారు. రెండోదశ పల్లెప్రగతి ఏర్పాట్లపై అధికారులతో హైదరాబాద్‌లోని టీఎస్ఐఆర్డీలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ.. మంత్రుల ఆధ్వర్యంలో కలెక్టర్లు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్‌పర్సన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో పల్లెప్రగతి రెండోదశ సన్నద్ధత సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ఈ నెల 28లోగా సమావేశాలు పూర్తిచేయాలని తెలిపారు. రాష్ట్రంలోని 12,751 గ్రామపంచాయతీల్లో వైకుంఠధామాలు, డంపింగ్‌యార్డుల నిర్మాణాన్ని కచ్చితంగా పూర్తిచేయాలన్నారు. ప్రతి ఇంటా ఇంకుడుగుంత నిర్మించేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. హరితహారంలో నాటిన ప్రతిమొక్కను సంరక్షించాలని, పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైనచోట చట్ట ప్రకారం జరిమానాలు విధించాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోనే పనిచేయాలని, నిధులు.. పనులపై సర్పంచులు, ఉప సర్పంచులకు అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు.

### విరాళాల సేకరణలో చొరవ చూపండి

దాతలు గ్రామాలకు విరాళాలు ఇచ్చేలా ప్రత్యేక చొరవ చూపాలని, దాతల వివరాలు అందరికీ తెలిసేలా పెట్టాలని మంత్రి సూచించారు. వైకుంఠధామాల నిర్మాణ ఖర్చును రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షలకు, డంపింగ్‌యార్డుల నిర్మాణవ్యయాన్ని రూ.2.50 లక్షలకు ప్రభుత్వం పెంచిందని చెప్పారు. వీటి నిర్మాణాల పనితీరు సరిగాలేదని మేడ్చల్ మల్కాజిగిరి, నల్లగొండ జిల్లాల అధికారులపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. అలసత్వం సహించేదిలేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్ హెచ్చరించారు. జనవరి 2న గ్రామసభ నిర్వహణతో పల్లెప్రగతి కార్యక్రమం ప్రారంభమవుతుందని కమిషనర్ ఎం రఘునందన్‌రావు తెలిపారు. సమావేశంలో సెర్ప్ సీఈవో పౌసుమిబసు, జెడ్పీసీఈవోలు, డీపీవోలు, డీఆర్డీవోలు, డీఎల్పీవోలు, పీఆర్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్ టీచర్లకు సర్వీస్‌రూల్స్

జీవో జారీచేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని 194 మోడల్‌స్కూళ్లలోని పీజీటీ, టీజీటీ ఉపాధ్యాయులకు సర్వీస్ నిబంధనలు వర్తింపచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు శుక్రవారం విద్యాశాఖ కార్యదర్శి బీ జనార్దన్‌రెడ్డి జీవో జారీచేశారు. సర్వీస్ నిబంధనలు వెంటనే అమల్లోకి వస్తాయని జీవోలో తెలిపారు. మోడల్‌స్కూల్ సొసైటీ కింద పనిచేస్తున్న మొత్తం క్యాడర్‌కు సంబంధించి విద్యార్హతలు, వయోపరిమితి, పోస్టుల నియామక నిబంధనలను రూపొందించారు. మోడల్ స్కూల్ సొసైటీ పరిధిలో ప్రిన్సిపాళ్ల పోస్టులను 30 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా.. 70 శాతం పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తారు. పీజీటీ పోస్టులను 50 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా, మరో 50 శాతం పదోన్నతుల ద్వారా నియామకాలు చేపడుతారు. టీజీటీ పోస్టులను మొత్తం 100 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారానే భర్తీచేస్తూ మోడల్ స్కూల్ డైరెక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు.

### ఉపాధ్యాయ సంఘాల హర్షం

మోడల్ స్కూల్ టీచర్లకు సర్వీస్ నిబంధనలు వర్తింపచేస్తూ తీసుకున్న నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తంచేస్తున్నాయి. శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు (పీఆర్టీయూటీఎస్), పర్వతరెడ్డి, సదానందంగౌడ్ (ఎస్టీయూ), రాములు, చావ రవి (యూటీఎఫ్), మారెడ్డి అంజిరెడ్డి, చెన్నయ్య (పీఆర్టీయూ తెలంగాణ), మోడల్ స్కూల్ టీచర్ల సంఘాల నాయకులు యాకమల్లు, జగదీశ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, రఘోత్తంరెడ్డి హర్షం వ్యక్తంచేశారు.

## ఒకే గూటికి జాతీయ విద్యాసంస్థలు!

- కొత్తగా ఏర్పాటుకానున్న నేషనల్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా
- దీనిలో విలీనం కానున్న ఏఐసీటీఈ, యూజీసీ, ఇతర విద్యాసంస్థలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దేశవ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న ఏఐసీటీఈ, యూజీసీ, ఎంసీఐ, బీసీఐ, పీసీఐ వంటి వివిధ జాతీయ విద్యాసంస్థలు అన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావడంపై కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రూపొందిస్తున్నట్టు తెలిసింది. జాతీయ విద్యావిధానాన్ని కేంద్రం కొత్తగా అమలులోకి తీసుకొచ్చే ప్రయత్నాలు కొనసాగిస్తున్నది. దీనిపై ఇప్పటికే రాష్ర్టాలవారీగా అభిప్రాయాలను కూడా సేకరించారు. జాతీయ విద్యావిధానంలో సమూల మార్పులు, సంస్కరణలు, కొత్త విధానాలను పరిచయం చేయాలని కేంద్రం భావిస్తున్నట్టు సమాచారం. ఇందులో భాగంగా నేషనల్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఈసీఐ) అనే సంస్థను ఏర్పాటుచేసి, దాని నియంత్రణ పరిధిలోనే ఇంజినీరింగ్, మెడికల్, లా, ఫార్మసీ, యూనివర్సిటీ వ్యవహారాలు వంటివి నిర్వహించే అవకాశాలు ఉంటాయని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి తెలిపారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన జాతీయ విద్యా సదస్సులో ఈ అంశాలు చర్చకు వచ్చాయని చెప్పారు. ఈ ప్రతిపాదనలకు కేంద్రం తుది రూపం ఇచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. త్వరలోనే రాష్ర్టాల ఉన్నత విద్యామండలి చైర్మన్లతో సమావేశం ఏర్పాటుచేసి మరోసారి అభిప్రాయాలు తీసుకొనే అవకాశాలు ఉంటాయని ఆయన వెల్లడించారు.

# లోకాయుక్త చట్టానికి సవరణ

ఆర్డినెన్స్ జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర ప్రభుత్వం లోకాయుక్త చట్టానికి సవరణచేసింది. ఈ నెల 11న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో లోకాయుక్త చట్టానికి సవరణ చేస్తూ ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించారు. క్యాబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ తమిళిసైసౌందర్‌రాజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం పంపింది. సంబంధిత ఫైల్‌ను పరిశీలించిన గవర్నర్ సంతకంచేశారు. గవర్నర్ సంతకం కాగానే న్యాయశాఖ కార్యదర్శి ఏ సంతోష్‌రెడ్డి గెజిట్ విడుదలచేశారు. ఈ ఆర్డినెన్స్ ప్రకారం లోకాయుక్తగా హైకోర్టు రిటైర్డ్ జడ్జిని నియమించడానికి అవకాశం ఏర్పడింది. 1983 చట్టం ప్రకారం లోకాయుక్తగా రిటైర్డ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను మాత్రమే నియమించాలి. అయితే లోకాయుక్తగా ఎప్పటికప్పుడు నియమించడానికి ఈ నిబంధన కారణం వల్ల సాధ్యం కాని పరిస్థితి ఏర్పడింది. రిటైర్డ్ హైకోర్టుకు చీఫ్ జస్టిస్‌ల కొరత కూడా దీనికి కారణమైంది. దీంతో ప్రభుత్వం రిటైర్డ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు బదులుగా హైకోర్టు రిటైర్డ్ జడ్జీలను నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు గవర్నర్ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసింది.

### లోకం పోకడ





ఇవి చెయిన్‌స్నాచింగ్ రోజులు కావు.. సంచుల స్నాచింగ్ రోజులు.. ఉల్లిగడ్డలు జాగ్రత్తా!

# శాశ్వతంగా ముగింపు పలకండి

- ఇరురాష్ట్రాల సీఎంలకు విద్యుత్ ఉద్యోగుల జేఏసీ వినతి
- ఏపీ విద్యుత్ ఉద్యోగులను తెలంగాణలోకి పంపితే మరో ఉద్యమం
- నేడు, రేపు జస్టిస్ ధర్మాధికారి చివరి విడుత సమావేశం





తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జేఏసీ సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ శివాజీ

**హైదరాబాద్/సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** సుదీర్ఘంగా కొనసాగుతున్న విద్యుత్ ఉద్యోగుల విభజన వివాదాలకు శాశ్వతంగా ముగింపు పలికేందుకు ఇరురాష్ట్రాల సీఎంలు కే చంద్రశేఖర్‌రావు, వైఎస్ జగన్ చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీఈఈ జేఏసీ) విన్నవించింది. ఇందుకు సీఎం కేసీఆర్ మరోసారి చొరవ తీసుకొని, ఏపీ సీఎంతో మాట్లాడి విద్యుత్ ఉద్యోగుల విభజన వివాదాలకు శాశ్వతంగా ముగింపు పలికేలా 1,157 మంది ఆంధ్రా స్థానికత ఉన్న ఉద్యోగులను వారి రాష్ట్రానికి పంపించేలాచేసి, తెలంగాణ విద్యుత్‌రంగాన్ని, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల హక్కులను రక్షించాలని తీర్మానం చేసినట్టు జేఏసీ చైర్మన్, కన్వీనర్లు శివాజీ, అంజయ్య తదితరులు పేర్కొన్నారు. శుక్ర, శనివారాల్లో హైదరాబాద్‌లో జస్టిస్ ధర్మాధికారితో చివరి విడుత సమావేశాల నేపథ్యంలో జేఏసీ ప్రతినిధులు శుక్రవారం మింట్ కాంపౌండ్‌లో మీడియాతో మాట్లాడారు. జస్టిస్ ధర్మాధికారి సమావేశంలోనైనా రెండు రాష్ర్టాల విద్యుత్ సంస్థల అధికారులు ఒక అంగీకారానికి వచ్చి, ఆంధ్ర స్థానికత ఉన్న ఉద్యోగులను ఏపీకి పంపించకపోతే పరిస్థితులు చాలా ఆందోళనకరంగా మారుతాయని తెలిపారు. నవంబర్ 2, 3 తేదీల్లో విజయవాడలో జరుగాల్సిన జస్టిస్ ధర్మాధికారి చివరి సమావేశాన్ని కూడా ఆంధ్ర విద్యుత్ సంస్థలు రద్దు చేయించాయని, విద్యుత్ ఉద్యోగుల విభజన సమస్య ఇక ఎప్పటికీ పరిష్కారం కాని విధంగా ఆంధ్ర విద్యుత్ ఉద్యోగుల సంఘాలు మళ్లీ సుప్రీంకోర్టులో కేసులు వేశాయన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థలను ఆంధ్ర అధికారులతో నడిపించే పరిస్థితి వస్తే ఎటువంటి ఉద్యమానికైనా సిద్ధమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీఈఈఏ ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ శెట్టి, జేఏసీ ప్రతినిధులు షరీఫ్, గణేశ్, వినోద్, ప్రణీత, ఆరోగ్యరాణి, రవి, వీరాస్వామి, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆంధ్రా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులను తెలంగాణ ఉద్యోగులపై రుద్దాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించమని తెలంగాణ రాష్ట్ర పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ (టీఎస్‌పీఈఏ) నేతలు హెచ్చరించారు. సోమాజిగూడలోని టీఎస్‌పీఈఏ కార్యాలయంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రత్నాకర్‌రావు, సదానందం మాట్లాడుతూ.. జస్టిస్ ధర్మాధికారి సమావేశంలో స్థానికత ఆధారంగా విద్యుత్ ఉద్యోగుల విభజన పూర్తిచేయాలని విన్నవించారు. ఈ సమావేశంలో టీఎస్‌పీఈఏ రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల శ్రీనివాస్, బాగయ్య, యుగంధర్, గుండు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అమరావతే ఏపీ రాజధాని

అసెంబ్లీలో లిఖితపూర్వకంగా చెప్పిన జగన్ ప్రభుత్వం

**అమరావతి:** ఏపీ రాజధాని అమరావతి నుంచి తరలిపోనున్నదే ఊహాగానాలకు జగన్ ప్రభుత్వం తెరదింపింది. ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధానిని అమరావతి నుంచి మార్చనున్నారంటూ అనేక ఊహాగానాలు వచ్చాయి. శుక్రవారం ఏపీ శాసనమండలిలో టీడీపీ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం తరపున మున్సిపల్‌శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. రాజధానిగా అమరావతిని మార్చే ప్రతిపాదనేదీ లేదని తెలిపారు. అయితే, గత ప్రభుత్వ హయాంలో సీఆర్డీఏ పేరుతో జరిగిన అక్రమాలపై విచారణ జరుగుతుందని స్పష్టంచేశారు. కాగా, ఏపీ రాజధాని ఎక్కడ ఉండాలనే దానిపై జగన్ ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. ఆ కమిటీ వివిధ ప్రాంతాల్లో సమాచారం, అభిప్రాయం సేకరిస్తున్నది. ఆ రిపోర్టు రాకముందే రాజధానిపై మంత్రి క్లారిటీ ఇవ్వడంతో కమిటీ ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వవర్గాల సమాచారం ప్రకారం తాత్కాలిక సచివాలయం ఉన్న మందడం నుంచి ఏపీ రాజధానిని గుంటూరు- విజయవాడ మధ్య ఉన్న కాజా వద్ద నిర్మించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది.

### దేశపటంలో అమరావతి

ఏపీ రాజధాని అమరావతిని గుర్తిస్తూ సర్వే ఆఫ్ ఇండియా కొత్త మ్యాప్‌ను విడుదల చేసింది. ఇటీవల విడుదల చేసిన మ్యాప్‌లో తెలంగాణ, ఏపీ రాష్ర్టాలను వేర్వేరుగా గుర్తించినప్పటికీ అమరావతిని గుర్తించలేదు. ఇది వివాదాస్పదంగా మారింది. దీంతో తన తప్పును దిద్దుకున్న సర్వే ఆఫ్ ఇండియా నవంబర్ 22న దేశపటంలో అమరావతిని చేరుస్తూ కొత్తమ్యాప్‌ను విడుదల చేసింది.

# చెరువులో మహిళ మృతదేహం

- మెదక్ జిల్లా రామాయంపేటలో ఆలస్యంగా వెలుగులోకి
- మృతదేహం వద్ద గాజులు, పుస్తెలతాడు, నగదు స్వాధీనం
- గుర్తుతెలియని మహిళ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు



మృతదేహాన్ని పరిశీలిస్తున్న రామాయంపేట సీఐ నాగార్జుగౌడ్

**రామాయంపేట:** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణం సమీపంలోని చెరువులో గుర్తుతెలియని మహిళ మృతదేహం కలకలం రేపింది. శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సీఐ నాగార్జునగౌడ్, ఎస్సైలు మహేందర్, శ్వేత ఘటనాస్థలికి వెళ్లి మృత దేహాన్ని పరిశీలించారు. పట్టణానికి కూతవేటు దూరంలోని ఎల్లమ్మ దేవాలయం శివారు కొచ్చెరువులో శవమైన మహిళ వయసు సుమారు 25 నుంచి 30 వరకు ఉంటుందని పోలీసులు నిర్ధారించారు. ఎక్కడో హత్యచేసి మృతదేహాన్ని తీసుకొచ్చి ఇక్కడ చెరువులో పడేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహం వద్ద మంగళసూత్రం, గాజులు, దుస్తులు, కొంత నగదు లభ్యమైనట్టు సీఐ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లకు చేరవేశారు. ఇతర జిల్లాలకు కూడా వాట్సప్ ద్వారా తెలియజేశారు. ఘటనాస్థలి వద్ద క్లూస్‌టీం వివరాలు సేకరించింది. మృతురాలి దుస్తులు చెరువు వద్ద పొదలపై ఆరబెట్టి ఉండటం అనుమానాలకు తావిస్తున్నది. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నారు. ఎవరైన మిస్సింగ్ ఉంటే, మృతురాలి వివరాలు తెలిస్తే 9490617018 నంబర్లో సంప్రదించాలన్నారు.

## వేధింపులకు బాలిక బలి

- నిర్భయ చట్టం కింద ఇద్దరిపై కేసు నమోదు

**పాల్వంచ:** యువకుడి వేధింపులకు ఓ బాలిక బలైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో నర్సింగ్ శిక్షణ పొందుతున్న ఓ బాలిక (17) యువకుడి వేధింపులు తాళలేక గురువారం రాత్రి పురుగులమందు తాగింది. కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందింది. వేధింపులకు పాల్పడిన వ్యక్తి, సహకరించిన అతని స్నేహితుడిపై పోలీసులు నిర్భయ కేసు నమోదుచేసి విచారిస్తున్నారు. టేకులపల్లి మండలం కోయగూడేనికి చెందిన బాలిక పాల్వంచలోని బంధువుల ఇంట్లో ఉంటూ ఓ నర్సింగ్ కళాశాలలో చదువుతున్నది. ఇందులో భాగంగా ప్రభుత్వ దవాఖానలో నర్సింగ్ శిక్షణ పొందుతున్నది. కోయగూడేనికే చెందిన గీతారత్నం అనే యువకుడు తనను పెండ్లి చేసుకోవాలంటూ బాలికను కొద్ది రోజులుగా వేధిస్తున్నాడు. గతంలో రెండు, మూడుసార్లు వేధింపులకు పాల్పడగా బాలిక తల్లిదండ్రులు పెద్దమనుషుల సమక్షంలో హెచ్చరించారు. గ్రామపెద్దలు యువకుడిని పద్ధతి మార్చుకోవాలని సూచించారు. అయినా గీతారత్నం ఈ నెల 10వ తేదీన తన స్నేహితుడితో (మైనర్) కలిసి పాల్వంచకు వచ్చి బాలికను వేధించాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఆమె పురుగులమందు తాగింది. గుర్తించిన బంధువులు తొలుత స్థానిక ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. అనంతరం వైద్యుల సూచనమేరకు కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. బాలిక చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పాల్వంచ ఎస్సై ప్రవీణ్ నిందితులు గీతారత్నం, అతని స్నేహితుడిపై 306, 354 సెక్షన్లతోపాటు నిర్భయ చట్టం కింద కేసులు నమోదుచేశారు.

## సుప్రీం కోర్టు చెప్పేదాకా మృతదేహాలు భద్రపర్చండి

- చటాన్‌పల్లి ఎన్‌కౌంటర్ కేసులో హైకోర్టు ఉత్తర్వులు
- విచారణ నిరవధిక వాయిదా

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దిశపై హత్యాచారానికి పాల్పడి.. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన నలుగురు నిందితుల మృతదేహాలు చెడిపోకుండా భద్రపర్చాలని హైకోర్టు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఎన్‌కౌంటర్‌పై త్రిసభ్య కమిషన్ నియామకం, మృతదేహాల అప్పగింత వ్యవహారంపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల సర్టిఫైడ్ కాపీని శుక్రవారంనాడు అడ్వకేట్ జనరల్ బండా శివానందప్రసాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాఘవేంద్రసింగ్ చౌహాన్, జస్టిస్ అభిషేక్‌రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనానికి అందజేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల్లో.. 'తదుపరి ఆదేశాలు జారీచేసేవరకు మృతదేహాలను భద్రపర్చాలి' అని స్పష్టంగా ఉన్నదని పేర్కొన్న హైకోర్టు.. ఇక విచారణలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టంచేసింది. సుప్రీంకోర్టు విచారణ ముగిసేవరకు అన్ని ప్రజాప్రయోజన వ్యాజ్యాల విచారణను నిరవధికంగా వాయిదావేస్తున్నట్టు హైకోర్టు ప్రకటించింది.

## రాజేంద్రనగర్ కాలేజీకి 'దిశ' తండ్రి బదిలీ

**బండ్లగూడ:** ఇటీవల లైంగికదాడి, హత్యకు గురైన దిశ తండ్రి పోతుల శ్రీధర్‌రెడ్డి రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కాలేజీ ప్రిన్సిపాల్ అంజయ్యకు జాయినింగ్ రిపోర్టు అందజేశారు. దిశ ఘటన నేపథ్యంలో ఆయన ప్రభుత్వానికి పెట్టుకున్న అర్జీ మేరకు కొల్లాపూర్‌లోని రాణిరుద్రమదేవి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి రాజేంద్రనగర్‌కు బదిలీచేశారు.

## 'దిశ' కాలేయంలో మద్యం ఆనవాళ్లు

- ఫోరెన్సిక్ పరీక్షలో బహిర్గతం

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** దిశకు మద్యం తాగించి, లైంగికదాడికి పాల్పడినట్టు నిందితులు పేర్కొన్న నేపథ్యంలో.. ఆమె శరీరంలో మద్యం ఆనవాళ్లు ఉన్నట్టు ఫోరెన్సిక్ పరీక్షల్లో వెల్లడైంది. లైంగికదాడి తర్వాత నిందితులు పెట్రోల్‌పోసి, దహనం చేయడంతో ఆమె శరీరం పూర్తిగా కాలిపోయింది. దీంతో శరీరం లోపలిభాగంలోని అవయవాల నుంచి నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు. ఆమె కాలేయంలో ఆల్కహాల్ నమూనాలు ఉన్నట్టు శుక్రవారం వెల్లడైన ఫోరెన్సిక్ రిపోర్టు ద్వారా తెలుస్తున్నది.

## నేటినుంచి విద్యుత్ పొదుపు వారోత్సవాలు

విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులకు ఆదేశాలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో శనివారం (ఈ నెల 14) నుంచి 20 వరకు జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాలను నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారులకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ టీ విజయ్‌కుమార్ ఆదేశాలు జారీచేశారు. విద్యాసంస్థలవారీగా విద్యుత్ క్లబులను ఏర్పాటుచేసి, విద్యుత్తు పొదుపుపై విద్యార్థులతో సదస్సులు నిర్వహించాలన్నారు. దీంతో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, ప్రజలకు విద్యుత్ పొదుపుపై అవగాహన కలుగుతుందని సూచించారు.

## ఏపీ అసెంబ్లీలో అచ్చెం వర్సెస్ కొడాలి

**అమరావతి:** ఏపీ అసెంబ్లీలో దిశ బిల్లుపై చర్చ సందర్భంగా టీడీపీ, వైసీపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వా దం చోటుచేసుకున్నది. సభలో మంత్రి కొడాలి నాని మాటలు వినకలేకపోతున్నామని.. ఆయనను ఎర్రగడ్డ దవాఖానలో చూపించాలని టీడీపీ ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు కొడాలి నాని కౌంటర్ ఇస్తూ.. అచ్చెన్నను వెటర్నరీ దవాఖానలో చేర్పిస్తే బాగుంటుందని విమర్శించారు. అమరావతిలో చంద్రబాబు మానసిక వైకల్య కేంద్రం ఏర్పాటుచేసి టీడీపీ ఎమ్మెల్యేలను అందులో చేర్చాలని ఎద్దేవా చేశారు.

## 'దిశ' బిల్లుకు ఏపీ శాసనసభ ఆమోదం

- తెలంగాణ ప్రభుత్వానికి జగన్ మరోసారి హ్యాట్సాఫ్




**అమరావతి:** ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ బిల్లును ఆ రాష్ట్ర శాసనసభ శుక్రవారం ఆమోదించింది. ఏపీ క్రిమినల్ లా చట్టం 2019, ఆంధ్రప్రదేశ్ స్పెషల్‌కోర్టు ఫర్ స్పెసిఫైడ్ అఫెన్సెస్ అగైనెస్ట్ వుమెన్ అండ్ చిల్డ్రన్ యాక్ట్ 2019కి ఆమోద ముద్ర వేసింది. ఈ చట్టం ప్రకారం అత్యాచారానికి పాల్పడినట్టు నేరం రుజువైతే దోషికి మరణశిక్ష విధిస్తారు. వారం రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి.. మరో 14 రోజుల్లో విచారణ పూర్తిచేస్తారు. మొత్తం 21 రోజుల్లో కేసుపై తీర్పు వస్తుంది. ఏపీ అసెంబ్లీలో దిశ యాక్ట్ బిల్లు సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భావోద్వేగ ప్రసంగం చేశారు. మహిళలపై దాడిచేయాలంటే వణుకు పుట్టేలా చట్టం తీసుకొస్తున్నామని చెప్పారు. దిశకు తగిన న్యాయం చేసిన తెలంగాణ పోలీసులకు, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. తప్పు చేస్తే కఠినశిక్ష పడుతుందనే భయం ఉన్నప్పుడే నేరాలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. దిశ బిల్లుకు టీడీపీ పూర్తి మద్దతు తెలుపుతున్నదని ప్రతిపక్షనాయకుడు చంద్రబాబునాయుడు తెలిపారు. బిల్లు ప్రవేశపెట్టడంలో చూపిన ఉత్సాహం చట్టం అమలులో కూడా చూపాలని వ్యాఖ్యానించారు.

### 'దిశ' తండ్రి హర్షం

ఏపీ ప్రభుత్వం దిశ చట్టాన్ని తీసుకురావడంపై దిశ తండ్రి, ఆమె సోదరి ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ తరహా చట్టాన్ని కేంద్రంతోపాటు, అన్ని రాష్ట్రాలు అమలుచేయాలని వారు కోరారు.

## ఆయేషా మృతదేహానికి రీ పోస్టుమార్టం

**విజయవాడ:** పన్నెండేండ్ల క్రితం విజయవాడలోని వసతిగృహంలో లైంగికదాడి, హత్యకు గురైన విద్యార్థిని ఆయేషా మృతదేహానికి మళ్లీ పోస్టుమార్టం నిర్వహించాలని సీబీఐ భావిస్తున్నట్టు సమాచారం. కొద్దిరోజుల క్రితమే రీ పోస్టుమార్టం నిర్వహించాలని నిర్ణయించినా.. కొన్ని కారణాలతో ఆటంకం ఏర్పడింది. తెనాలికి చెందిన ఆయేషామీరా ఇబ్రహీంపట్నంలోని నిమ్రా కళాశాలలో బీ ఫార్మసీ చదువుతూ.. స్థానికంగా హాస్టల్‌లో ఉండేది. 2007 డిసెంబర్ 27న హాస్టల్ గదిలో లైంగికదాడి, హత్యకు గురయ్యారు. ఈ కేసు మలుపుల మీద మలుపులు తిరుగుతూ చివరకు సీబీఐకి చేరింది.

## బాలికపై యువకుడి లైంగికదాడి

- ఏపీ అసెంబ్లీలో 'దిశ' బిల్లు ఆమోదం పొందిన గంటల్లోనే ఘటన

**గుంటూరు:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 'దిశ' బిల్లు ఆమోదం పొంది కొన్ని గంటలు కూడా గడవకముందే గుంటూరులో అమానుష ఘటన చోటుచేసుకున్నది. గుంటూరులోని రామిరెడ్డినగర్‌లో బాలికపై ఓ ఇంటర్ విద్యార్థి లక్ష్మణరెడ్డి లైంగికదాడికి పాల్పడ్డాడు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. బాధితురాలికి జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు నిర్వహించారు.

బైద్యనాథ్
అసలైన ఆయుర్వేదం
మీ ఆరోగ్యానికి నూతన శక్తినిస్తుంది & మీ జీవితంలో యవ్వనాన్ని తిరిగి తెస్తుంది.
వీటా - ఎక్స్ గోల్డ్ క్యాప్సూల్ ప్లస్




స్వర్ణ భస్మంతో సుసంపన్నమైనది.
పురుషుల ఆరోగ్యం కోసం షిలాజీత్, ముస్లి పేరుగాంచినవి.
100 సంవత్సరాలకు పై వాడబడినది, పరీక్షించినది విశ్వసనీయమైనది.

NATIONAL SMALL INDUSTRIES CORPORATION
(A Govt. of India Enterprises)
Kushaiguda, Near Radhika Movieplex, Hyd-062
2 DAYS TRAINING PROGRAMME ON
SOLAR PV GRID CONNECTED POWER PLANTS
(Installation & Business Opportunities)
on 19 & 20 December 2019 Time: 9 am to 5:30 pm
Venue: NSIC - TECHNICAL SERVICE CENTRE - AS Rao Nagar, Hyd.
Certificate will be issued by NSIC
COURSE CONTENT
• Solar PV Technology & Development
• Site Assessment & Feasibility Study
• Project Planning & Financials
• Careers in Solar PV & Business Roles
HANDS-ON TRAINING
• Case Studies KW - MW Projects
• Site Visit & R&D Lab Exposure
• Application for Softwares
• ROI & Pay back Calculations
WHO SHOULD ATTEND THIS?
• Architects • Entrepreneurs
• Ex-Service Men • Consultants
• Retired Employee • Contractors
• Students • Technicians
• Managers • Engineers
• SME's • Govt.Dept. • Corporates
• Business looking for Diversification
FEES: Rs.5,900
(Includes Training, Study Material & In-plant exposure visit Luch & Tea)
For Admissions Call: 9908032577
tmkumaran@nsic.co.in





ఈశాన్య భారతంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆ ప్రాంత ప్రజల సంస్కృతిక, రాజకీయ ప్రత్యేక గుర్తింపును గౌరవిస్తాం. 1985, అస్సాం ఒప్పందంలో పొందుపర్చిన క్లాజ్-6 ప్రకారం.. అస్సాం ప్రజల సంస్కృతిక, ప్రాంతీయ రాజకీయ ప్రత్యేకతలను పరిరక్షిస్తాం.

**నరేంద్రమోదీ, ప్రధాని**

పౌరసత్వ సవరణ చట్టం దేశాన్ని విభజిస్తుంది. మేం అధికారంలో ఉన్నంతవరకు బెంగాల్‌లో ఎన్ఆర్సీని చేపట్టం. పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలుచేయం. పార్లమెంట్ ఆమోదించినా మేం దాన్ని ఆమోదించం.

**మమతా బెనర్జీ, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి**



**చరిత్రలో నేడు**



**1751**

ప్రపంచంలోనే మొదటి మిలిటరీ అకాడమి ఆస్ట్రియాలో ప్రారంభం.

**1798**

నట్ అండ్ బోల్ట్ కనుగొన్న డేవిడ్ విల్కిన్సన్.





**1911**

దక్షిణ ధృవానికి చేరుకున్న నార్వేకు చెందిన ఆర్.అముండ్‌సెన్.

సాధారణంగా విచారణ కమిషన్లు ప్రభుత్వాలు తాము కోల్పోయిన విశ్వసనీయతను నిలుపుకోవటం కోసం వేస్తాయి. ఆ కమిషన్లు నిర్దేశిత సమయంలో రిపోర్టును సమర్పించవు, లేదా సమర్పించే నాటికి దాన్ని ప్రజలు మర్చిపోతారు. సరిగ్గా ఇదే ఇప్పుడు గుజరాత్ అల్లర్ల విషయంలో జరిగింది. మోదీకి క్లీన్ చిట్ ఇవ్వటం ఆశ్చర్యపర్చలేదు. కానీ అల్లర్లు అప్రయత్నంగా జరిగాయని కమిషన్ చెప్పకపోవటం గమనార్హం.

**ది హిందూ**

దేశంలో నెలకొన్న ఆర్థిక మందగమనం రాష్ట్రాలనూ వెంటాడుతున్నది. అనేక రాష్ట్రాలు ఆర్థిక మాంద్యంతో సతమతమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఒడిశా రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంకటాన్ని ఎదుర్కొంటున్నది. జీఎస్టీ వసూళ్లు కూడా మందగించాయి. కేంద్రం నుంచి వాటా అందటం లేదు. దీంతో రాష్ట్రాలు తమ వాటా కోసం సుప్రీంను ఆశ్రయిస్తామనటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది.

**ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్**



# బ్రెగ్జిట్‌కే ఇంగ్లిష్ తీర్పు

బ్రిటన్‌లో జరిగిన చరిత్రాత్మక ఎన్నికలలో ప్రజలు యురోపియన్ యూనియన్ నుంచి వైదొలుగాలంటూ నిక్కచ్చిగా చెబుతున్న ప్రధాని బోరిస్ జాన్సన్ నాయకత్వంలోని కన్సర్వేటివ్ పార్టీకే అధికారం కట్టబెట్టారు. 650 సీట్లున్న పార్లమెంటులో కన్సర్వేటివ్ పార్టీ సగానికి మించి 360కి పైగా స్థానాలను గెలుచుకున్నది. యురోపియన్ యూనియన్ నుంచి వైదొలుగాలని (బ్రెగ్జిట్) 2016 రెఫరెండంలోనే ప్రజలు తీర్పునిచ్చారు. కన్సర్వేటివ్స్‌తో సహా పార్లమెంటు సభ్యులు తిరకాసులు పెడుతూ ఈయూతో తెగతెంపులు అమలుకాకుండా అడ్డుకుంటున్నారు. బ్రెగ్జిట్‌పై మరోసారి రెఫరెండం జరుపాలనే వరకు పోయింది వీరి వ్యవహారం. గత ప్రధాని థెరీసా మే ఈయూతో ఎడబాటు ఒప్పందం కుదుర్చున్నంక కూడా ఆమె ముసాయిదాలను పార్లమెంటు తిరస్కరిస్తూ పోయింది. ఆమె స్థానంలో ప్రధాని అయిన బోరిస్ జాన్సన్ కూడా ఇదే అనిశ్చితిని ఎదుర్కొని, తెగించి మధ్యంతర ప్రజా తీర్పుకు సిద్ధమయ్యారు. ప్రజల ప్రయోజనాలు, మనోభావాల కన్నా వ్యాపార ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిన పార్లమెంటు సభ్యుల మూలంగానే జాన్సన్ ప్రజాతీర్పు కోరవలసి వచ్చింది. ప్రజలు బ్రెగ్జిట్‌కు అనుకూలంగా స్పష్టమైన తీర్పు ఇచ్చినందువల్ల ఇప్పుడిక పార్లమెంటు సభ్యులు అడ్డుకునే సాహసం చేయలేరు. ఇక ఏ మాత్రం సంకోచం లేకుండా వచ్చే నెల చివరికల్లా ఈయూ నుంచి వైదొలుగడమేనని జాన్సన్ తన విజయోత్సవ ప్రసంగంలో స్పష్టం చేశారు. ఈ ఎన్నికలలో లేబర్ పార్టీ తమ బలమైన స్థానాలలో కుప్పకూలింది. ఇంగ్లండ్, వేల్స్‌లోని కార్మిక వర్గం లేబర్ పార్టీని వీడి కన్సర్వేటివ్స్‌కు మద్దతునివ్వడం గమనార్హం. 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత అమెరికాతో సహా ప్రపంచవ్యాప్తంగా రాజకీయ చిత్రంలో మార్పు కనిపిస్తున్నది. ఈ పరిణామం బ్రిటన్‌కు విస్తరించింది.

> **ఇంగ్లండ్ ప్రజలు బ్రెగ్జిట్‌ను కోరుకుంటే, మేం ఈయూలో కొనసాగాలని భావిస్తున్నాం అంటూ యూకే నుంచి విడిపోవడంపై మళ్లా రెఫరెండం జరుపాలని స్కాట్లాండ్ నేషనల్ పార్టీ డిమాండ్ చేయవచ్చు. ఉత్తర ఐర్లాండ్‌లో యూకేలో కొనసాగాలనే డెమొక్రాటిక్ యూనియనిస్టు పార్టీ బలం పది నుంచి ఎనిమి ది స్థానాలకు పడిపోయింది. ఐరిష్ రిపబ్లిక్‌లో విలీనం కావాలనే జాతీయవాదుల బలం ఆరు నుం చి తొమ్మిది సీట్లకు పెరిగింది. స్వాభిమానం ప్రదర్శిస్తున్న ఇంగ్లండ్ ప్రజలు మిగతా జాతుల ఆకాంక్షలను కూడా గౌరవించాలె.**

ఈయూ నుంచి బయటకు రావాలని ఇంగ్లిష్ ప్రజలు ఇంత పట్టుదలగా ఉండటంలో తప్పేమీ లేదు. ప్రజల సంక్షేమం గురించి దేశ పాలకులు పట్టించుకోవాలె. ఇందులో ఆర్థికవిధానాలు ప్రధానమైనవి. కానీ ఆర్థిక విధానాలపై దేశ పార్లమెంటుకు అధికారాలు లేకుండా పోయాయి. శతాబ్దాలుగా ప్రజలు పోరాడి రూపొందించుకున్న ప్రజాస్వామిక, పార్లమెంటరీ విధానాలు ప్రపంచీకరణ పేర నిర్వీర్యమైపోయాయి. బ్రిటన్ పార్లమెంటు నిస్సహాయంగా చూస్తుంటే, యురోపియన్ కమిషన్, యురోపియన్ సెంట్రల్ బ్యాంక్, ఐఎంఎఫ్ ఇంగ్లాండ్ ప్రజల బతుకులను నిర్ణయిస్తాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పాదుకొల్పిన ఇంగ్లండ్ ప్రజలు ఈ దుస్థితిని జీర్ణించుకోలేకపోతున్నారు. 1990 దశకం చివరి నుంచి– ఆటల పోటీలను చూస్తున్నప్పుడు ఇంగ్లిష్ ప్రజలు ఒకప్పటి మాదిరిగా మొత్తం దేశానికి సంకేతమైన యూనియన్ జాక్‌ను కాకుండా ఒకప్పటి ఇంగ్లిష్ రాజ్యానికి పతాకమైన రెడ్ క్రాస్ జెండాను ఊపడం వారి జాత్యభిమానాన్ని సూచిస్తున్నది. ప్రజల సంక్షేమానికి కోత పెట్టడం, పారిశ్రామిక సంస్థలకు పన్ను రాయితీలు ఇవ్వడం అన్నిదేశాల్లో సాధారణమైపోయాయి. ప్రజలు ఆందోళనలకు దిగుతుంటే ప్రభుత్వాలు అణిచివేయడం మినహా మరే అధికారాలు లేని దుస్థితి ఏర్పడ్డది. ఇంగ్లిష్ ప్రజల పరిస్థితిని ప్రపంచవ్యాప్త పోకడలో భాగంగా అర్థం చేసుకోవాలె. లేబర్ పార్టీ ఈ ఎన్నికల ఫలితాల మూలంగా 1935 తర్వాత ఎన్నడూ లేనంత అత్యంత అధ్వాన్న స్థితికి దిగజారింది. లేబర్ పార్టీ నాయకుడు కార్బిన్ వామపక్ష స్వభావం గల ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రచారానికి వెళ్లారు. సంక్షేమ పథకాలకు భారీగా కేటాయిస్తామని, కీలక పరిశ్రమలను జాతీయం చేస్తామని వాగ్దానం చేశారు. కానీ బ్రెగ్జిట్ విషయంలో తటపటాయింపును ప్రదర్శించారు. ప్రజల మనోభావాలను పట్టించుకోకపోవడం, విశ్వసనీయత కోల్పోవడం ఓటమికి ఒక కారణం. ఆర్థిక విధానాల్లో సమగ్రమైన దృక్పథాన్ని ప్రదర్శించి ప్రజలకు చేరవేయకుండా, ఇప్పుడున్న చట్రంలోనే సంక్షేమ పథకాలను, జాతీయీకరణను అమలు చేస్తామనడం ప్రజలను ఆకట్టుకోలేకపోయింది.

ప్రజల సంక్షేమం కోసం కేటాయింపు పెంచుతామని ప్రధాని జాన్సన్ ఎన్నికల సందర్భంగా ప్రకటించారు. అయితే ఇంగ్లిష్ ప్రజలు జాత్యభిమానం ప్రదర్శించడంతో పాటు అందులో తమకు మేలుచేసే ఆర్థికవిధానాలను తాము చేపట్టాలనే అంతరార్థం కూడా ప్రజా తీర్పులో దాగి ఉన్న ది. ప్రధాని జాన్సన్ బ్రెగ్జిట్ అనంతరకాలంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందంతో సరిపెట్టుకోకుండా ప్రజాకేంద్ర ఆర్థికవిధానాలను అనుసరిస్తే, ఇతర దేశాలకు మార్గం చూపినవారవుతారు. యూకేలోని నాలుగు ప్రాంతాల్లో ఒకటైన ఇంగ్లండ్ తీర్పు బ్రెగ్జిట్‌కు అనుకూలంగా ఉన్నది. కానీ మిగతా ప్రాంతాల ప్రజాభిప్రాయం కూడా గమనించదగినది. స్కాట్లాండ్‌లో స్కాట్లాండ్ నేషనల్ పార్టీ భారీ విజయం సాధించింది. మొత్తం 59 స్థానాల్లో 48 గెలుచుకోవడం అసాధారణం. ఇంగ్లండ్ ప్రజలు బ్రెగ్జిట్‌ను కోరుకుంటే, మేం ఈయూలో కొనసాగాలని భావిస్తున్నాం అంటూ యూకే నుంచి విడిపోవడంపై మళ్లా రెఫరెండం జరుపాలని స్కాట్లాండ్ నేషనల్ పార్టీ డిమాండ్ చేయవచ్చు. ఉత్తర ఐర్లాండ్‌లో యూకేలో కొనసాగాలనే డెమొక్రాటిక్ యూనియనిస్టు పార్టీ బలం పది నుంచి ఎనిమి ది స్థానాలకు పడిపోయింది. ఐరిష్ రిపబ్లిక్‌లో విలీనం కావాలనే జాతీయవాదుల బలం ఆరు నుం చి తొమ్మిది సీట్లకు పెరిగింది. స్వాభిమానం ప్రదర్శిస్తున్న ఇంగ్లండ్ ప్రజలు మిగతా జాతుల ఆకాంక్షలను కూడా గౌరవించాలె.

**జనగళం**

### పంటభూములు కాపాడుకోవాలె

హైదరాబాద్‌కు చుట్టూ యాభై కిలోమీటర్ల పరిధిలోని వ్యవసాయ భూములన్నీ రియల్ఎస్టేట్ వెంచర్లుగా మారిపోయాయి. వాటిలో ఎప్పుడు ఇండ్లు కట్టి వినియోగంలోకి వస్తాయో తెలియదు. కానీ ఇబ్బడిముబ్బడిగా వెంచర్లు మాత్రం వెలుస్తున్నాయి. అలా వెలిసిన వెంచర్లన్నీ వ్యవసాయ పంటలకు నోచుకోక బీడు భూములుగా ఉంటున్నాయి. నిజానికి గతంలో ఈ భూముల్లో వ్యవసాయం సాగి ఆహారపంటలు పండేవి. ముఖ్యంగా కూరగాయలు, ఆకు కూరలు పండించేవారు. ఇప్పుడది కనిపించటం లేదు. దీంతో జంటనగరాల్లో తీవ్ర కూరగాయల కొరత ఏర్పడుతున్నది. ఈ విధానాన్ని నియంత్రించాలి. ఈ విషయంలో ప్రభుత్వం కూడా ఒక విధాన నిర్ణయాన్ని తీసుకుంటే మంచిది.

**- ఎ.ఆర్.రామారావు, ఖమ్మం**

### బస్సు సౌకర్యం కల్పించాలె

రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం ప్రతి మండలానికొక ఆదర్శ పాఠశాలలను ఏర్పాటుచేసింది. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలో గల ఆదర్శపాఠశాల గ్రామానికి దూరంగా ఉంటుంది. ఆ పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు కాలినడకన పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అక్కడికి బస్సు సౌకర్యం లేకపోవటంతో సకాలంలో విద్యార్థులు చేరుకోలేకపోతున్నారు. కాబట్టి జహీరాబాద్ డిపో నుంచి ఆదర్శపాఠశాల వరకు బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఆర్టీసీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.

**- బక్క బాబురావు, జహీరాబాదు**

### కఠినచర్యలు అవసరం

రాష్ట్రంలో రోజుకొకరుగా అవినీతి అధికారులు ఏసీబీ అధికారుల వలలో పడుతున్నారు. అధికారులకు చిక్కినవారి ఇండ్లల్లో సోదాలు చేస్తే గుట్టలుగా నోట్లకట్టలు దొరుకుతున్నాయి. అలాంటివారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియదు. కానీ పట్టుబడుతున్న అవినీతి అధికారుల సంఖ్యను చూస్తే ఎవరిలో ఎలాంటి భయంలేకనే అవినీతికి పాల్పడుతున్నట్లు అర్థమవుతున్నది.

**- బత్తిని లక్ష్మయ్య, మిర్యాలగూడ**

**ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.** editpage@ntnews.com Fax-040-23291118

**ముక్తసరి**



**దేవులపల్లి ప్రభాకరరావు**

# ఇంతెజార్ మె ఇంతెఖాల్

**గాలిబ్ కవి ప్రేయసి కోసం జరిపిన నిరీక్షణలో ఇంతెజార్‌లో-బోధపడ్డది, వేదనకు గురయింది, చివరికి ప్రాణం వదలవలసిన పరిస్థితి ఏర్పడింది ఆయనొక్కడికే. ఈ కాలపు, ఇప్పటి, గత ఆరేండ్ల నిరీక్షణలో ఫలితాల కోసం ఎదురుచూసి ఎదురుచూసి బేజారవుతున్నది, ఇంతెఖాల్ స్థితిని ఎదుర్కొంటున్నది కొన్ని కోట్ల మంది దేశ ప్రజలు-కోట్లాది సామాన్యులు. ఇప్పుడు దేశంలోని సామాన్యులు, నిరుపేదల 'ఇంతెజార్' ఇదో రకం- ఇది ప్రణయ సంబంధమైనది కాదు, బతుకుకు సంబంధించిన ఇంతెజార్.**

ఇంతెజార్ మె ఇంతెఖాల్' (ఎదురుచూపులో అంతిమ యాత్ర) అనగానే వెంటనే జ్ఞాపకం వచ్చే ఉర్దూ మహాకవి గాలిబ్-మిర్జా అసదుల్లాఖాన్ గాలిబ్. ఆధునిక యుగ ఉర్దూ మహాకవులు ముగ్గురు-కవిత్రయం-గాలిబ్, మీర్, ఇక్బాల్ అని ఉర్దూ సాహిత్య విమర్శకుల నిశ్చితాభిప్రాయం. ప్రేయసి కోసం అంతులేని నిరీక్షణ, ఈ నిరీక్షణలో ప్రియురాలి దర్శన భాగ్యం లభించకుండానే గుండె ఆగిపోవడం, శ్వాస నిలిచిపోవడం, మృతిచెందడం గాలిబ్ కవిత్వంలో-కొన్ని వందల గజళ్లలో-ప్రధాన కవితా వస్తువు, కీలకాంశం. ఉర్దూ కవితా రీతులలో 'గజల్' రీతికి సార్వభౌముడు గాలిబ్. ప్రణయంతో పాటు కొంతవరకు సూఫీతత్వం కూడా గాలిబ్ కవిత్వంలో ప్రాధాన్యం వహించింది. ప్రేయసి కోసం నిరీక్షిస్తూ గాలిబ్ కవి అనుభవించిన ఆవేదన అంతులేనిదని ఆయన అందమైన గజళ్లను పరికిస్తున్నప్పుడు పాఠకులకు అవగతమవుతుంది. కమనీయమైన ఒక గజల్‌లో ఆయన అంటాడు-'అసలు నా వార్త నీకందునంత లోన మట్టిలో నేను కలిసెడి మాట నిజము' అని. మరో గజల్‌లో గాలిబ్ 'నేను మరణింప నామె దుఃఖాన కుమిలె, ఎంత తొందరగా కరుణించె నన్ను' అంటూ తన పట్ల ప్రదర్శించిన క్రూరుణను వెటకారం చేస్తాడు. గాలిబ్ వ్యథ కట్టలు తెగిన గజల్ ఇది-'మృత్యువే తెంచినపుడామె లేఖ వచ్చె, చదువకయె వృక్షమున నుంచి చచ్చినాను' అని అన్నాడు. గాలిబ్ కవీశ్వరుడు ఎన్నడూ శ్రీమంతుడు కాడు-దారిద్ర్యాన్ని, పేదరికాన్ని, కష్టాలను, ఇక్కట్లను అనుభవించినవాడు. ప్రేయసి తనను చూడటానికి వస్తున్నదని గాలిబ్‌కు ఒక ఆనందకర వార్త అందింది. అప్పుడు గాలిబ్ ఓ గజల్‌లో అన్నాడు-'ఆమె రానుండెనను వార్త యందె నిపుడె, నాకు నేడింట చాపైన లేకపోయె' కనీసం ఒక చాపయినా లేని దారిద్ర్యాన్ని గాలిబ్ కవి అనుభవించినాడను కోవాలె. తన దారిద్ర్యాన్ని గాలిబ్ ఎన్నడూ దాచిపెట్టలేదు-దరిద్రుడనని ఆయన కుంగిపోలేదు. సూఫీతత్వపు సూక్తులు అనేకం గాలిబ్ గజళ్లలో కన్పిస్తాయి. 'స్వీయ లోపమ్ము లెరుగుట పెద్ద విద్దె, లోపమెరిగిన వాడె పూర్ణుడగు నరుడు' అని ప్రవచించిన గాలిబ్ కవి 'ప్రతిది సులభమ్ముగా సాధ్యపడదులెమ్ము, నరుడు నరుడవుటయెంతొ దుష్కరము సుమ్ము' అని కూడా అన్నాడు.

222 ఏండ్ల కిందట 1797 డిసెంబర్ 27న ఆగ్రాలో ఒక సైనిక కుటుంబంలో (తండ్రి సైనికుడు) జన్మించిన గాలిబ్ తన తండ్రి తన బాల్యంలోనే మరణించడం వల్ల ఐదేండ్ల పసిప్రాయం నుంచి చివరి శ్వాసవరకు (1869 ఫిబ్రవరి 15 వరకు) ఢిల్లీలో జీవించవలసి వచ్చింది. గాలిబ్ తండ్రి కొంతకాలం హైదరాబాద్ సంస్థానంలో, నిజాం సైన్యంలో సైనికుడు పసిప్రాయం నుంచి గాలిబ్‌కు ఢిల్లీ సామాజిక, సారస్వత, సాంస్కృతిక జీవనంతో సన్నిహిత సంబంధం ఏర్పడింది. 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్య సమరంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన చివరి మొగల్ చక్రవర్తి బహద్దుర్‌షా జఫర్‌తో (1857 సమరం విఫలమైనప్పుడు ఆంగ్లేయ పాలకులు కసితో బహద్దుర్‌షా జఫర్‌ను రంగూన్‌లోని ఒక కారాగారంలో నిర్బంధించారు. జఫర్ తలవంచి క్షమాపణ పత్రాలు రాసివ్వలేదు. మాతృభూమి భారతదేశం మట్టిని ముద్దు పెట్టుకొని జఫర్ చివరి శ్వాస విడిచాడు.) గాలిబ్‌కు ఒక కవిగానే గాక (జఫర్ కూడా ఉర్దూ ప్రముఖ కవి) ఒక ఉద్యమకారుడిగా సంబంధం ఏర్పడింది. ఈ ఇద్దరు ఉర్దూ కవులు 1857 నాటి బ్రిటిష్ వ్యతిరేక, ప్రథమ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖంగా పాల్గొని బాగా నష్టపడ్డారు. బహద్దుర్‌షా జఫర్‌ను బ్రిటిష్ పాలకులు మొగలు సింహాసనం చక్రవర్తి పదవి నుంచి తొలగించారు. గాలిబ్ తండ్రి పేరిట ప్రతి నెల ఇస్తున్న పింఛన్‌ను (ఆర్థిక సహాయాన్ని) బ్రిటిష్ పాలకులు నిర్దాక్షిణ్యంగా నిలిపివేశారు. ఈ పింఛన్ ఆగిపోవడంతో గాలిబ్ కుటుంబానికి తిండికి గడువడం కష్టమయింది-గాలిబ్ దారిద్ర్యం కోరల్లో చిక్కుకున్నాడు. గాలిబ్ ఎంత గొప్ప కవీశ్వరుడో అంత గొప్ప దేశభక్తుడు. దేశభక్తికి మతంతో సంబంధం లేదని, అన్ని మతాల వారిలో దేశభక్తులుంటారని నాడే, 160 ఏండ్ల కిందటే, నిరూపించిన మహనీయులు బహద్దుర్‌షా జఫర్, మీర్జా అసదుల్లాఖాన్ గాలిబ్. తర్వాత వారి దారిలో నడిచిన కామ్రేడ్ మగ్దూమ్, పత్రికా సంపాదకుడు షోయబుల్లాఖాన్ తదితరులు అసంఖ్యాకులు. గాలిబ్ అదృష్టవంతుడు-ఆయన గజళ్లను కొన్నింటిని మహాకవి దాశరథి ప్రతిభావంతంగా, మూలం వన్నె చెరగకుండా మధురమైన తెలుగులోకి అనువదించారు. దాశరథి అదృష్టవంతుడు-గాలిబ్ గజళ్లను తెగులులోకి ప్రశంసనీయంగా అనువదించే అవకాశం దాశరథికి లభించింది. దాశరథి అనువాదం- 'గాలిబ్ గీతాలు' పేరుతో-ఒక సంకలనంగా ప్రచురితమైంది. 'గాలిబ్ గీతాలు' సంకలనానికి 1961 మార్చిలో నాటి యూపీ గవర్నర్, బహుభాషా పండితుడు బూర్గుల రామకృష్ణారావు లక్నో రాజ్‌భవన్‌లో ఉపోద్ఘాతం రచించారు. బూర్గుల పరిశోధనా పటిమకు, పాండిత్య ప్రకర్షకు అక్షర నిదర్శనం, నిలువుటద్దం, అద్భుత తార్కాణం ఈ ఉపోద్ఘాతం. దాశరథి గాలిబ్ గీతాల సంకలనానికి దేవులపల్లి రామానుజరావు 1961లో ఢిల్లీలో రచించిన అవతారిక రామానుజరావు బహుభాషా వైదుష్యానికి మరో మచ్చుతునక.

> **నాలుగు నెలల నుంచి జమ్ముకశ్మీర్‌లో ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగినా, సాధారణ జీవితం స్తంభించినా, జమ్ముకశ్మీ ర్ పరిస్థితి నార్మల్‌గా ఉందంటున్న కేంద్రమంత్రి అబద్ధాలాడుతున్నారని, ఆయనపై ఆంక్షలు విధించాలని అమెరికన్ కాంగ్రెస్ తీర్మానించినా మంచిరోజుల కోసం మౌనంగా ఇంతెజార్ చేస్తున్న దేశప్రజల ఓరిమికి మొక్కక తప్పదు.**

గాలిబ్ కవి ప్రేయసి కోసం జరిపిన నిరీక్షణలో ఇంతెజార్‌లో-బోధపడ్డది, వేదనకు గురయింది, చివరికి ప్రాణం వదలవలసిన పరిస్థితి ఏర్పడింది ఆయనొక్కడికే. ఈ కాలపు, ఇప్పటి, గత ఆరేండ్ల నిరీక్షణలో ఫలితాల కోసం ఎదురుచూసి ఎదురుచూసి బేజారవుతున్నది, ఇంతెఖాల్ స్థితిని ఎదుర్కొంటున్నది కొన్ని కోట్ల మంది దేశ ప్రజలు-కోట్లాది సామాన్యులు. ఇప్పుడు దేశంలోని సామాన్యులు, నిరుపేదల 'ఇంతెజార్' ఇదో రకం- ఇది ప్రణయ సంబంధమైనది కాదు, బతుకుకు సంబంధించిన ఇంతెజార్. ఈ ఇంతెజార్‌లో ఎన్నాళ్లు ఎదురుచూసినా ఫలితం కన్పించక ఇంతెఖాల్ అవుతున్న, నిస్పృహతో ప్రాణాలు కోల్పోతున్న అనాథల సంఖ్య లెక్కలేనిది. ఆరేండ్ల కిందట ఎన్నికల సమయంలో వినిపించిన నినాదాల హోరు, జోరు, వాగ్దానాలు నిజంగానే కోట్లాది సామాన్యుల గుండెల్లో కొత్త ఆశలను చిగురింపజేశాయి. ఈ హామీలు నెరవేరుతాయని, ముఖ్యంగా బయట దేశాల నుంచి తెచ్చిన నల్లడబ్బు రూ.15 లక్షలు తమ బ్యాంకు ఖాతాల్లో పడుతాయని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు (ఉపాధి అవకాశాలు) తమ అందుబాటులోకి వచ్చి నిరుద్యోగ రాకాసిపీడ అంతమవుతుందని, తమ ఆదాయాలు, కొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయని, నోట్ల రద్దుతో నల్లడబ్బు, టెర్రరిజం పిశాచాలు అంతమవుతాయని, సర్జికల్ స్ట్రయిక్స్‌తో, బాలాకో ట్ దాడులతో మన సరిహద్దులలో శత్రుదేశం ప్రోత్సహిస్తున్న టెర్రరిజం నడ్డివిరిగి నేలకూలుతుందని ఈ ఐదారేండ్లు గంపెడాశలతో ఇంతెజార్ చేసిన కోట్లమందిని కొండంత ఆశాభంగం కుంగదీసింది. మొదటి ఐదేండ్ల హామీలు, వాగ్దానాలు అమలుకాకుండా దగ్ధమైనా, నెరవేరని హామీలతో, లోపభూయిష్ట విధానాలతో దేశం ఆర్థికవ్యవస్థ తిరోగమన మార్గంలో తీవ్రవేగంతో పయనిస్తున్నా, ఎన్నడూ లేనంతగా ఆర్థికాభివృద్ధి సన్నగిల్లుతున్నా, భారతదేశం ఆర్థికంగా ప్రమాదకర స్థితిలో చిక్కుకుంటున్నదని ఎందరో దేశీయులు, విదేశీయులు చేస్తున్న హెచ్చరికలను పాలకులు ఖాతరు చేయకపోయినా దేశ ప్రజలు ఆశాభావాలను, ఇంతెజార్ చేసే ఓరిమిని కోల్పోలేదు. దేశభక్తి మత్తుమందు ప్రభావం గాఢంగా పనిచేసింది; ఇప్పుడిప్పుడే, ఈ మధ్యనే ఈ మత్తు కొంత తగ్గి తమ నిత్య జీవిత సమస్యలపై దృష్టి ప్రసరిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. భారత ప్రభుత్వ నాయకులు, విశేషించి ప్రధాని మోదీజీ ఏ దేశం వెళ్లినా, ఏ వేదిక ఎక్కినా టెర్రరిజం గురించే మాట్లాడుతున్నారు గాని, ఇతర సమస్యల గురించి చెప్పడం లేదన్న విమర్శలు ఇప్పుడు అంతర్జాతీయ రంగంలో గట్టిగా విన్పించడం విశేషం.

దేశప్రజల 'ఇంతెజార్' ఆగడం లేదు. ఆర్నెళ్ల కిందట 17వ లోక్‌సభ ఎన్నికలు పూర్తయి, మోదీజీ రెండోసారి కేంద్రంలో ప్రధానిగా అధికారం చేపట్టగానే 'నవభారత నిర్మాణం' గురించి మాట్లాడారు. 'ఎవరికి ఎన్ని స్థానాలు వచ్చాయన్నది ముఖ్యం కాదు. ఇక నవభారత నిర్మాణమే ముఖ్యం' అని మోదీజీ అన్నారు. అంతకుముందటి ఐదేండ్ల హామీలు, స్వప్నాల సంగతి, ఐదేండ్ల పాలనా సాఫల్యత, విజయాలు, వైఫల్యాల విషయం మరిచిపోయి దేశ ప్రజలు 'నవభారత నిర్మాణం' కోసం ఇంతెజార్, ఎదురుచూపులు ప్రారంభించారు. అమెరికా ఒక అధ్యక్షుడు జార్జ్ విలియమ్ బుష్ ఓ సందర్భంలో అన్నాడు-భారత ప్రజ లు బాగా తింటారని. భారత ప్రజలు ఇంతెజార్ చేయడంలో ఉద్ధండులని అధ్యక్షుడు బుష్‌కు బహుశా తెలియదు. 1757లో ప్లాసీ యుద్ధం లో, బెంగాల్ నవాబు సిరాజుద్దౌలాకు ఒక సాధారణ బ్రిటిష్ కంపెనీ సేనాని క్లయవ్ చేతిలో సంభవించిన ఓటమి నుంచి లెక్కిస్తే 1947 వరకు దాదాపు 200 ఏండ్లు భారత ప్రజలు స్వాతంత్ర్యం కోసం హిస్టారిక్ 'ఇంతెజార్' చేశారు. క్విట్ ఇండియా ఉద్యమం తర్వాత భారత ప్రజలు ఐదేండ్లు ఇంతెజార్ చేయవలసి వచ్చింది. భారత ప్రజల ఓరిమికి మొక్కాలె. నాలుగు నెలల నుంచి జమ్ముకశ్మీర్‌లో ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగినా, సాధారణ జీవితం స్తంభించినా, జమ్ముకశ్మీ ర్ పరిస్థితి నార్మల్‌గా ఉందంటున్న కేంద్రమంత్రి అబద్ధాలాడుతున్నార ని, ఆయనపై ఆంక్షలు విధించాలని అమెరికన్ కాంగ్రెస్ తీర్మానించినా మంచిరోజుల కోసం మౌనంగా ఇంతెజార్ చేస్తున్న దేశప్రజల ఓరిమికి మొక్కక తప్పదు. 'నవభారత నిర్మాణం' మరో క్షీరసాగర మథనం అని భారత ప్రజలకు బాగా తెలుసు. మొదట అందే గరళాన్ని ఏ శివుడి కంఠంలోనో భద్రపరుస్తూ అమృత ఆస్వాదనకు హారతి పట్టేరోజు కోసం 'ఇంతెజార్' చేయకతప్పదని భారత ప్రజలకు తెలుసు!

# సంస్కరణ బాటలో తెలంగాణ

**తెలంగాణం**



**గటిక విజయ్‌కుమార్**

తెలంగాణ రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన టీఆర్‌ఎస్ పార్టీ తన విధానంగా మార్చుకున్న నినాదం 'స్వరాష్ట్రంలో సుపరిపాలన'. అవినీతికి, జాప్యానికి ఏ మాత్రం అవకాశం లేకుండా పౌరులు ప్రభుత్వ సేవలు అందుకునేలా విధానాలు తయారుచేయడం, వాటిని సమర్థవంతంగా అమలుచేయడం ప్రభుత్వం తన బాధ్యతగా భుజాన వేసుకున్నది. 2018 డిసెంబర్ 13న ముఖ్యమంత్రిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్, ఆరోజు నుంచే రాష్ట్రంలో సంస్కరణలు అమలుచేయాల్సిన అవసరాన్ని గుర్తించారు. అందుకు తగ్గట్టుగానే ప్రణాళికలు సిద్ధం చేశారు. సరిగ్గా ఏడాది గడిచే సరికి రాష్ట్రంలో సంస్కరణల ప్రభావం కనిపిస్తున్నది.

సమైక్య రాష్ట్రంలో కుదేలైన ప్రతీరంగాన్ని టీఆర్‌ఎస్ ప్రభుత్వం మొదటి విడుతలో పట్టించుకున్నది. ఆకలి దప్పులు, ఆకలి చావులు లేని తెలంగాణను స్వప్నించిన కేసీఆర్, అందుకు తగ్గట్టుగానే సంక్షేమంలో స్వర్గయుగం సృష్టించారు. ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, ఆరు కిలోల బియ్యం, కేసీఆర్ కిట్స్, రైతుబంధు, రైతు బీమా లాంటి సంక్షేమ కార్యక్రమాలెన్నో తీసుకొచ్చారు. ఫలితంగా నేడు తెలంగాణలో పేదలకు కనీస జీవన భద్రత ఏర్పడింది. ఆసరా పింఛన్లు, రైతుబంధు సాయం, కులవృత్తులకు చేయూత ద్వారా ఇవాళ గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రతీ ఇంట్లో ఎంతోకొంత నగదు నిల్వ ఉండే పరిస్థితి వచ్చింది. చిన్నచిన్న అవసరాలకు కూడా పేదలు చేయిచాపే దుస్థితి పోయింది. ఏడాదికి 40 వేల కోట్లకు పైగా సంక్షేమ రంగంలో ఖర్చుపెడుతున్న ఏకైక రాష్ట్రంగా ఇవాళ తెలంగాణ దేశంలోనే అగ్రభాగాన నిలిచింది. జనాభాలో ఎక్కువమంది ఆధారపడే వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టడానికి తీసుకున్న చర్యలు ఫలితాలు అందిస్తున్నాయి. తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన భారీ ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా పూర్తవుతూ, బీడు భూములను సస్యశ్యామలం చేస్తున్నాయి. తెలంగాణ ఏర్పడిన నాడు చిమ్మచీకట్లు ఆవరించి ఉంటే, ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా నేడు రాష్ట్రంలో అన్ని రంగాలకు 24 గంటల పాటు నిరంతరాయ నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసుకోగలుతున్నాం. రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రంగా సగర్వంగా నిలబడినది. దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యకు మిషన్ భగీరథ శాశ్వత పరిష్కారం చూపింది. కులవృత్తులకు అవసరమైన ఆర్థిక ప్రేరణ ఇవ్వడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమవుతున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ స్కూళ్ళు పెట్టడం వల్ల నిరుపేద విద్యార్థులు కూడా ఇంగ్లీషు మీడియంలో నాణ్యమైన విద్యను అందుకోగలుగుతున్నారు. ప్రభుత్వ దవాఖానల్లో వసతులు మెరుగుపర్చడం వల్ల ప్రజారోగ్యం మెరుగు పడింది. దేశానికే ఆదర్శంగా నిలిచిన టీఎస్ ఐపాస్ విధానం వల్ల పారిశ్రామిక రంగంలో ఇబ్బడిముబ్బడిగా పెట్టుబడులు వస్తున్నాయి. ఐటీ, సేవా రంగాల్లో తెలంగాణ నేడు అగ్రశ్రేణి రాష్ట్రంగా నిలబడింది. కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్‌ఎస్ ప్రభుత్వం మొదటి విడుతలో సాధించిన విజయాల్లో ఇవి కొన్ని.

**ఏడాదికాలంలో జరిగిన ముఖ్యమైన పనులు:**

- రెట్టింపైన ఆసరా పింఛన్లు
- రైతుబంధు పంట పెట్టుబడి సాయం పెంపు
- కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవం
- కొత్త పంచాయతీరాజ్ చట్టం అమలు
- గ్రామాల్లో 30 రోజుల ప్రణాళిక అమలు
- ములుగు, నారాయణపేట జిల్లాల ఏర్పాటు
- కొల్లాపూర్, కోరుట్ల రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు
- గ్రామ పారిశుధ్య కార్మికుల జీతాలు రూ.8500లకు పెంపు
- పంచాయతీ సిబ్బందికి 2 లక్షల జీవిత బీమా
- గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ ఏర్పాటు
- కొత్త మున్సిపల్ చట్టం అమలు
- కొత్తగా ఏడు మున్సిపల్ కార్పొరేషన్ల ఏర్పాటు
- 119 నియోజకవర్గాల్లో బీసీ గురుకులాలు ప్రారంభం
- హైటెక్ సిటీ నుంచి-రాయదుర్గం వరకు మెట్రో ప్రారంభం
- మణుగూరులో బీటీపీఎస్ మొదటి యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తి
- విద్యుత్ శాఖలో ఆర్టిజన్స్‌కు సర్వీసు రూల్స్ అమలు
- కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సూర్యాపేట జిల్లాలోని చివరి ఆయకట్టు వరకు మొదటిసారి అందిన గోదావరి జలాలు
- హైదరాబాద్ ఎల్బీనగర్ ఫ్లైఓవర్, మైండ్‌స్పేస్ అండర్‌పాస్, బయో డైవర్సిటీ అండర్ పాస్ ప్రారంభం
- ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏండ్లకు పెంపు
- సిద్దిపేట జిల్లా ములుగులో ఫారెస్ట్ కాలేజీ, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, హార్టికల్చర్ యూనివర్సిటీ భవనాల ప్రారంభం

రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కార్యక్రమాలను కొనసాగిస్తూనే, మరోవైపు తెలంగాణ సమాజాన్ని మరో మెట్టు ఎక్కించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నది. అందుకోసం చట్టాల్లో మార్పులు తెచ్చి, పరిపాలనా సంస్కరణలు అమలుచేస్తున్నది. ప్రజలు నివసించేదయితే పల్లెల్లో, లేకుంటే పట్టణాల్లో. పల్లెలు, పట్టణాలు పచ్చగా, పరిశుభ్రంగా కళకళలాడాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకు అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు, మరోవైపు ప్రజలు అందరూ బాధ్యతగా ఉండాలని భావించింది. ఎవరి బాధ్యత ఏమిటో, ఎవరి విధులు ఏమిటో స్పష్టంగా పేర్కొంటూ కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని, కొత్త మున్సిపల్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. కొత్త పంచాయతీరాజ్ చట్టం ప్రకారమే రాష్ట్రంలో గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగాయి. దాని తర్వాత రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో 'పల్లెప్రగ తి' పేరుతో 30 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలైంది. తెలంగాణ పల్లెలు ఆదర్శ గ్రామాలుగా రూపాంతరం చెందే ప్రక్రియకు శుభారం టభం లభించింది. త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల తర్వాత పట్టణాల్లో కూడా పచ్చదనం, పరిశుభ్రత పెంచే ప్రత్యేక కార్యక్రమాలు అమలుకానున్నాయి. మొదటి విడుతలోనే కొత్త జిల్లాలు, కొత్త డివిజన్లు, కొత్త మండలాలు, కొత్త పంచాయతీలు, కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేసింది. ఇప్పుడు ఆయా గ్రామాలు, పట్టణాల్లో ఆదర్శవంతమైన పరిపాలన అందించడానికి సంస్కరణలు అమలుచేస్తున్నది.

భూ సంబంధ వివాదాలు సమాజంలో అవినీతికి, ఆందోళనలకు, ఘర్షణలకు, శాంతిభద్రతల సమస్యకు కారణమవుతూ వచ్చింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు మొదటి విడుతలోనే భూ రికార్డుల సమగ్ర ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇప్పుడు దానికి కొనసాగింపుగా కొత్త రెవెన్యూ చట్టానికి, కొత్త రిజిస్ట్రేషన్ విధానానికి ప్రభుత్వం రూపకల్పన చేస్తున్నది. ఇలాంటి సంస్కరణలు అమలుచేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పౌరులకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నది. స్వరాష్ట్రంలో సుపరిపాలన నినాదంతో ప్రభుత్వం తీసుకొస్తున్న పరిపాలనా సంస్కరణలు కఠినంగానే అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం, సరైన పర్యవేక్షణతో పారదర్శకమైన పాలన అందించడం కోసం ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది. తెలంగాణ సమాజాన్ని ఆదర్శంగా నిలపడం, తెలంగాణ ప్రజల జీనవ ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రారంభించిన రెండో విడుత ప్రయాణం మొదటి ఏడాది దిగ్విజయంగా ముగిసింది.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.

epaper.ntnews.com

## 2022లో కొత్త పార్లమెంట్ భవనంలో సమావేశాలు!

**స్పీకర్ ఓంబిర్లా ఆశాభావం**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 13:** పార్లమెంట్ సమావేశాలు 2022లో కొత్త భవనంలో నిర్వహించే అవకాశాలు ఉన్నాయని స్పీకర్ ఓం బిర్లా చెప్పారు. శుక్రవారం లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడిన అనంతరం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. 'దేశంలో 75వ స్వాతంత్య్ర దినోత్సవం జరుపుకొంటున్న వేళ పార్లమెంట్ సమావేశాలను కొత్త భవనంలో నిర్వహించేలా కసరత్తు జరుగుతున్నది. 2022నాటికి కొత్త భవనం అందుబాటులోకి వస్తుందని నమ్మకం నాకు ఉన్నది' అని పేర్కొన్నారు. భవనం ఎక్కడ కడుతారని ప్రశ్నించగా.. ప్రభుత్వం దృష్టిలో రెండు మూడు ప్రాంతాలు ఉన్నాయన్నారు. కొత్త భవనంలో ఎంపీలకు అత్యాధునిక సాంకేతికత, అనేక సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఉభయ సభల్లో జరిగిన జరిగిన 1858 చర్చలు, ప్రసంగాలను డిజిటలైజ్ చేశామని తెలిపారు. ఇందులో బ్రిటిష్ హయాంలో జరిగినవి కూడా ఉన్నాయన్నారు.

## భారత్‌లోని పరిణామాలను గమనిస్తున్నాం

**ఐరాస, అమెరికా వెల్లడి**

**వాషింగ్టన్:** భారత్‌లో పరిణామాలను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తున్నామని ఐక్యరాజ్యసమితి(ఐరాస) ప్రధాన కార్యదర్శి ఆంటొనియో గుటెరస్ పేర్కొన్నారు. మానవహక్కులను పరిగణనలోకి తీసుకుంటున్నామని, ఈశాన్య రాష్ట్రాల్లో జరుగుతున్న ఆందోళనలను క్షుణ్ణంగా గమనిస్తున్నామని ఐరాస వెల్లడించింది. మరోవైపు ఆందోళనకారులపై దాడులు చేయొద్దని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ విజ్ఞప్తి చేసింది. భారత్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని అమెరికా తెలిపింది. గురువారం అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాట్లాడుతూ 'పౌరసత్వ సవరణ చట్టం ఆమోదం అనంతరం నెలకొన్న పరిస్థితులను మేము నిశితంగా గమనిస్తున్నాం. రాజ్యాంగం కల్పించిన మతస్వేచ్ఛ, సమానత్వ హక్కులను, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలిందిగా కోరుతున్నాం' అని పేర్కొన్నారు.

## క్యాబ్‌కు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో భారీఎత్తున నిరసనలు!

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** పౌరసత్వ సవరణ చట్టం (క్యాబ్)ను వ్యతిరేకిస్తూ శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్‌లో పలు చోట్ల నిరసన ర్యాలీలు జరిగాయి. శుక్రవారం ప్రార్థనలు ముగించుకున్న ముస్లింలు మక్కా మసీదు, దారుల్‌షిఫా ప్రాంతాల్లో భారీ ర్యాలీలు చేపట్టారు. నాంపల్లి, కార్వాన్ అసెంబ్లీ స్థానాల పరిధిలో ముస్లిం సంఘాలు, మసీదుల కమిటీలు ఇమామ్‌ల ఆధ్వర్యంలో ర్యాలీలు జరిగాయి. టోలిచౌకి చౌరస్తా, మెహిదీపట్నం ప్రధాన చౌరస్తాలో పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన ముస్లింల ర్యాలీలతో హోరెత్తించారు. జమియత్ ఉలేమా ఏ హింద్ ఆధ్వర్యంలో చాంద్రాయణగుట్టలో, చార్మినార్ మక్కామసీదు వద్ద జమాత్ ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.









ఐరాస ప్రధాన కార్యదర్శి గుటెరస్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న లిసిప్రియా కంగుజం

# భారతీయ బాలిక.. బాధ్యతను గుర్తుచేస్తున్నది

**ఐరాస ప్రధాన కార్యదర్శి గుటెరస్ వ్యాఖ్య**

**మాడ్రిడ్, డిసెంబర్ 12:** భారత్‌కు చెందిన ఎనిమిదేండ్ల బాలిక, పర్యావరణ కార్యకర్త లిసిప్రియా కంగుజం 'కాప్25 పర్యావరణ సదస్సు'కు హాజరుకావడం.. భవిష్యత్ తరాల పట్ల ప్రపంచ దేశాల బాధ్యతలను గుర్తుచేస్తున్నదని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కొనియాడారు. కాప్25 సదస్సు సందర్భంగా కంగుజం గురువారం గుటెరస్‌ను కలిశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పిల్లలందరి తరఫున ఒక విజ్ఞప్తి పత్రాన్ని ఆయనకు అందజేశారు. పర్యావరణ మార్పులపై తక్షణమే నిర్దిష్ట కార్యాచరణ అమలుచేసేందుకు సూచనలతో కూడిన నాలుగు పేజీల లేఖను గుటెరస్‌కు అందజేసినట్టు కంగుజం తండ్రి కేకే సింగ్ తెలిపారు.

**తప్పుదోవ పట్టిస్తున్నారు: గ్రెటా**

పర్యావరణ మార్పులపై చర్యల విషయంలో సంపన్న దేశాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని స్వీడన్‌కు చెందిన యువ పర్యావరణ కార్యకర్త గ్రెటా థన్‌బర్గ్ మండిపడ్డారు. లొసుగులపై బేరమాడేందుకు, పర్యావరణ లక్ష్యాలను పెంచకుండా తప్పించుకునేందుకు ప్రపంచ దేశాలు ఐరాస పర్యావరణ సదస్సును ఒక అవకాశంగా మార్చుకుంటున్నాయని విమర్శించారు. 2015లో కుదిరిన చారిత్రక పారిస్ ఒప్పందం నిబంధనలకు సంబంధించిన రూల్‌బుక్‌ను ఖరారు చేసేందుకు మాడ్రిడ్‌లో సమావేశమైన దేశాలు.. దానికి తుదిరూపు ఇవ్వడంలో మల్లగుల్లాలు పడుతున్నాయి. ఉద్గారాల లక్ష్యాలపై సమీక్ష, పర్యావరణ మార్పులతో సతమతమవుతున్న పేదలకు సాయం అందించేందుకు నిధి ఏర్పాటు తదితర అంశాలపై దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. అంతకుముందు సదస్సు వద్ద ఆందోళన చేస్తున్న 200 మంది పర్యావరణ కార్యకర్తలను బలవంతంగా పంపించివేశారు. ఆహ్వానితులను కూడా లోనికి అనుమతించలేదు. దీంతో గ్రీన్‌పీస్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జెన్నిఫర్ మోర్గాన్ లోనికి వెళ్లలేకపోయారు.

# బోరిస్‌కే బ్రిటన్ జై

**ఎన్నికల్లో అఖండ విజయం.. మరోసారి ప్రధాని పగ్గాలు**

- బ్రెగ్జిట్‌కు మార్గం సుగమం
- పార్లమెంట్‌లో కన్జర్వేటివ్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం
- ఎన్నికల్లో చతికిలపడిన ప్రతిపక్ష లేబర్‌పార్టీ
- కశ్మీర్‌పై భారత వ్యతిరేక వైఖరితో లేబర్ పార్టీకి భారత సంతతి ఓటర్లు దూరం



**లండన్, డిసెంబర్ 13:** బ్రెగ్జిట్ పరిణామాల నేపథ్యంలో అంతర్జాతీయంగా ఆసక్తి రేకెత్తించిన బ్రిటన్ ఎన్నికల్లో ప్రధాని బోరిస్ జాన్సన్‌కు ఓటర్లు అఖండ మెజార్టీని కట్టబెట్టారు. వచ్చే ఏడాది జనవరి 31లోగా బ్రెగ్జిట్ ప్రక్రియను పూర్తి చేస్తామన్న బోరిస్‌కు మరోసారి అధికార పగ్గాలు అప్పగించారు. ఆయనకు చెందిన అధికార కన్జర్వేటివ్ పార్టీ తాజా ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. 650 స్థానాలున్న బ్రిటన్ దిగువ సభలో ఆ పార్టీ 364 స్థానాలను కైవసం చేసుకుంది. ప్రతిపక్ష లేబర్ పార్టీ 203 స్థానాలకే పరిమితమైంది. తాజా ఫలితాల నేపథ్యంలో బ్రిటన్ పార్లమెంట్‌లో కన్జర్వేటివ్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ లభించింది. శుక్రవారం ఎన్నికల విజయోత్సవ సభలో బోరిస్ మాట్లాడుతూ.. ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయబోనన్నారు. సరికొత్త ఉషోదయం.. బ్రెగ్జిట్ ప్రతిష్టంభనను పటాపంచలు చేసిందని చెప్పారు. బ్రెగ్జిట్‌పై మరోసారి రెఫరెండం నిర్వహించాలన్న బెదిరింపులకు ఈ ఎన్నికలతో ముగింపు పలికామన్నారు.

**ప్రచారం నిర్వహించను: కార్బిన్**

ప్రతిపక్ష లేబర్ పార్టీ పరాజయం పాలైన నేపథ్యంలో ఆ పార్టీ అధినేత జెరెమి కార్బిన్ వచ్చే ఎన్నికల్లో తాను పార్టీ సారథ్య బాధ్యతలు నిర్వహించబోనని ప్రకటించారు. 'లేబర్ పార్టీకి ఇది అత్యంత విచారకరమైన రాత్రి. భవిష్యత్‌లో జరుగబోయే ఏ సార్వత్రిక ఎన్నికల్లోనూ నేను ప్రచార సారథ్య బాధ్యతలు చేపట్టబోను' అని ఆయన పేర్కొన్నారు. బ్రెగ్జిట్‌పై స్పష్టమైన వైఖరి తీసుకోని నేపథ్యంలోనే పార్టీ పరాజయం పాలైనట్లు కార్బిన్‌పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అలాగే భారత వ్యతిరేక వైఖరి తీసుకోవడం కూడా పార్టీని దెబ్బతీసిందనే అభిప్రాయాలున్నాయి. జమ్ముకశ్మీర్ స్వయం ప్రతిపత్తిని మోదీ సర్కార్ రద్దు చేసిన నేపథ్యంలో ఆ అంశంపై అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకోవాలంటూ లేబర్ పార్టీ ఆ దేశ పార్లమెంట్‌లో అత్యవసర తీర్మానం ప్రవేశపెట్టింది. దీంతో భారత సంతతి ఓటర్లు ఆ పార్టీకి వ్యతిరేకంగా కన్జర్వేటివ్ పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేసినట్లు తెలుస్తున్నది.

**నాలుగేండ్లలో మూడోసారి ఎన్నికలు..**

బ్రిటన్‌లో నాలుగేళ్ల వ్యవధిలో జరిగిన మూడో ఎన్నికలు ఇవి. దాదాపు శతాబ్దం తరువాత డిసెంబర్‌లో జరిగిన ఎన్నికలు. థెరెసా మే నుంచి ప్రధాని బాధ్యతలు స్వీకరించిన బోరిస్.. బ్రెగ్జిట్‌పై దిగువసభలో ఎదురవుతున్న అడ్డంకుల నేపథ్యంలో ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే వచ్చే ఏడాది జనవరి 31లోగా బ్రెగ్జిట్‌ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన ప్రత్యర్థి కార్బిన్ మాత్రం.. బ్రెగ్జిట్‌పై మరోసారి రెఫరెండం నిర్వహిస్తామని పేర్కొన్నారు. కాగా, ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఈయూ అధ్యక్షుడు చార్లెస్ మైఖేల్ స్పందించారు. బ్రెగ్జిట్ తదుపరి దశకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. చర్చలు సవ్యంగా జరుగుతాయని ఆశిస్తున్నామని చెప్పా. బ్రెగ్జిట్ ఒప్పందానికి బ్రిటన్ పార్లమెంట్ తొందరగానే ఆమోదం తెలుపుతుందని భావిస్తున్నామని, అనంతరం తదుపరి దశ చర్చలు జరుగుతాయన్నారు.

**బోరిస్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు**

బ్రిటన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బోరిస్ జాన్సన్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత్-బ్రిటన్ సంబంధాలు బలోపేతం చేసుకునేందుకు బోరిస్‌తో కలసి పనిచేసేందుకు ఎదురు చూస్తున్నట్లు ఆయన ట్వీట్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ.. బ్రెగ్జిట్ తర్వాత.. అమెరికా, బ్రిటన్ మధ్య భారీ ఒప్పందానికి ఈ ఎన్నికలు మార్గం సుగమం చేశాయన్నారు.

## 15 మంది భారత సంతతి ఎంపీల విజయం

**బ్రిటన్** ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 15 మంది భారత సంతతికి చెందిన వాళ్లు విజయం సాధించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి సమాన సంఖ్యలో వీరు గెలుపొందారు. 12 మంది ఎంపీలు మరోసారి గెలుపొందగా, ముగ్గురు మాత్రం కొత్తగా ఎన్నికయ్యారు. గత మంత్రివర్గంలో కీలకమైన హోం మంత్రిగా ఉన్న ప్రీతీపటేల్ సునాయస విజయం సాధించారు. ఈసారి కూడా ఆమెకు కీలక మంత్రిపదవి దక్కే అవకాశం ఉన్నది. ఆమె మంత్రివర్గ సహచరుడు, ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నారాయణమూర్తి అల్లుడైన రిషి సునక్ కూడా విజయం సాధించారు. మాజీ మంత్రి అలోక్ వర్మ, శైలేశ్ వరా, సుయెల్లా బ్రేవర్‌మ్యాన్ కూడా మరోసారి గెలుపొందారు. ఎన్నికల్లో లేబర్‌పార్టీకి ఎదురుగాలి వీచినా భారత సంతతికి చెందిన నవేంద్రు మిశ్రా ఆ పార్టీ తరపున తొలిసారి ఎంపీగా గెలుపొందారు. ప్రీత్‌కౌర్ గిల్, తన్‌మన్‌జీత్ సింగ్ ధేశి, వీరేంద్ర శర్మ, లిసా నాండీ, సీమా మల్హోత్రా, వలేరీ వాజ్ తదితరులు గెలుపొందిన వారిలో ఉన్నారు.



ప్రీతీపటేల్



రిషి సునక్

# ట్రంప్‌కు అభిశంసన గండం

**ఆయనపై నమోదైన అభియోగాలను ఆమోదించిన హౌస్ ప్యానెల్**

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభిశంసనను ఎదుర్కోనున్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, కాంగ్రెస్‌కు ఆటంకం కలిగించారని ఆయనపై నమోదైన రెండు అభియోగాలను ఆమోదిస్తూ హౌస్ జ్యుడిషియరీ కమిటీ కీలక నిర్ణయం తీసుకున్నది. ట్రంప్ అభిశంసనకు సంబంధించి ఓటింగ్ నిర్వహించేందుకు వచ్చేవారం ప్రతినిధుల సభ సమావేశం కానున్నట్లు సమాచారం. ఒకవేళ, ట్రంప్‌ను తొలిగించేందుకు ప్రతినిధుల సభ సభ్యులు ఓటు వేస్తే, అమెరికా చరిత్రలో అభిశంసనకు గురైన మూడో అధ్యక్షుడిగా ట్రంప్ అపఖ్యాతి మూటగట్టుకోనున్నారు. గతంలో ఆండ్రూ జాన్సన్, బిల్ క్లింటన్ అభిశంసనకు గురయ్యారు.



# శబరిమలపై జోక్యం చేసుకోలేం

- మహిళా భక్తులకు రక్షణ కల్పించాలన్న విజ్ఞప్తిని తిరస్కరించిన సుప్రీంకోర్టు
- ఏడుగురు సభ్యుల ధర్మాసనం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడి

**న్యూఢిల్లీ:** శబరిమల అయ్యప్ప దర్శనానికి వెళ్లే మహిళా భక్తులకు రక్షణ కల్పించాలంటూ కేరళ ప్రభుత్వాన్ని ఆదేశించాలన్న విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. అయ్యప్ప దర్శనానికి వెళ్లే మహిళలకు కేరళ ప్రభుత్వం రక్షణ కల్పించడం లేదంటూ, ఇందులో జోక్యం చేసుకోవాలని కోరుతూ ఇద్దరు మహిళా కార్యకర్తలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌ఏ బోబ్డే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఓ పిటిషనర్ తరఫు న్యాయవాది కొలిన్ గొంజాల్వెజ్ వాదనలు వినిపిస్తూ అన్ని వయస్సుల మహిళలు శబరిమల వెళ్లడానికి అనుమతించాలంటూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేరళ ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నదని, మహిళలను అయ్యప్ప దర్శనానికి అనుమతించడం లేదని చెప్పారు. దర్శనానికి వెళ్లే మహిళా భక్తులకు రక్షణ కల్పించేలా కేరళ ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. దీంతో ధర్మాసనం స్పందిస్తూ 'ప్రస్తుతం శబరిమలలో పరిస్థితి చాలా ఉద్వేగభరితంగా ఉన్నది. మనం రోజూ పత్రికల్లో చూస్తూనే ఉన్నాం. ఇలాంటి సమయంలో మేము ఎలాంటి ఆదేశాలు జారీ చేసినా సమస్య మరింత జఠిలంగా మారుతుంది. ఇది మాకు ఇష్టం లేదు. కాబట్టి ప్రస్తుతం ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేం' అని పేర్కొన్నది. తమ తీర్పుపై సమీక్ష కోరుతూ దాఖలైన పిటిషన్లను ఇప్పటికే ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి బదిలీ చేశామని, ఈ ధర్మాసనం త్వరగా ఏర్పాటయ్యేలా చొరవ తీసుకుంటామని తెలిపింది. 'అన్ని వయసుల మహిళలు అయ్యప్పను దర్శించుకోవచ్చంటూ మేము గతంలో తీర్పునిచ్చాం.. నిజమే. కానీ మా తీర్పుపై సమీక్ష కోరుతూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిని ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనానికి బదిలీ చేశాం. కాబట్టి గతంలో మేము ఇచ్చిన తీర్పే అంతిమం కాదు. ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పునిస్తుంది' అని ధర్మాసనం పేర్కొంది. అదేసమయంలో 2018లో తాము ఇచ్చిన తీర్పును ఎవరైనా ఉల్లంఘిస్తే జైలుకు పంపుతామని హెచ్చరించింది.

## నిజాయితీ పరులకు అప్రధాన పోస్టులు

**హర్యానా ఐఏఎస్ అశోక్ ఖేమ్కా ఆవేదన**

**చండీగఢ్, డిసెంబర్ 13:** హర్యానాలోని సీనియర్ ఐఏఎస్ అధికారి అశోక్ ఖేమ్కా, శుక్రవారం ఆ రాష్ట్ర సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్‌కు లేఖ రాశారు. పరిపాలన తీరుపై విమర్శలు ఎక్కుబెట్టారు. దాదాపు 30 ఏండ్ల తన కెరీర్‌లో 53వ సారి తనను బదిలీ చేయడంపై ఆయన కలత చెందారు. ఈ నేపథ్యంలోనే ఖట్టర్‌కు లేఖ రాసిన ఖేమ్కా.. విధేయులైన అధికారులు ఎదిగిపోతుంటే, నిజాయితీ పరులను అప్రాధాన్య రంగాలకు పంపిస్తున్నారని పేర్కొన్నారు. గత నెలలో ఆయనను శాస్త్రసాంకేతిక వ్యవహారాలశాఖ నుంచి పురావస్తు శాఖకు బదిలీ చేస్తూ హర్యానా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో 1991 బ్యాచ్ హర్యానా కేడర్ సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన ఖేమ్కా.. ప్రధాని నరేంద్రమోదీతో సమావేశమయ్యేందుకు అనుమతివ్వాలని ఖట్టర్‌ను కోరారు.




జమ్ముకశ్మీర్‌లోని త్రికూట పర్వతంపై ఉన్న ప్రసిద్ధ వైష్ణోదేవి ఆలయం వద్ద ఈ సీజన్‌లో తొలిసారిగా శుక్రవారం మంచు కురిసింది. దీంతో అక్కడి ప్రకృతి రమణీయ దృశ్యాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

# ఇద్దరు మైనర్ బాలికలపై లైంగికదాడి

**ఒకరు మృతి.. మరొకరి పరిస్థితి విషమం.. జార్ఖండ్‌లో దారుణం**

**ఛత్రా, డిసెంబర్ 13:** జార్ఖండ్‌లోని ఛత్రా జిల్లా పరిధిలో ఇద్దరు మైనర్ బాలికలపై లైంగిక దాడి జరిగింది. వారిని నిందితులు తీవ్రంగా కొట్టడంతో ఒకరు మరణించగా, మరొకరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ఈ కేసులో ఒకరిని అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. బుధవారం పిప్పర్‌వార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిరిగడ అడవిలోకి వంట చెరుకు కోసం పదేండ్ల వయస్సు గల ఇద్దరు బాలికలు, ఎనిమిదేండ్ల వయస్సు గల ఒక బాలుడు వెళ్లారు. కానీ మధ్యాహ్నం దాటినా ఈ ముగ్గురు రాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చి, అడవిలో గాలించారు. బాలుడు తీవ్ర గాయాలతో పడి ఉండటంతో చికిత్స కోసం రాంచీలోని రాజేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)కు తరలించారు. నిందితులు తమ ముగ్గురిని తీవ్రంగా కొట్టి బాలికలిద్దరినీ అడవి లోపలికి తీసుకెళ్లారని ఆ బాలుడు పోలీసులకు చెప్పాడు. తదుపరి గురువారం అడవిలో పోలీసులు గాలించగా ఇద్దరు బాలికల ఆచూకీ తెలిసింది. వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, ఒక బాలిక మరణించిందని వైద్యులు చెప్పారు. మరో బాలికను చికిత్స కోసం రాంచీలోని రిమ్స్‌కు తరలించామని పోలీసులు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కొందరు అనుమానితులను ప్రశ్నిస్తున్నారు.

# రాహుల్ వ్యాఖ్యలపై రచ్చ

- 'రేప్ ఇన్ ఇండియా' కామెంట్‌పై లోక్‌సభలో బీజేపీ ఎంపీల నిరసన
- ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ప్రధాని మోదీనే క్షమాపణ చెప్పాలన్న రాహుల్
- యూపీఏ హయాంలో ఢిల్లీని 'లైంగిక దాడుల రాజధాని'గా పేర్కొన్నారని విమర్శ
- ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంట్ ఉభయ సభలు శుక్రవారం దద్దరిల్లాయి. రాహుల్ గురువారం జార్ఖండ్‌లో మాట్లాడుతూ 'మేకిన్ ఇండియా' చేస్తానని మోదీ వాగ్దానం చేశారు. కానీ దేశంలో ఎక్కడ చూసినా 'రేప్ ఇన్ ఇండియా' కనిపిస్తున్నది' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై శుక్రవారం పార్లమెంట్ బయట, లోపల నిరసనలు హోరెత్తాయి. లోక్‌సభ ప్రారంభం కాగానే బీజేపీ సభ్యులు నిరసన తెలిపారు. తొలుత 2001లో పార్లమెంట్‌పై జరిగిన దాడిలో అమరులైన వారికి సభ్యులు నివాళి అర్పించారు. అనంతరం రాహుల్ వ్యాఖ్యలపై పలువురు బీజేపీ మహిళా ఎంపీలు వాయిదా తీర్మానాలు ఇచ్చారని, వారికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని పార్లమెంట్ వ్యవహారాల సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ స్పీకర్‌ను కోరారు.

**రాహుల్ క్షమాపణ చెప్పాలి: స్మృతి ఇరానీ**

దేశంలోని ప్రతి మహిళను, పురుషుడ్ని రాహుల్ అవమానించారని కేంద్రం మంత్రి స్మృతి ఇరానీ మండిపడ్డారు. రాహుల్ వ్యాఖ్యలు లైంగికదాడులను ప్రోత్సహించేలా ఉన్నాయన్నారు. ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లైంగిక దాడుల అంశాన్ని ఎన్నికల ప్రచారంలో వినియోగించినందున ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలంటూ ఈసీకి స్మృతి ఇరానీ ఫిర్యాదు చేశారు.

**సభలో ఉండే అర్హత లేదు: రాజ్‌నాథ్**

ప్రతిష్ఠాత్మకమైన 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని రాహుల్‌గాంధీ లైంగికదాడులతో పోల్చడం బాధాకరమని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే సభ్యులకు సభలో ఉండే నైతిక హక్కు లేదన్నారు. దేశానికి రాహుల్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విదేశీ తల్లి బిడ్డలు ఎప్పటికీ దేశభక్తులు కాలేరని చాణక్యుడు చెప్పారంటూ బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వాల్ వ్యాఖ్యానించారు. డీఎంకే ఎంపీ కనిమొళి మాట్లాడుతూ రాహు ల్ ఆ వ్యాఖ్యలను ప్రచారంలో చేశారేతప్ప పార్లమెంట్‌లో చేయలేదన్నారు. చివరకు లోక్‌సభను స్పీకర్ నిరవధికంగా వాయిదా వేశారు.

**ముగిసిన రాజ్యసభ 250వ సమావేశాలు**

చారిత్రక రాజ్యసభ 250వ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. సభ జరిగిన తీరుపై చైర్మన్ వెంకయ్య సంతృప్తి వ్యక్తంచేశారు. రాజ్యసభలోనూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ సభ్యులు క్షమాపణ కోరారు.

**మోదీనే చెప్పాలి: రాహుల్**

తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పబోనని రాహుల్ గాంధీ తెలిపారు. పార్లమెంట్ బయట మీడియాతో మాట్లాడుతూ.. యూపీఏ హయాంలో ఢిల్లీని 'లైంగికదాడుల రాజధాని' అని మోదీ పేర్కొన్నారని, దీనికి సంబంధించిన వీడియో క్లిప్ తనవద్ద ఉన్నదన్నారు. దీన్ని ట్విట్టర్‌లో పోస్టు చేస్తానని చెప్పారు. దీనిపై మోదీనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'మోదీ, అమిత్ షా దేశంలో హింసను ప్రేరేపించారు. మహిళలపై దాడులు జరుగుతున్నాయి. నా వ్యాఖ్యల ద్వారా వీటిని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈశాన్య భారతాన్ని అగ్నిగుండంగా మార్చినందుకు, దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసినందుకు మోదీనే క్షమాపణలు చెప్పాలి' అని రాహుల్ డిమాండ్ చేశారు.



రాహుల్ వ్యాఖ్యలపై లోక్‌సభలో నిరసన తెలుపుతున్న బీజేపీ మహిళా ఎంపీలు

# క్యాబ్‌పై జగడం!



పోలీసులపై రాళ్లు రువ్వుతున్న ఢిల్లీలోని జామియా యూనివర్సిటీ విద్యార్థులు

మొదటిపేజీ తరువాయి...

కలిసి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, రాష్ట్రంలో వెంటనే క్యాబ్‌ను అమలు చేయాలని బీజేపీ ఎమ్మెల్యే అశీశ్ షెలార్ సీఎం ఉద్ధవ్ ఠాక్రేకు లేఖ రాశారు. అయితే మూడు పార్టీల నేతలను సంప్రదించిన తర్వాతే సీఎం నిర్ణయం తీసుకుంటారని హోంమంత్రి, శివసేన ఎమ్మెల్యే ఏక్‌నాథ్ షిండే తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలుచోట్ల నిరసన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ.. ఈ చట్టాన్ని అమలుచేయాల్సిందేనంటూ రాష్ట్రాలపై బీజేపీ ఒత్తిడి చేయలేదన్నారు. అసోం ప్రజలకు సంఘీభావం ప్రకటించారు. బీజేపీ ప్రభుత్వం ప్రజలను రెచ్చగొట్టి శాంతి భద్రతల సమస్యను సృష్టిస్తున్నదని మండిపడ్డారు. క్యాబ్‌కు వ్యతిరేకంగా ఈ నెల 16న మరో మూడు ర్యాలీలు నిర్వహించనున్నట్టు చెప్పారు. దీంతోపాటు మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో నిర్వహించనున్న సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు ప్రకటించారు. దేశంలో నెలకొన్న సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని మధ్యప్రదేశ్ సీఎం కమల్‌నాథ్ ఆరోపించారు. మరోవైపు కేరళలో ఈ నెల 16న నిర్వహించనున్న ర్యాలీలో పాల్గొననున్నట్టు ప్రతిపక్ష ఎల్డీఎఫ్ కూటమి ప్రకటించింది. కాంగ్రెస్ శనివారం 'భారత్ బచావో' పేరుతో దేశవ్యాప్తంగా నిరసన చేపట్టనున్నది.

**అమలు చేయాల్సిందే**

కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలు తప్పనిసరిగా అమలుచేయాల్సిందేనని, తిరస్కరించే అధికారం వాటికి లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని ఏడో షెడ్యూల్‌లోని కేంద్ర జాబితాలో చేర్చిందని కేంద్ర హోంశాఖకు చెందిన ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఏడో షెడ్యూల్‌లోని కేంద్ర జాబితాలో రక్షణ, రైల్వే, విదేశీ వ్యవహారాలు, పౌరసత్వం వంటి మొత్తం 97 అంశాలు ఉన్నాయి.

**సుప్రీంకోర్టుకు పిటిషన్ల వెల్లువ**

పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్, తృణమూల్ ఎంపీ మహువా మొయిత్రా శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరితోపాటు ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్ (ఆసు), పీస్ పార్టీ, రిహాయ్ మంచ్, సిటిజన్స్ అగెనెస్ట్ హేట్ స్వచ్ఛంద సంస్థలు, న్యాయవాది ఎంఎల్ శర్మ, పలువురు లా స్టూడెంట్స్ సైతం పిటిషన్లు దాఖలు చేశారు. ఈ చట్టం ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నదని జైరాం రమేశ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలపై దారుణమైన దాడిగా అభివర్ణించారు. క్యాబ్ చట్టం భారతీయ సంస్కృతిని, 'భిన్నత్వంలో ఏకత్వం' విధానాన్ని ధ్వంసం చేస్తున్నదని మహువా మొయిత్రా తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం క్యాబ్ చట్టం ద్వారా వివక్ష ప్రదర్శిస్తున్నదని రిహాయ్ మంచ్, సిటిజన్స్ అగెనెస్ట్ హేట్ సంస్థలు పేర్కొన్నాయి.

**ఈశాన్యం.. ధిక్కార స్వరం**

ఈశాన్య రాష్ట్రాల్లో భారీగా భద్రతా బలగాలను మోహరించినా, కర్ఫ్యూ విధించినా ప్రజలు వెనక్కి తగ్గడం లేదు. అసోంలోని గువాహటిలో విధించిన నిరవధిక కర్ఫ్యూను ప్రజలు ధిక్కరించారు. ఆసుతోపాటు వివిధ సంఘాల ఆధ్వర్యంలో వేలాది మంది రోడ్ల మీదికి వచ్చి శాంతియుతంగా నిరసనలు తెలిపారు. నిరాహారదీక్షల్లో పాల్గొన్నారు. దీంతో రెండు రోజులుగా హింసతో అట్టుడికిన గువాహటి శుక్రవారం ప్రశాంతంగా కనిపించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం ఎనిమిది కంపెనీల అదనపు బలగాలను మోహరించినట్టు అధికారులు తెలిపారు. చట్టాన్ని ఉపసంహరించుకోవాలని తీవ్రవాద సంస్థ ఉల్ఫా డిమాండ్ చేసింది. కర్ఫ్యూ పేరుతో ప్రజలను, విద్యార్థులను వేధిస్తే దాడులు తప్పవని అసోం ప్రభుత్వాన్ని హెచ్చరించింది. మరోవైపు శుక్రవారం మధ్యాహ్నం అధికారులు కాసేపు కర్ఫ్యూను సడలించడంతో ప్రజలు నిత్యావసరాల కోసం దుకాణాలు, మార్కెట్లలో బారులు తీరారు. మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లో శుక్రవారం నిరసనలు కొనసాగాయి. రాజ్‌భవన్ వద్ద నిరసనకారులు భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. పలు ప్రాంతాల్లో వాహనాలకు నిప్పు పెట్టారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో పలుచోట్ల విద్యార్థులు పరీక్షలను బహిష్కరించారు.

**దద్దరిల్లిన ఢిల్లీ, బెంగాల్**

క్యాబ్‌కు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో జమియత్ ఉలేమా ఏ హింద్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. విద్యార్థుల నిరసనలతో ఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ రణరంగంగా మారింది. పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు జరిగాయి. కోల్‌కతా, అరాబ్‌భాగ్, మిడ్నాపూర్, దక్షిణ 24 పరగణాలు తదితర ప్రాంతాల్లో శాంతియుతంగా నిరసన జరుగగా, హౌరా, ముర్షీదాబాద్‌లో అల్లరి మూకలు రెచ్చిపోయాయి. ముర్షీదాబాద్‌లో బెల్డండా రైల్వేస్టేషన్‌ను ధ్వంసం చేయడంతోపాటు పలు వాహనాలకు నిప్పు పెట్టారు. ఓ అంబులెన్స్‌పైనా రాళ్లు రువ్వారు. హౌరాలో నడుస్తున్న రైళ్లపై రాళ్లు రువ్వారు. ఉత్తరప్రదేశ్‌లోనూ నిరసనలు మిన్నంటాయి. అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ విద్యార్థులు భారీ ఎత్తున నిరసనలు తెలిపారు. తెలంగాణ, బీహార్, గోవా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లోనూ నిరసనలు కొనసాగాయి.

**'జామియా' వర్సిటీ రణరంగం**

క్యాబ్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలోని జామియా మిల్లియా ఇస్లామియా యూనివర్సిటీలో విద్యార్థులు నిర్వహించిన ఆందోళన హింసాత్మకంగా మారింది. శుక్రవారం దాదాపు వెయ్యిమంది విద్యార్థులు 'చలో పార్లమెంట్' చేపట్టగా, వర్సిటీ గేట్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో విద్యార్థులు బారికేడ్లను దాటుకొని ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. భద్రతాసిబ్బందిపై రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు లాఠీ చార్జ్ చేశారు. టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘర్షణలో వందమందికిపైగా విద్యార్థులు గాయపడ్డారని వర్సిటీ సిబ్బంది తెలిపారు. 42 మంది విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. 12 మంది పోలీసులు గాయపడ్డారని, వారిలో ఇద్దరు ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారని అధికారులు చెప్పారు. ఆందోళనల నేపథ్యంలో పలు మెట్రోస్టేషన్లను దాదాపు గంటసేపు మూసివేశారు.

## షింజో అబే పర్యటన వాయిదా

పౌరసత్వ సవరణ చట్టంపై ఈశాన్య రాష్ట్రాల్లో నిరసనలు హోరెత్తుతుండటంతో జపాన్ ప్రధాని షింజో అబే తన భారత పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఏటా జరిగే భారత్-జపాన్ ద్వైపాక్షిక సదస్సు ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు గువాహటిలో నిర్వహించాల్సి ఉన్నది. అయితే ప్రస్తుతం గువాహటి ఆందోళనలు, హింసాత్మక ఘటనలతో అట్టుడుకుతున్న నేపథ్యంలో జపాన్ ప్రధాని షింజో అబే తన పర్యటనను వాయిదా వేసుకున్నారని సమాచారం. మరోవైపు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈశాన్య రాష్ట్రాల పర్యటన సైతం రద్దయింది. ఆయన ఆది, సోమవారాల్లో మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లోని నార్త్‌ఈస్ట్ పోలీస్ అకాడమీ పాసింగ్ పరేడ్‌లో ఆ తర్వాత అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో నిర్వహించే సంప్రదాయ పండుగలో పాల్గొనాల్సి ఉన్నది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఆయన తన పర్యటనను వాయిదా వేసుకున్నారు.



పుదుచ్చేరి మంత్రి మల్లాడి కృష్ణారావును సన్మానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యేలు లింగయ్య, భూపాల్‌రెడ్డి, భాస్కర్‌రావు, రవీంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

## మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసిన పుదుచ్చేరి మంత్రి మల్లాడి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డిని పుదుచ్చేరి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చిన కృష్ణారావు బంజారాహిల్స్‌లోని మంత్రి జగదీశ్‌రెడ్డి ఇంటికి వెళ్లి కలిశారు. ఈ భేటీలో రెండురాష్ర్టాల్లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా కృష్ణారావుకు శాలువా కప్పి, జ్ఞాపిక అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, ఎన్ భాస్కర్‌రావు, రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆధునిక ఆవిష్కర్తలకు టీ వర్క్స్ సేవలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఆధునిక ఆవిష్కర్తలకు సరికొత్త సేవలందించేందుకు 'టీ వర్క్స్' నడుంబిగించింది. ఇందుకోసం శుక్రవారం ప్రత్యేకంగా ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెల్‌ను ఆవిష్కరించింది. దీనిద్వారా నామమాత్రపు రుసుముకే ఆవిష్కరణలకు సంబంధించిన మేధోసంపత్తి హక్కులకోసం దరఖాస్తు చేసుకోవచ్చు. పేటెంట్ రిజిస్ట్రేషన్లు, కాపీరైట్లు, ట్రేడ్‌మార్కులు, పారిశ్రామిక డిజైన్ల కోసం స్టార్టప్‌లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు (ఎస్‌ఎంఈ), గ్రామీణ ఆవిష్కర్తలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు. ఈ సందర్భంగా టీ వర్క్స్ సీఈవో సుజయ్ కారంపూరి మాట్లాడుతూ.. స్టార్టప్‌లు, వ్యక్తిగత ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణ మేధోసంపత్తి హక్కుల్ని పొందడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని, ఈ ఇబ్బందిని అధిగమించడానికి తాము ఈ కొత్త సెల్‌ను ఏర్పాటుచేశామని తెలిపారు.



ఇటీవల జర్మనీ-నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా పరిశీలించిన అంశాలపై తయారుచేసిన నివేదికను ఆవిష్కరిస్తున్న వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్, వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి, ఉద్యాన శాఖ కమిషనర్ వెంకట్రాంరెడ్డి, విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కేశవులు, ఇండో- జర్మన్ ప్రతినిధులు ఉన్నారు.



# ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

- కార్పొరేట్‌కు దీటుగా సర్కారు దవాఖానలు
- వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్
- ఎర్రగడ్డ చెస్ట్ దవాఖానలో ఆర్‌ఐసీయూ ప్రారంభం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిచ్చే కార్యక్రమాలను అమలుచేస్తున్నామని వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు. ఎర్రగడ్డ చెస్ట్ దవాఖానలో నిర్వహించిన పల్మనాలజిస్టుల (ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధి నిపుణులు) సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు చెస్ట్ దవాఖానలో ఆర్‌ఐసీయూను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, నన్నపునేని నరేందర్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ బాబాఫసియొద్దీన్, టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి, డీఎంఈ, టీవీవీపీ కమిషనర్ కే రమేశ్‌రెడ్డి, ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ జీ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఈటల మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం వైద్యసేవలు, మందులు అందించడమే కాకుండా వ్యక్తుల ఆరోగ్యపరిరక్షణకు ఎంతోప్రాధాన్యం ఇస్తున్నదని చెప్పారు. ఇందులో భాగంగానే మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధజలం అందించి ఆరోగ్యంగా జీవనం సాగించేలా దృష్టి సారించామన్నారు. హైదరాబాద్‌లో సరఫరాచేస్తున్న విధంగానే గిరిజన తండాలు, చెంచుపెంటల్లోనూ స్వచ్ఛనీరు అందిస్తున్నామని తెలిపారు. గ్లోబల్ వార్మింగ్‌పై చర్చ జరుగుతున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని అమలుచేస్తున్నదని పేర్కొన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను అభివృద్ధిపరచి వాతావరణ సమతుల్యానికి కృషిచేస్తున్నామని వివరించారు. హైదరాబాద్‌లో అద్భుతమైన వైద్యసేవలు అందించే దవాఖానలున్నాయని, నిజాం కాలంనుంచే ఉస్మానియా ఆర్థోపెడిక్ దవాఖాన, నిమ్స్, చెస్ట్ దవాఖాన వంటివి సేవలందిస్తున్నట్టు చెప్పారు. గ్లోబలైజేషన్ కారణంగా ఆఫ్రికాలో ఉండే రోగాలు ఇక్కడికి.. ఇక్కడ ఉండేవి ఆఫ్రికాలో వస్తున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని వైద్యనిపుణులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. భవిష్యత్‌లో చెస్ట్ దవాఖానలో మరిన్ని మెరుగైన వైద్యసేవలు అందిస్తామని, ఐసోలేటెడ్, ఐసీయూ వార్డులను విస్తరిస్తామని చెప్పారు. వైద్యరంగంలో తెలంగాణ మెరుగైన సేవలను అందిస్తూ మిగిలిన రాష్ర్టాలను తలదన్నేలా ఉచితంగా వైద్యం అందిస్తున్నదని తెలిపారు. బస్తీ దవాఖానల్లో తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్లు, గంటలోనే వ్యాధి నిర్ధారణకు అన్ని జిల్లాల్లో పాథలాజికల్ ల్యాబ్స్ ప్రారంభించనున్నట్టు వెల్లడించారు.



ఎర్రగడ్డ చెస్ట్ దవాఖానలో యంత్రాలను పరిశీలిస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్. చిత్రంలో ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, నన్నపునేని నరేందర్, టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి, డిప్యూటీ మేయర్ బాబా ఫసియొద్దీన్ తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్‌రహితంగా మేడారం

జాతర ఏర్పాట్లపై సమీక్షలో మంత్రి సత్యవతి రాథోడ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మేడారం జాతరను ప్లాస్టిక్‌రహితంగా నిర్వహిద్దామని మంత్రి సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. గిరిజన సంక్షేమశాఖ బడ్జెట్, మేడారం జాతర నిర్వహణపై మహిళా, శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సంక్షేమభవన్‌లోని కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమశాఖలోని విభాగాల ఉద్యోగుల వివరాలతోపాటు వచ్చే ఏడాదిలోపు పదవీవిరమణ పొందేవారి జాబితాను సిద్ధంచేయాలని సూచించారు. బడ్జెట్‌లో చేసే ఖర్చు ఏదైనా అర్హులకు మాత్రమే చెందేలా చూడాలని, అనర్హులు లబ్ధిపొందితే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశం మేరకు శాఖ బడ్జెట్, మేడారం జాతర ఏర్పాట్లపై సమీక్ష జరుపుతున్నట్టు మంత్రి చెప్పారు. మేడారం జాతరను ప్లాస్టిక్‌రహితంగా జరుపాలని, ఆహ్వానపత్రాలు, జ్ఞాపికలు కూడా ప్లాస్టిక్‌రహితంగానే ఉండాలన్నారు. సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి బెన్‌హర్ మహేశ్‌దత్ ఎక్కా, కమిషనర్ క్రిస్టినాఝడ్ చోంగ్తూ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## స్కూల్ కాంప్లెక్స్ బలోపేతానికి కృషి

- విద్యార్థుల హాజరుశాతం పెంపునకు చర్యలు
- హెచ్‌ఎంలకు బాధ్యతలు అప్పగించిన విద్యాశాఖ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సముదాయాలను (స్కూల్ కాం ప్లెక్స్) బలోపేతం చేయాలని ప్రభు త్వం నిర్ణయం తీసుకున్నది. ఇం దుకు సంబంధించిన బాధ్యతలను ప్రధానోపాధ్యాయులకు అప్పగించారు. ఈ మేరకు శుక్రవారం విద్యాశాఖ కార్యదర్శి బీ జనార్దన్‌రెడ్డి ఆదేశాలు జారీచేశారు. స్కూల్ కాంప్లెక్స్ బలోపేతం చేసేందుకు ప్రధానోపాధ్యాయులు పాటించాల్సిన విధులను ఆదేశాల్లో పేర్కొన్నారు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాధారణ సెలవులు, ప్రత్యేక సాధారణ సెలవులు మంజూరుచేస్తారు. ఉపాధ్యాయులకు నెలవారీ వేతనాలు చెల్లించడానికి డ్రాయింగ్ అండ్ డిస్బర్స్‌మెం ట్ ఆఫీసర్స్ బాధ్యతలను హెచ్‌ఎంలే నిర్వర్తిస్తారు. విద్యార్థుల హాజరుశాతం పెంచడం, పాఠశాలల పర్యవేక్షణ, స్వచ్ఛ పాఠశాలలు రూపొందించడం, పది రాజీలేని సూత్రాలను అమలుపరుచడం, యూనిఫారాలు, పాఠ్యపుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలలో పాల్గొంటారు. విద్యార్థుల నమోదు పెంచడం, డ్రాపౌట్ల రేటు తగ్గించడంలో తగిన చర్యలు తీసుకుంటారు.

## పసుపు బోర్డు పాత వ్యవస్థ

- బోర్డు అంబాసిడర్ కారు.. టైస్, క్లస్టర్స్ హోండా లాంటివి
- అమలవుతున్న నూతన విధానమే మేలు
- నిజామాబాద్ ఎంపీ అర్వింద్

**నిజామాబాద్, నమస్తే తెలంగాణ ప్రతినిధి:** గెలిచిన తర్వాత ఐదురోజుల్లోనే నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటుచేయిస్తా.. లేకుంటే పదవికి రాజీనామా చేస్తా అని లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో బాండ్ పేపర్‌పై రాసిన ఎంపీ ధర్మపురి అర్వింద్ ఇప్పుడు మరో కొత్త పల్లవి అందుకున్నారు. పంటలకు బోర్డు అన్నది చాలా పాత వ్యవస్థ అని, 1987లో స్పైస్ బోర్డు ఏర్పడిందన్నారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇది దాదాపు 40ఏండ్ల కింద మొదలుపెట్టిన ప్రక్రియ అని, పంట ఉత్పత్తి, నాణ్యతలపై కనీస అవగాహన లేకుండా ఈ బోర్డులు ఏం మార్కెటింగ్ చేస్తాయన్నారు. వివిధశాఖలతో సమన్వయం కొరవడి ఫెయిల్ అవుతున్నాయని పేర్కొన్నారు. స్పైస్‌బోర్డు, టీ, కాఫీ పంటలు కూడా ఆయా బోర్డుల కింద ఉండగా అభివృద్ధికి నోచుకోవడం లేదని, కొన్నేండ్లుగా కేంద్రం తర్జనభర్జనలు చేసి నూతన పథకాలను ప్రారంభించడమే ఉదాహరణ అన్నారు. టైస్, క్లస్టర్స్ లాంటి నూతన విధానాలు రూ పొందించి పెద్ద ఎత్తున నిధులు, సబ్సిడీలు అందజేస్తున్నదని చెప్పారు. ఈ వ్యవస్థలు అన్ని శాఖలను సమన్వయపరుచుకుంటూ పనిచేస్తాయని, బోర్డులకు ఉన్న బాధ్యలతోపాటు అదనపు బాధ్యతలతో ఇవి ఏర్పడ్డాయన్నారు. సింపుల్‌గా చెప్పాలంటే బోర్డు అంబాసిడర్ కారు లాంటిదని, టైస్, క్లస్టర్స్ హోండా లాంటివని వివరించారు. కొన్నేండ్లలో బోర్డులు కనుమరుగైపోయినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. విదేశాల నుంచి 30 వేల టన్నుల పసుపును దిగుమతి చేసుకుంటున్నామని మంత్రులు అమిత్ షా, పీయూష్ గోయల్ దృష్టికి తాను తీసుకెళ్తే.. వారు వెంటనే అధికారులతో మాట్లాడి దిగుమతులను నిలిపివేయాలని ఆదేశాలు జారీచేశారని సమాచారం అందిందన్నారు.

## వైరస్‌ల గుర్తింపునకు పరిశోధన కేంద్రం

ఎన్సీడీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు: ఈటల



శుక్రవారం మంత్రి ఈటలతో సమావేశమైన కేంద్ర ఎన్సీడీసీ బృందం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ దేశాలు, ప్రాంతాల నుంచి వైరస్ వ్యాపిస్తున్నదని, ఈ తరుణంలో అన్నిరకాల వైరస్‌లను గుర్తించేందుకు జాతీయ అంటువ్యాధుల నియంత్రణ సంస్థ (ఎన్సీడీసీ) ఆధ్వర్యంలో ల్యాబ్, పరిశోధనా కేంద్రం ఏర్పాటుచేయనున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక అధికారుల బృందంతో శుక్రవారం కోఠిలోని వైద్య, ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ కమిషనర్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ సలహాదారు కేఎల్ రమేశ్, కేంద్ర వైద్య, ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖ సీనియర్ రీజినల్ డైరెక్టర్ అనూరాధ, ఎన్సీడీసీ ప్రతినిధులు మధుమిత, జయకరణ్, ప్రజారోగ్యశాఖ సంచాలకుడు జీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఈటల మాట్లాడుతూ.. ఎన్సీడీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటుచేయనున్న ల్యాబ్, పరిశోధన కేంద్రంలో విస్తరిస్తున్న వైరస్‌లన్నింటినీ గుర్తించి, పరిశోధిస్తారని, వారంరోజుల్లో ల్యాబ్ ఏర్పాటుకు సంబంధించిన పనులు ప్రారంభించనున్నట్టు తెలిపారు. కొత్తగా వచ్చే వైరస్‌లను గుర్తించేందుకు ప్రస్తుతం పుణె, ఢిల్లీ ల్యాబ్‌లకు పంపాల్సి వస్తున్నదని, ఈ పరిశోధన కేంద్ర ఏర్పాటుతో ఆ అవసరం ఉండదన్నారు. ఎన్సీడీసీ ల్యాబ్, పరిశోధన కేంద్రం ఏర్పాటుకు అవసరమైన మానవ వనరులు, మౌలిక సదుపాయాలకు కేంద్రం సాయంచేస్తుందని చెప్పారు. ప్రస్తుతం కోఠిలోని వైద్యారోగ్య, కుటుంబసంక్షేమశాఖ కార్యాలయం ప్రాంగణంలోని ఒక భవనంలో తాత్కాలికంగా ఈ ల్యాబ్ సేవలు ప్రారంభిస్తామని వెల్లడించారు.

## అక్బరుద్దీన్‌కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన అంశంపై వివరణ ఇవ్వాలని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీకి, సీబీసీఐడీ పోలీసులకు హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీచేసింది. విద్వేషపూరిత ప్రసంగాలు చేసిన కేసులో బెయిల్‌పై ఉన్న అక్బరుద్దీన్.. మళ్లీ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో బెయిల్ రద్దు చేయాలంటూ న్యాయవాది కరుణసాగర్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు అక్బరుద్దీన్ ఒవైసీ, సీబీసీఐడీకి నోటీసులు జారీచేసింది.



ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరుతూ ఢిల్లీలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, యువసేన అధ్యక్షుడు పొట్టపెంజర రమేశ్, ఎమ్మెస్సెఫ్ అధ్యక్షుడు కొల్లూరి వెంకట్ తదితరులు

## పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు పెట్టాలి

- ఢిల్లీలో టీఎస్ ఎమ్మార్పీఎస్ అర్ధనగ్న ప్రదర్శన
- బీజేపీ మాట తప్పిందన్న అధ్యక్షుడు వంగపల్లి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఏండ్ల తరబడి దళితులు కోరుతున్న ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ టీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఢిల్లీలో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. గురు, శుక్రవారాల్లో టీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 'చలో ఢిల్లీ- మాదిగల లొల్లి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ.. మాదిగల న్యాయమైన ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌ను అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే చేస్తామన్న బీజేపీ.. హామీని మరిచిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని అన్ని పార్టీలు మాటలు చెప్తున్నాయని, పార్లమెంట్‌లో మాత్రం ఆయా పార్టీలు గొంతు విప్పడం లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసి సీఎం కేసీఆర్ కేంద్రానికి పంపారని గుర్తుచేశారు. అయినప్పటికీ కేంద్రం ఈ అంశంపై దృష్టి పెట్టడం లేదని, ఇకనుంచి మాదిగల పోరాటం రాష్ట్రంలోని బీజేపీపైనే ఉంటుందన్నారు. జాతీయ నాయకుడు మేడి పాపన్న మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, యువసేన అధ్యక్షుడు పొట్టపెంజర రమేశ్, ఎమ్మెస్సెఫ్ అధ్యక్షుడు కొల్లూరి వెంకట్, కొంగరి శంకర్, సీనియర్ నాయకులు మల్లపోగు శ్రీనివాస్, చింతబాబు, కొక్కెర భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆగ్రహం

ఆదేశాల అమలు నిర్లక్ష్యంపై

అధికారులను జైలుకు పంపితే తెలిసి వస్తుందని వ్యాఖ్య

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తమ ఆదేశాలను అమలుచేయడంలో అధికారులు అలసత్వం వహించడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. అధికారులను జైలుకు పంపితేనే తెలిసి వస్తుందని చీఫ్ జస్టిస్ ఆర్‌ఎస్ చౌహాన్, జస్టిస్ అభిషేక్‌రెడ్డి నేతృత్వంలోని బెంచ్ వ్యాఖ్యానించింది. ఒక ధిక్కరణ పిటిషన్‌పై అప్పీల్ ఆలస్యంగా వేయడంపై శుక్రవారం హైకోర్టు స్పందించింది. 'కోర్టు ఆదేశాలను ఎలా అమలుచేయాలో ప్రభుత్వ అధికారులకు మీరు నేర్పిస్తారా? లేక మేమే నేర్పించాలా?' అని అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్‌ను ప్రశ్నించింది. రెండువేల ధిక్కరణ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేసిన ధర్మాసనం..'రాష్ట్ర లిటిగేషన్ పాలసీ' రూపొందించాలని సూచించింది.

### ధిక్కరణ కేసులో హైకోర్టుకు కలెక్టర్

ఓ ధిక్కరణ కేసులో సిద్దిపేట జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి శుక్రవారం హైకోర్టుకు హాజరయ్యారు. సిరిసిల్ల కలెక్టర్‌గా ఉన్నప్పుడు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలుచేయకపోవడంపై ధిక్కరణ వ్యాజ్యం దాఖలైంది.

# పౌల్ట్రీరంగం అభివృద్ధే లక్ష్యం

- ఔత్సాహికులకు పెరటికోళ్లను అందజేయండి
- మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రి తలసాని




శుక్రవారం ఎంసీఆర్‌హెచ్చార్డీలో పౌల్ట్రీ అభివృద్ధిపై చర్చిస్తున్న మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఈటల రాజేందర్, వీ శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పౌల్ట్రీరంగాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. పెరటికోళ్ల పెంపకంపై ఆసక్తి చూపే ప్రతి ఒక్కరికి పెరటికోళ్ల యూనిట్లను అందించాలన్నారు. పౌల్ట్రీరంగ అభివృద్ధిపై మంత్రి తలసాని అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం రెండో సమావేశం శుక్రవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్చార్డీ) లో జరిగింది. మంత్రివర్గఉపసంఘం సభ్యులు ఈటల రాజేందర్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. పౌల్ట్రీరంగ ప్రతినిధులు, పెరటికోళ్ల పెంపకందారులను ఆహ్వానించి వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. లక్షల మంది ఆధారపడి ఉన్న పౌల్ట్రీరంగాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లాలని సీఎం కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారని, అందులో భాగంగానే మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పౌల్ట్రీరంగ అభివృద్ధి, ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ మూడవస్థానంలో ఉన్నదని మంత్రి చెప్పారు. రానున్న రోజుల్లో పౌల్ట్రీరంగానికి మరింత లబ్ధి చేకూర్చేలా ఉత్తమ పాలసీని రూపొందించి సీఎం కేసీఆర్‌కు అందజేస్తామన్నారు. విద్యుత్ సబ్సిడీ కోసం ఏటా రూ.20 కోట్లు ప్రభుత్వం ఇస్తున్నదని, మెరుగైన టారిఫ్ కోసం ఈ నెల 30న జరిగే సమావేశానికి విద్యుత్ అధికారులను ఆహ్వానించి చర్చిస్తామని చెప్పారు. రాష్ట్రంలో కోళ్ల పెంపకందారులు, దాణా ఉత్పత్తిదారులు ఎంత మంది ఉన్నారనే సమాచారం సేకరించాలని, అలాగే రాష్ట్రంలో కోళ్ల పరిశ్రమకు మక్కజొన్న ఎంతమేర అవసరం ఉంటుందో గుర్తించాలని అధికారులను ఆదేశించినట్టు మంత్రి వెల్లడించారు.

### ప్రభుత్వం కృషికి కృతజ్ఞతలు

కోళ్ల వ్యాధుల నిర్ధారణకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో అధునాతన ల్యాబొరేటరీని ఏర్పాటు, అలాగే దాణా నాణ్యతను పరిశీలించేందుకు మరో ల్యాబ్ ఏర్పాటుపై చర్చించారు. ఎన్నో కష్టాల్లో ఉన్న పౌల్ట్రీ పరిశ్రమ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. యూనిట్ విద్యుత్‌పై రూ.2 సబ్సిడీ, కోళ్ల దాణాకు అవసరమైన మక్కజొన్న సరఫరా చేయడం వంటి కార్యక్రమాలతో అభివృద్ధిలోకి వచ్చిందని పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పశుసంవర్ధకశాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, డైరెక్టర్ డాక్టర్ వీ లక్ష్మారెడ్డి, వెటర్నరీ విశ్వవిద్యాలయం డీన్ వీరోజీరావు, నాబార్డ్ డీజీఎం రమేశ్, మార్క్‌ఫెడ్ జీఎం విష్ణువర్ధన్‌రావు, ఫుడ్‌ప్రాసెసింగ్ డైరెక్టర్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారికి శిక్ష ఖరారు

ఉప్పల్ రిటైర్డ్ ఆర్టీవో పింఛన్ విత్‌హెల్డ్‌లో పెట్టిన ప్రభుత్వం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో పట్టుబడిన ఉప్పల్ ఆర్టీవో(రిటైర్డ్) ఎం విజయ్‌కుమార్‌పై నేరం నిరూపితమవడంతో పూర్తి పింఛన్, గ్రాట్యుటీని విత్‌హెల్డ్‌లో ఉంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. విజయ్‌కుమార్‌పై 2008లో ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదైంది. ఏసీబీ కోర్టులో చార్జిషీట్ దాఖలవగా నేరం నిరూపితమైనట్టు ఏసీబీ కోర్టు గతేడాది సెప్టెంబర్ 29న తీర్పునిచ్చింది. దీంతో రివైజ్డ్ పెన్షన్‌రూల్స్ 1980, సెక్షన్ 13(1)(ఈ)రెడ్‌విత్ 13(2)కింద పూర్తి పింఛన్, గ్రాట్యుటీలను విత్‌హెల్డ్‌లో పెడుతూ ప్రభుత్వం శుక్రవారం నిర్ణయం తీసుకున్నది.

## చంద్రన్నకు కన్నీటి వీడ్కోలు

**ముషీరాబాద్, నమస్తే తెలంగాణ:** కార్మిక నేత, శాంతిచర్చల ప్రతినిధి, జనశక్తి మాజీ నాయకుడు కే చంద్రన్న అంత్యక్రియలు శుక్రవారం అంబర్‌నగర్ శ్మశానవాటికలో నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, కులసంఘాల ప్రతినిధులు, బంధుమిత్రులు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. అంతకుముందు చంద్రన్న భౌతికకాయానికి సీపీఐ నాయకులు కే నారాయణ, చాడ వెంకట్‌రెడ్డి, టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం, ప్రజాగాయకులు జయరాజ్, గద్దర్, పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య, విమలక్క, అమర్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్‌గౌడ్, సకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, న్యూడెమోక్రసీ రాష్ట్రకార్యదర్శి ఎస్ వెంకటేశ్వర్‌రావు, గోవర్ధన్, ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ నివాళులర్పించారు.

## అనారోగ్యంతో మావోయిస్టు రామన్న మృతి

ధ్రువీకరిస్తూ మీడియా అధికార ప్రతినిధి వికల్ప్ పేరిట ఆడియో

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ/మద్దూరు:** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి రావుల శ్రీనివాస్ అలియాస్ రామన్న మృతిని ధ్రువీకరిస్తూ ఆ పార్టీ మీడియా అధికార ప్రతినిధి వికల్ప్ పేరిట ఓ ఆడియో విడుదలైంది. రామన్న తీవ్ర అనారోగ్యంతో ఈ నెల 7న రాత్రి 10 గంటలకు మృతిచెందినట్టు అందులో పేర్కొన్నారు. రాడికల్ స్టూడెంట్ యూనియన్ (ఆర్‌ఎస్‌యూ) నుంచి మావోయిస్టు పార్టీ అగ్రనేతల్లో ఒకరిగా ఎదిగారంటూ, పార్టీలో ఆయన చేసిన కృషిని వివరించారు. రామన్న మృతితో సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం బెక్కల్‌లోని ఆయన కుటుంబసభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతదేహాన్ని అప్పగిస్తే అంత్యక్రియలు నిర్వహించేవారమని వారు ఆవేదన వ్యక్తంచేశారు.

# కోటి కొట్టేస్తారు.. దర్జాగా చెక్కేస్తారు

- గాయత్రి గ్యాంగ్ అరెస్ట్.. రూ. 20 లక్షల సొత్తు స్వాధీనం
- త్రీస్టార్ హోటళ్లలో బస.. రద్దీ బస్సుల్లో మహిళల దృష్టి మళ్లించి చోరీలు

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:**

బెంగళూరు నుంచి కుటుంబసమేతంగా వస్తారు. త్రీస్టార్ హోటల్‌లో బసచేస్తారు. రద్దీ బస్సుల్లో పిల్లలతో ప్రయాణిస్తూ మహిళల దృష్టి మళ్లించి విలువైన వస్తువులను కొట్టేస్తారు. కేవలం పదిరోజుల్లోనే రూ.కోటి విలువైన వస్తువుల్ని కొట్టేసి దర్జాగా చెక్కేస్తారు. చేసేది పిక్‌పాకెటింగ్ అయినా.. వీళ్లను చూస్తే దొంగలని ఎవరూ అనుమానించరు. ఈ ఏడాది జూన్ 29న జయలక్ష్మి అనే మహిళ సికింద్రాబాద్ నుంచి మెహిదీపట్నంకు బస్సులో ప్రయాణిస్తుండగా.. ఆమె బ్యాగులోని 25 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. వెంటనే ఆమె ఆసిఫ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొన్న పోలీసులు దర్యాప్తు చేపట్టి కరుడుగట్టిన పిక్‌పాకెటింగ్ గ్యాంగ్‌ను గుర్తించారు. ఐదుగురు సభ్యులున్న ఈ గ్యాంగ్‌లో సునీత మినహా మిగతా నలుగురిని అరెస్ట్ చేసి 35 తులాల బంగారు ఆభరణాలు, రూ.ఎనిమిది లక్షలు స్వాధీనం చేసుకొన్నారు. ఆసిఫ్‌నగర్, లంగర్‌హౌస్, హుమాయూన్‌నగర్, ఎస్సార్‌నగర్, సైఫాబాద్, నల్లకుంట, నాంపల్లి, నాచారం, బాలానగర్, హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పిక్‌పాకెటింగ్ కేసుల్లో సొత్తును పోలీసులు రికవరీ చేశారు. మూడు కమిషనరేట్ల పరిధిలో 13 దొంగతనాలకు పాల్పడ్డారు. . ఆసిఫ్‌నగర్ ఏసీపీ శివమారుతీ నేతృత్వంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. శుక్రవారం నగర పోలీస్ కమిషనరేట్‌లో జాయింట్ సీపీ శ్రీనివాస్‌తో కలిసి కమిషనర్ అంజనీకుమార్ వివరాలు వెల్లడించారు.

### నీట్‌గా వచ్చి దోచేస్తారు..

బెంగళూరులోని తిమ్మయ్య గార్డెన్ సమీపంలో నివసించే ఎస్‌రాజుకు గాయత్రి, కోకిల ఇద్దరు భార్యలు. వారితోపాటు దగ్గరి బంధువులు జ్యోతి, అనితతో కలిసి దొంగతనాలు, పిక్‌పాకెటింగ్ చేయడం పనిగా పెట్టుకొన్నారు. గాయత్రి నేతృత్వంలో.. రాజు డైరెక్షన్‌లో ముఠా పనిచేస్తుంది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలకు వెళ్లి త్రీస్టార్ హోటళ్లలో బసచేస్తారు. నీట్‌గా తయారైవచ్చి రైళ్లు, బస్సుల్లో ప్రయాణిస్తూ భరణాలు, నగదు దోచుకొంటారు. మహిళా ప్రయాణికులనే లక్ష్యంగా దోపిడీకి పాల్పడుతుంటారు.

### పిల్లలను పట్టుకోమని చెప్పి..

బస్సులో ప్రయాణిస్తూ ఒక మహిళను దొంగతనానికి లక్ష్యంగా ఎంచుకొంటారు. సదరు మహిళను గ్యాంగ్‌లోని మహిళలు చుట్టుముడతారు. ఆ మహిళ దృష్టి మళ్లించేందుకు తమ చేతిలో ఉన్న చిన్నపిల్లలను కొద్దిసేపు పట్టుకోమంటూ వారికి ఇస్తారు. పిల్లలను పట్టుకోవడంలో బాధితులు దృష్టిపెట్టగానే.. వారి బ్యాగులో నుంచి విలువైన వస్తువులను కొట్టేస్తారు. పిల్లలను తీసుకొని థ్యాంక్స్ చెప్పి అనుమానం రాకముందే తర్వాతి బస్టాప్‌లో దిగి కనిపించకుండాపోతారు. దొంగిలించిన సొత్తును గ్యాంగ్ సభ్యుడొకరికి ఇచ్చి పంపించేస్తారు. అనంతరం విడివిడిగా విడిది హోటల్‌కు చేరుకొంటారు. హోటల్‌లో దర్జాగా గడుపుతూ చూసేవారికి గొప్పింటివారిగా కనిపించేలా వేషభాషలు మార్చుకొంటారు. దొంగిలించిన నగలను కుదువపెట్టగా వచ్చిన డబ్బుతో విలాసవంతంగా గడపుతారు. ఈ గ్యాంగ్ ఒక్కో నగరంలో పదిరోజులపాటు బసచేసి దోపిడీలు చేస్తుంది. దోచిన సొత్తు విలువ కోటి రూపాయలకు చేరగానే అక్కడి నుంచి వెళ్లిపోతారు. హైదరాబాద్ పోలీసులకు ఈ గ్యాంగ్ పట్టుబడటం ఇదే తొలిసారి. ఈ గ్యాంగ్ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 13 దొంగతనాలకు పాల్పడినట్టు విచారణలో తేలినట్టు పోలీసులు తెలిపారు.




గాయత్రి గ్యాంగ్ నుంచి స్వాధీనం చేసుకున్న నగలు, నగదు, ఇతర వస్తువులను మీడియాకు చూపుతున్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అంజనీకుమార్

## వ్యాపార భాగస్వామి వేధిస్తున్నాడని ఆత్మహత్య

- ఫేస్‌బుక్‌లో వీడియో షేర్ చేసి వ్యాపారి బలవన్మరణం
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘటన



ఆత్మహత్యకు ముందు ఫేస్‌బుక్‌లో ముక్తార్ పెట్టిన పోస్టు

**కొత్తగూడెం క్రైం:** వ్యాపార భాగస్వామి వేధింపులకు గురిచేస్తున్నాడని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లికి చెందిన ఓ వ్యాపారి శుక్రవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చుంచుపల్లి పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చుంచుపల్లి మండలం ఎక్స్ మిలటరీ కాలనీకి చెందిన మహమ్మద్ ముక్తార్ (32) కొత్తగూడెం జిల్లాకేంద్రంలోని చిన్నబజార్‌లో కొన్నేండ్లుగా వస్త్ర వ్యాపారం చేస్తున్నాడు. ఏడాది క్రితం తనకు పరిచయస్తుడైన రమేశ్‌తో కలిసి భద్రాచలంలో మరో వస్త్ర దుకాణం ప్రారంభించాడు. రమేశ్‌ను నమ్మి వ్యాపారాన్ని అప్పగిస్తే డబ్బును సొంత ఖర్చులకు వాడుకుంటున్నాడని, భాగస్వామిగా ఉన్న వ్యక్తి ప్రత్యర్థిగా మారి బెదిరింపులకు పాల్పడుతున్నాడని మనస్తాపం చెందాడు. శుక్రవారం మధ్యాహ్నం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొన్నాడు. అంతకుముందు ఫేస్‌బుక్‌లో పెట్టిన పోస్టులో 'తనను మూడు నెలలుగా రమేశ్, అతడి స్నేహితుడు సురేశ్, మధ్యవర్తిగా ఉన్న నరేశ్ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నాను' అని పేర్కొన్నాడు. తన అంత్యక్రియలు ముస్లిం లాంఛనాల ప్రకారం నిర్వహించాలని కోరారు. ముక్తార్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## 100 నంబర్‌కు ఫోన్.. ప్రాణాలు సేఫ్

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కాపాడిన పోలీసులు


సురేశ్‌ను కాపాడిన పోలీసులు

**ఖమ్మం క్రైం:** ఓ వ్యక్తి ఆత్మహత్యకు యత్నించగా 100 నంబర్‌కు వచ్చిన ఫోన్ కాల్ ఆధారంగా స్పందించిన పోలీసులు సదరు వ్యక్తిని రక్షించారు. ఈ ఘటన శుక్రవారం ఖమ్మం నగరంలో చోటుచేసుకున్నది. ఖమ్మం నగరంలోని రామాలయం సెంటర్‌కు చెందిన గ్యాస్ స్టౌ టెక్నిషియన్ కొర్ల సురేశ్ అప్పులు తీర్చలేక.. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడిని భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నానని శుక్రవారం స్నేహితుడికి ఫోన్ చేసి వెంటనే కట్‌చేశాడు. దీంతో ఆ స్నేహితుడు వెంటనే 100 నంబర్‌కు ఫోన్‌చేసి విషయం చెప్పాడు. డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న ఖమ్మం టూటౌన్ సీఐ తుమ్మా గోపి లోకేషన్ సేకరించి ఖమ్మం జిల్లా కోర్టు సమీపంలో ఉన్నట్టు గుర్తించాడు. దాని ఆధారంగా బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బందిని సీఐ అప్రమత్తం చేశారు. కానిస్టేబుళ్లు వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి చూడగా పురుగుల మందు తాగుతున్న సమయంలో అతడిని అదుపులోకి తీసుకుని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడటంతో బాధితుడిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సత్వరం స్పందించి సురేశ్‌ను కాపాడినందుకు అతడి కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లిపాలే విషమై..!

చనుబాలు అధికమై ఊపిరాడక నాలుగు నెలల చిన్నారి మృతి

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో విషాదం


హర్ష(ఫైల్)

**హుజూరాబాద్ టౌన్:** అప్పటిదాకా అమ్మఒడిలో పాలు తాగుతున్న చిన్నారికి ఆ చనుబాలే విషమయ్యాయి. పాలు అధికంగా తాగడంతో ఊపిరాడక నాలుగు నెలల పసికందు కన్నుమూశాడు. ఈ ఘటన కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని పోశమ్మవాడలో గురువారం అర్ధరాత్రి జరిగింది. పోశమ్మవాడకు చెందిన గోస్కుల రాకేశ్, భవానికి గతేడాది వివాహమైంది. వీరికి నాలుగు నెలల కిందట బాబు జన్మించాడు. హర్ష అని నామకరణం చేశారు. తండ్రి సెంట్రింగ్ పని చేసేందుకు వెళుతుండగా తల్లి కొడుకు హర్షను చూసుకుంటూ ఇంటి వద్దే ఉంటుంది. గురువారం అర్ధరాత్రి భవాని బాలుడికి పాలు పట్టించి, పడుకుంది. కాగా, పాలు అధికమై చిన్నారి ముక్కులోంచి కారగా, గమనించిన తల్లిదండ్రులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. డ్యూటీ డాక్టర్ బాబును పరీక్షించి, అప్పటికే మృతి చెందాడని ధ్రువీకరించారు. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న చిన్నారి మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.




నిజామాబాద్‌లో మాట్లాడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి, చిత్రంలో స్పీకర్ పోచారం, తదితరులు

## పంటల సాగుకు ప్రతిపాదనలు

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**నిజామాబాద్, నమస్తే తెలంగాణ ప్రతినిధి:** యాసంగిలో 2.45 లక్షల ఎకరాల్లో సాగుకు 20 టీఎంసీల నీటిని అందించాలని ప్రభుత్వానికి ప్రతిపాదించామని ఆర్‌అండ్‌బీ, హౌసింగ్ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా నీటి పారుదల సలహా కమిటీ సమావేశానికి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి జెడ్పీ చైర్మన్లు విఠల్‌రావు, శోభ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ.. నిజాంసాగర్, సింగూర్ మినహా మిగతా ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయిలో నీరున్నందున ఈ యాసంగిలో వీలైనంత ఎక్కువ భూములకు సాగు నీరు అందించడానికి యంత్రాంగం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. ప్రాజెక్టుల పరిధిలో అవసరమున్న నీటి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేస్తామని తెలిపారు. అనంతరం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. లక్ష్యానికి అనుగుణంగా నిర్దేశించుకున్న ప్రకారం నీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. పెద్ద ఎత్తున సాగు జరగనున్న నేపథ్యంలో వ్యవసాయ అధికారులు విత్తనాలు, ఎరువులను ముందస్తుగా ఏర్పాటు చేసుకొని రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

# యాసంగిలో ఆరుతడే మేలు

- వారబందీ పద్ధతిలో సాగునీటి సరఫరా
- వరి నుంచి రైతుల దృష్టి మళ్లించాలి
- సాగునీటి సలహా బోర్డు సమావేశంలో మంత్రి నిరంజన్‌రెడ్డి


గద్వాలలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యేలు, కలెక్టర్లు

**జోగులాంబ గద్వాల జిల్లాప్రతినిధి, నమస్తేతెలంగాణ:** యాసంగిలో కాల్వల ద్వారా నీరు తీసుకొనే రైతులు ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వరి సాగు చేయొద్దని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కోరారు. ఈ విషయాన్ని రైతులకు తెలియజేయాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉన్నదని సూచించారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని హరితహోటల్‌లో నిర్వహించిన సాగునీటి సలహా బోర్డు సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రైతులకు యాసంగిలో ఎత్తిపోతల పథకాల ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు నీరందాలంటే వరికి దూరంగా ఉండాలని సూచించారు. ఆరు తడి సాగు చేసే వారికి వారబందీ పద్ధతిలో చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందిస్తామన్నారు. నీటి పారుదులశాఖ ప్రతిపాదించిన అంచనాల ప్రకారం ఈ ఏడాది యాసంగి పంటలకు జూరాల ప్రాజెక్టు కుడి కాల్వ ద్వారా 10 వేల ఎకరాలకు, ఎడమ కాల్వ ద్వారా 20 వేల ఎకరాలకు సాగు నీటిని అందిస్తామన్నారు. ఆర్డీఎస్ కాల్వ, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాల ద్వారా 20వేల ఎకరాలకు, జవహర్‌లాల్ నెహ్రూ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 30 వేల ఎకరాలకు, రాజీవ్ భీమా ద్వారా 21,650 ఎకరాలకు, కోయిల్‌సాగర్ ద్వారా 6 వేల ఎకరాలకు, ఎంజీకేఎల్‌ఐ ద్వారా 1,86,300 ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ప్రతిపాదించినట్టు చెప్పారు. కర్ణాటకలోని నారాయణపుర ప్రాజెక్టు నుంచి వరద నీరు ఇప్పటికీ కొనసాగుతుండటంతో ప్రస్తుతం ప్రతిపాదించిన నీటి కేటాయింపులు మరింత పెంచేందుకు పునః సమీక్షించాలని నీటిపారుదల శాఖ అధికారులకు మంత్రి సూచించారు. ఉమ్మడి పాలమూరుకు తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ ప్లాంట్‌కు నీటి కొరత లేకుండా మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. వారబందీ పద్ధతిలో రైతులకు సాగునీటిని అందించేందుకు లస్కర్ల కొరత ఉన్నందున తాత్కాలిక పద్ధతిలో లస్కర్లను నియమించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

**జములమ్మ కాల్వ ఏర్పాటుకు ప్రతిపాదన..**

రాజోలి బండ పనుల పెండింగ్‌తోపాటు జములమ్మ రిజర్వాయర్ కాల్వ ఏర్పాటుపై ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలన్నారు. ఏదుల, బుద్దారం ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. రంగ సముద్రం, శంకర సముద్రం ఆర్‌అండ్‌ఆర్ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. గోపల్‌దిన్నెకు సంబంధించి 0.6 మీటర్లు తగ్గించి నిర్మించినందున నిండటం లేదని, దానిని సరిదిద్దుకునేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జూరాల వరద సమయంలో మరో కాల్వను ఏర్పాటు చేసి నేరుగా రామన్‌పాడు నింపుకొనేందుకు అవకాశం ఉన్నదని, మధ్యలో మరో రిజర్వాయర్ నిర్మించేందుకు అవకాశాన్ని పరిశీలించాల్సిందిగా సూచించారు. సింగోటం నుంచి గోపాల్‌దిన్నెకు లింక్ చేయడం ద్వారా గోపాల్‌దిన్నె రిజర్వాయర్ నింపే విషయాన్ని పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. మునిగల నుంచి చిన్న కెనాల్ ఏర్పాటు చేస్తే దాదాపు 7వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉన్నదన్నారు. కేఎల్‌ఐ నుంచి పెద్దమందడి, అడ్డాకుల సాగునీరు అందించే అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి, అబ్రహం, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్లు సరిత, స్వర్ణ సుధాకర్‌రెడ్డి, లోక్‌నాథ్‌రెడ్డి, గద్వాల, వనపర్తి కలెక్టర్లు శశాంక, శ్వేతా మొహంతి, నీటిపారుదల సీఈ అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట పట్టణంలోని విపంచి కళావేదికను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

## కవులు, కళాకారులకు నిలయం సిద్దిపేట

మంత్రి తన్నీరు హరీశ్‌రావు

**సిద్దిపేట కలెక్టరేట్, నమస్తే తెలంగాణ:** కవులు, కళాకారులకు నిలయం సిద్దిపేట అని, విపంచి కళావేదిక సాంస్కృతిక, సాహిత్య చర్చలకు వేదిక కావాలని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో నిర్మించిన విపంచి కళావేదికను మంత్రి ప్రారంభించారు. అంతకుముందు సిద్దిపేట రూరల్, చిన్నకోడూరు మండలాల్లో డబుల్ బెడ్రూం ఇండ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో 50 ఏండ్ల సమైక్య పాలనలో జరుగని అభివృద్ధి జరుగుతుందన్నారు. హరితహారంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నదని, జాతీయ స్థాయిలో ఏ అవార్డు వచ్చిన అందులో సిద్దిపేట ఉంటుందని చెప్పారు. సిద్దిపేటలో త్వరలోనే శిల్పారామాన్ని ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. మరో రెండు నెలల్లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా నూతన కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించుకోబోతున్నామన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎమ్మెల్సీలు ఫారూఖ్‌హుస్సేన్, రఘోత్తంరెడ్డి, బెవరేజేస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్, సీఎం ఓఎస్డీ దేశపతి శ్రీనివాస్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎస్సారార్ @ 22.604 టీఎంసీలు

- కొనసాగుతున్న ఎత్తిపోతలు
- సరస్వతి బరాజ్‌లో 7.39 టీఎంసీల నీరు నిల్వ


ధర్మారం మండలంలోని నందిపంపుహౌస్‌లో డెలివరీ సిస్టర్న్స్ నుంచి ఎగిసిపడుతున్న జలాలు

**కరీంనగర్ ప్రతినిధి, నమస్తేతెలంగాణ:** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం శ్రీ రాజ రాజేశ్వర జలాశయం జలకళను సంతరించుకున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 25.873 టీఎంసీలు కాగా శుక్రవారం 22.604 టీఎంసీలతో కళకళలాడింది. ప్రస్తుతం ఇన్‌ఫ్లో 6,500 క్యూసెక్కులు ఉండగా, రివర్స్‌స్లూయిస్ (తూముల) గేట్ల ద్వారా దిగువ ఎల్‌ఎండీకి 6,500 క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది.

**కొనసాగుతున్న నీటి విడుదల..**

ఆరో ప్యాకేజీలోని పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నంది పంపుహౌస్‌లో ఈ నెల 5 నుంచి రెండు మోటర్లను నడిపిస్తున్నారు. శుక్రవారం కూడా 5,6వ పంపులను నడిపించారు. ఒక్కో మోటర్ ద్వారా 3,150 చొప్పున రెండు మోటర్లు 6,300 క్యూసెక్కులు ఎత్తిపోస్తుండగా, ఈ జలాలు నంది రిజర్వాయర్‌కు చేరుకున్నాయి. అక్కడి నుంచి జంట సొరంగాల ద్వారా 8వ ప్యాకేజీ కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్‌లోని గాయత్రి పంప్‌హౌస్‌కు తరలివెళ్లాయి. ఇక్కడ ఈనెల 5 నుంచి 1, 3వ పంపులు ఎత్తిపోస్తుండగా, గ్రావిటీ కెనాల్ ద్వారా వరద కాల్వ మీదుగా శ్రీరాజరాజేశ్వర జలాయానికి చేరుతున్నాయి.

**లక్ష్మి పంప్‌హౌస్‌లో నాలుగు మోటర్లు..**

**కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని లక్ష్మి పంప్‌హౌస్ నుంచి శుక్రవారం నాలుగు మోటర్ల ద్వారా సరస్వతీ బరాజ్‌కు 8,780 క్యూసెక్కుల నీటిని తరలించారు. లక్ష్మి పంప్‌హౌస్‌లో 3, 5, 9,11వ మోటర్లను నిరంతరాయం నడిపిస్తూ నీటిని డెలివరీ సిస్టర్న్ నుంచి గ్రావిటీ కెనాల్‌లోకి ఎత్తిపోస్తున్నారు. పైపుల ద్వారా పోసిన నీరు గ్రావిటీ కెనాల్ ద్వారా సరస్వతి బరాజ్‌కు తరలుతున్నాయి. సరస్వతి బరాజ్‌లో 7.39 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు.

## 'ఉపాధి హామీ'లో సిరిసిల్ల టాప్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నమస్తేతెలంగాణ:** మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రాజన్నసిరిసిల్ల జిల్లా మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. జిల్లాలో ఉపాధి హామీ పథకం విజయవంతంగా అమలు చేసినందుకు, కేంద్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించింది. జాతీయ స్థాయిలో 18 జిల్లాలు అవార్డులు సాధించగా తెలంగాణ నుంచి రాజన్నసిరిసిల్లతోపాటు సిద్దిపేట స్థానం దక్కించుకున్నాయి. ఇటీవల ఉపాధి హామీ పథకం అవార్డు కమిటీ జిల్లాలో పర్యటించి, క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది. కలెక్టర్ కృష్ణభాస్కర్ ప్రత్యేక చొరవ, సిబ్బంది అంకిత భావంతో పనులు సమృద్ధిగా జరుగుతున్నాయని బృందం సభ్యులు అభినందించారు. మంత్రి కేటీఆర్ మార్గదర్శనంతోపాటు ప్రజాప్రతినిధుల సహకారం, అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధించుకోగలిగామని కలెక్టర్ కృష్ణభాస్కర్ పేర్కొన్నారు.


పెద్దపల్లి జిల్లాకేంద్రంలో పంపిణీ చేసిన ట్రాక్టర్‌ను నడుపుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్. చిత్రంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి , కలెక్టర్ శ్రీదేవసేన తదితరులు

## తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

మంత్రి కొప్పుల ఈశ్వర్

**పెద్దపల్లి ప్రతినిధి, నమస్తేతెలంగాణ/కలెక్టరేట్:** సీఎం కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని వినూత్న ప్రజోపయోగ పథకాలు చేపడుతూ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలుపుతున్నారని ఎస్సీ సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 62 గ్రామ పంచాయతీలకు మంజూరైన ట్రాక్టర్లను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ పల్లెల్లో దశాబ్దాల దారిద్ర్యాన్ని దూరం చేసేందుకే సీఎం కేసీఆర్ కొత్త పంచాయతీ రాజ్ చట్టాన్ని తీసుకువచ్చారని, 30 రోజుల ప్రణాళికతో గ్రామాల రూపురేఖలే మార్చివేశారన్నారు. పంచాయతీలపై ఆర్థిక భారాన్ని దించి అభివృద్ధి, సంక్షేమ భారాన్ని ఎత్తే విధంగా, గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా పంచాయతీల అభివృద్ధికి ప్రతినెలా రూ.336 కోట్లు విడుదల చేస్తున్నారని చెప్పారు. 30రోజుల ప్రణాళికను నిరంతరం కొనసాగించేందుకే కొత్తగా 'గ్రామ పంచాయతీకో ట్రాక్టర్'ను పంపిణీ చేస్తున్నారని, వీటిని సక్రమంగా వినియోగించాలని సూచించారు. జనవరి 2 నుంచి రెండో విడుత పల్లె ప్రగతి కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతున్నదన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, కలెక్టర్ శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు.

## పదేండ్ల బాలికపై లైంగికదాడి యత్నం

**అయిజ:** అభంశుభం తెలియని పదేండ్ల బాలికపై ఓ కామాంధుడు లైంగిక దాడి యత్నం చేసిన ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో చోటుచేసుకున్నది. ఎస్సై జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 11న సాయంత్రం 6 గంటల సమయంలో మున్సిపాలిటీలోని ఓ కాలనీకి చెందిన లక్ష్మన్న(30) అలియాస్ కునాల్ అదే కాలనీకి చెందిన పదేండ్ల బాలికకు చాక్లెట్లు కొనిస్తానని మాయమాటలు చెప్పి లైంగిక దాడికి యత్నించాడు. అఘాయిత్యానికి సంబంధించిన విషయం బాలిక ద్వారా ఆలస్యంగా తెలుసుకున్న తల్లిదండ్రులు శుక్రవారం నిందితుడిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామన్నారు.



బ్యాంకాక్‌లో అవార్డు అందుకుంటున్న ట్రిపుల్ ఐటీ ప్రతినిధి శివరాం

## బాసర ట్రిపుల్ ఐటీకి అంతర్జాతీయ అవార్డు

**బాసర:** నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీ కళాశాల (ఆర్జీయూకేటీ)కు అంతర్జాతీయ స్థాయిలో మరో అవార్డు దక్కింది. ఈనెల 11న థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్ నగరంలో జరిగిన కార్యక్రమంలో ఆసియా మోస్ట్ ట్రస్టెడ్ ఎడ్యుకేషన్ అవార్డు-2019ను కళాశాల తరపున మన దేశ ప్రతినిధి మల్లెల శివరాం అందుకున్నారు. ఆసియాలో అత్యంత విశ్వసనీయ విద్యా సంస్థగా బాసర ట్రిపుల్ ఐటీని గుర్తించడంతోనే ఈ అవార్డు దక్కిందని వీసీ అశోక్‌కుమార్ తెలిపారు. విద్యార్థులతోపాటు అధ్యాపకుల కృషితో ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు నాలుగు అంతర్జాతీయ స్థాయి అవార్డులు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు.

# అల్లుడే రాక్షసుడు

- నిద్రిస్తున్న అత్తపై లైంగికదాడి
- మద్యం మత్తులో ఘాతుకం
- నోరుమూసి అఘాయిత్యం
- పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో బాధితురాలి ఫిర్యాదు


హార్దిక్ గాంధీ (ఫైల్)

**ఖైరతాబాద్:** అల్లుడే మృగాడిగా మారాడు. నిద్రిస్తున్న అత్తపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. భార్యలేని సమయంలో మద్యం తాగి, అత్తపై లైంగికదాడి చేశాడు. నెలక్రితం జరిగిన ఈ ఘోరంపై బాధితురాలు శుక్రవారం పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేరళ రాష్ట్రానికి చెందిన మహిళ(48) కొంతకాలంగా హైదరాబాద్ శ్రీనగర్‌కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో కూతురు, అల్లుడు, మనుమడితో కలిసి నివసిస్తున్నారు. కూతురు, అల్లుడు ఉద్యోగానికి వెళ్తుండగా, రెండేండ్ల మనుమడి ఆలనాపాలన చూసుకుంటున్నారు. మానసిక ఒత్తిడితో బాధపడుతున్న ఆమెకు నిత్యం యాంటీడిప్రెసెంట్ మందులతోపాటు నిద్రమాత్ర వేసుకోవడం అలవాటు. గతనెల 13వ తేదీ రాత్రి 11గం టల ప్రాంతంలో, భార్యలేని సమయంలో, మద్యం తాగి వచ్చిన హార్దిక్‌గాంధీ నిద్రిస్తున్న అత్తపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆమె అరిచేందుకు యత్నించగా, నోరు మూసి అఘాయిత్యానికి పాల్పడి పరారయ్యాడు. మరుసటిరోజు తన కూతురికి చెప్పడంతో ఆమె తన భర్త హార్దిక్‌గాంధీకి ఫోన్‌చేసి, ఇంటికి పిలిపించి నిలదీసింది. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. తాను తప్పుచేశానని, క్షమించాలని, త్వరలోనే విడాకులిచ్చి, ప్రతినెలా భరణం పంపిస్తానంటూ ఇంటినుంచి వెళ్లిపోయాడు. నెలరోజులు గడిచినా తిరిగిరాలేదు. దీంతో బాధితురాలు తన కుమార్తెతో కలిసి శుక్రవారం పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదుచేశారు. హార్దిక్‌గాంధీపై పోలీసులు సెక్షన్ 376 కింద కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేటినుంచి ఆన్‌లైన్‌లో ముక్కోటి టికెట్ల విక్రయాలు

**భద్రాచలం, నమస్తేతెలంగాణ:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థాన సన్నిధిలో శ్రీవైకుంఠ అధ్యయన మహోత్సవాల్లో భాగంగా వచ్చే నెల 5న స్వామివారి తెప్పోత్సవం, 6న ఉత్తర ద్వారదర్శనం వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ముక్కోటి ఏర్పాట్ల పనులను దేవస్థానం ప్రారంభించింది. ఇదిలావుండగా ఉత్తర ద్వారదర్శనం వేడుకకు సంబంధించి భక్తుల సౌకర్యార్థం టికెట్లను ఆన్‌లైన్‌లో ఉంచారు. శనివారం నుంచి ఈ టికెట్ల విక్రయాలు కొనసాగనున్నాయి. రూ.1000, రూ.500, రూ.250 టికెట్లను ఆన్‌లైన్‌లో ఉంచడం జరిగింది. www.bhadrachalamonline.com వెబ్‌సైట్‌లో టికెట్లను పొందవచ్చునని దేవస్థాన ఈవో నరసింహులు తెలిపారు.

## రైలు ఢీకొని ఉపాధ్యాయుడి మృతి


సీతారామిరెడ్డి (ఫైల్)

**ఎర్రుపాలెం:** ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలో శుక్రవారం రైలు ఢీకొనడంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతిచెందారు. ఎర్రుపాలెం మండలం బని గండ్లపాడు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, పీఆర్టీయూ సీనియర్ నాయకుడు బొగ్గుల సీతారామిరెడ్డి(55) శుక్రవారం తెల్లవారుజామున ఎర్రుపాలెం రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న రైల్వేగేటు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మృతిచెందాడు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు.

## చీకట్లో చూచిరాతలు

- అభ్యర్థుల నుంచి డబ్బులు దండుకుని రాత్రిపూట పరీక్షలు
- నాగార్జునవర్సిటీ సిబ్బంది గుట్టురట్టు చేసిన పోలీసులు


రాత్రి పూట నిర్వహిస్తున్న ఓపెన్ డిగ్రీ పరీక్షలు

**జీడిమెట్ల:** అభ్యర్థుల నుంచి డబ్బులు దండుకుని, రహస్యంగా రాత్రిపూట పరీక్షా కేంద్రం ఏర్పాటుచేసి, పాఠ్యపుస్తకాలిచ్చి, కాపీ కొట్టిస్తూ అడ్డంగా దొరికిపోయారు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆచార్య నాగార్జునవర్సిటీ సిబ్బంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగార్జునవర్సిటీ ఓపెన్ డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా ఐడీపీఎల్‌లోని గీతాంజలి స్కూల్‌లో ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన ఈ పరీక్షను కొంతమంది సరిగా రాయకపోవడంతో ఒక్కొక్క అభ్యర్థి నుంచి రూ.20వేల చొప్పున దండుకున్న సిబ్బంది.. సంజయ్‌గాంధీనగర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం రాత్రి రహస్యంగా పరీక్షరాయించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు పరీక్షాకేంద్రంపై దాడిచేసి, పరీక్ష నిర్వాహకుడు బ్రహ్మానందరెడ్డిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పరీక్ష రాస్తున్న అభ్యర్థులు పోలీసులను చూసి పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## చలి తీవ్రతతో వృద్ధురాలు మృతి

**దుగ్గొండి:** చలి తీవ్రతను తట్టుకోలేక వరంగల్ రూరల్ జిల్లా దుగ్గొండి మండలంలోని తిమ్మంపేటలో ఓ వృద్ధురాలు శుక్రవారం ఉదయం మరణించింది. తిమ్మంపేటకు చెందిన తోటకూరి లచ్చమ్మ(75) రెండు రోజులుగా వీస్తున్న చలిగాలులకు అస్వస్థతకు గురైంది. శుక్రవారం ఉదయం తెల్లవారు జామున మరణించింది.

## రాంపూర్‌లో వృద్ధుడి సజీవదహనం


మల్లయ్య (ఫైల్)

**డిచ్‌పల్లి, నమస్తేతెలంగాణ:** ప్రమాదవశాత్తు వృద్ధుడు సజీవదహనమైన ఘటన నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం రాంపూర్‌లో చోటుచేసుకున్నది. రాంపూర్‌కు చెందిన మల్లయ్య (78) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తూ నడవలేని స్థితిలో ఉన్నాడు. గురువారం రాత్రి భోజనం చేశాక మల్లయ్య మంచంపై నిద్రకు ఉపక్రమించాడు. ఈ సమయంలో బీడీ తాగుతుండగా.. నిప్పురవ్వ దుప్పటిపై పడి మంటలు అంటుకోగా సజీవ దహనమయ్యాడు. శుక్రవారం ఉదయం ఆయన కోడలు గమనించి పోలీసులకు సమాచారం అందించింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.



## విశాఖ నెట్స్‌లో బుమ్రా బౌలింగ్!

**న్యూఢిల్లీ:** వెన్ను నొప్పి కారణంగా టీమ్ఇండియాకు దూరమైన ఏస్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తిరిగి మైదానంలో అడుగుపెట్టనున్నాడు. విశాఖపట్నం వేదికగా వెస్టిండీస్‌తో జరిగే రెండో వన్డేకు ముందు జట్టుతో కలిసి బుమ్రా నెట్స్‌లో సాధన చేయనున్నాడు. ఈ మేరకు ఓ బీసీసీఐ అధికారి వివరాలు వెల్లడించారు. 'ఇటీవల బంగ్లాదేశ్‌తో సిరీస్ సమయంలో భువనేశ్వర్ కుమార్ జట్టు సభ్యుడు కాకపోయినా.. ఇండోర్‌లో టీమ్‌తో కలిసి సాధన చేశాడు. ప్రాక్టీస్ కోసం బుమ్రా కూడా అంతే. విశాఖలో భారత జట్టుతో కలిసి నెట్స్‌లో బౌలింగ్ చేస్తాడు' అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఫిట్‌నెస్ మెరుగుపర్చుకోవడంపై దృష్టి పెట్టిన బుమ్రా అతి త్వరలో జట్టుతో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఏడాది శ్రీలంక, న్యూజిలాండ్‌తో సిరీస్‌లకు అతడు అందుబాటులో ఉండనున్నాడు.

## క్వార్టర్స్‌లో లోకేశ్ జోడీ

**సురభయా (ఇండోనేషియా):** రాష్ట్రానికి చెందిన వర్ధమాన బ్యాడ్మింటన్ ఆటగాడు కలగొట్ల లోకేశ్ రెడ్డి ఆసియా జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో సత్తాచాటాడు. ఈ మెగాటోర్నీలో పశ్చిమబెంగాల్‌కు చెందిన అంకిత్ మండల్‌తో కలిసి జూనియర్ డబుల్స్ బరిలో దిగిన లోకేశ్ రెడ్డి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. ప్రిక్వార్టర్స్‌లో లోకేశ్ జోడీ 21-17, 22-20తో సాంగ్ వాన్ బేక్-సాంగ్ జు పార్క్ (కొరియా) ద్వయంపై నెగ్గి క్వార్టర్స్‌లో అడుగుపెట్టింది. అండర్-15 మహిళల సింగిల్స్‌లో గుజరాత్ అమ్మాయి తస్నీమ్ మీర్ సెమీఫైనల్లో అడుగుపెట్టగా.. బాలుర అండర్-17 విభాగంలో వరుణ్ కపూర్ క్వార్టర్స్‌లో ఓడి ఇంటి ముఖం పట్టాడు.



శుక్రవారం హైదరాబాద్‌లో కారుణ్య నియామక పత్రాలు అందజేస్తున్న రాష్ట్రక్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎండీ దినకర్ బాబు

## సాట్స్‌లో కారుణ్య నియామకాలు

- పత్రాలు అందజేసిన క్రీడా మంత్రి శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి:** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్)లో గత కొన్నేండ్లుగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలకు మోక్షం లభించింది. రాష్ట్రానికి చెందిన మరణించిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలనే మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర క్రీడా, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా మరణించిన 20 మంది ఉద్యోగుల కుటుంబాలకు చెందిన వారసులకు శుక్రవారం మంత్రి నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎండీ దినకర్ బాబు, సంగీత నాటక అకాడమీ చైర్మన్ బాద్మి శివ కుమార్, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ సుజాత పాల్గొన్నారు.

## ఏఎఫ్ఐ టెక్నికల్ కమిటీ చైర్మన్‌గా స్టాన్లీ



**శామీర్‌పేట్:** తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బీఈ స్టాన్లీ జోన్స్‌కు సముచిత స్థానం దక్కింది. అథ్లెటిక్స్‌లో స్టాన్లీ అపార అనుభవాన్ని భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) గుర్తించింది. ఈ క్రమంలో టెక్నికల్ కమిటీ చైర్మన్‌గా స్టాన్లీని నియమిస్తూ ఏఎఫ్ఐ తాజాగా నిర్ణయం తీసుకుంది. దీంతో దేశం మొత్తం మీద అంతర్జాతీయ అథ్లెటిక్స్ టెక్నికల్‌లో భారత్ నుంచి చోటు దక్కించుకున్న రెండో వ్యక్తిగా స్టాన్లీ అరుదైన అవకాశాన్ని సొంతం చేసుకున్నాడు. తనను టెక్నికల్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు ఏఎఫ్ఐ ప్లానింగ్ కమిటీ చైర్మన్ లలిత్ బానోత్, అధ్యక్షుడు అదిల్లె సుమరివాలాకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపాడు. మరోవైపు స్టాన్లీ నియామకం పట్ల మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభుకుమార్, కార్యదర్శి రాజు, కోశాధికారి రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.

# చెన్నైలో చెమటోడ్చిన భారత్



**చెన్నై:** పొట్టి ఫార్మాట్‌లో ప్రపంచ చాంపియన్ వెస్టిండీస్‌పై సిరీస్ నెగ్గిన టీమ్ఇండియా.. ఇక వన్డే సమరానికి సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆదివారం చెన్నైలోని చిదంబరం స్టేడియంలో జరుగనున్న తొలి వన్డే కోసం భారత జట్టు ప్రాక్టీస్‌లో మునిగిపోయింది. శుక్రవారం భారత ఆటగాళ్లంతా నెట్స్‌లో చెమటోడ్చారు. రోహిత్ శర్మ, శ్రేయాస్ అయ్యర్, శివం దూబే, మయాంక్ అగర్వాల్, కేదార్ జాదవ్, లోకేశ్ రాహుల్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశారు. ఐచ్ఛిక ప్రాక్టీస్ కావడంతో కెప్టెన్ విరాట్ కోహ్లీ మైదానంలో అడుగుపెట్టలేదు. గాయం కారణంగా సిరీస్‌కు దూరమైన శిఖర్ ధవన్ స్థానంలో జట్టులోకి ఎంపికైన మయాంక్ అగర్వాల్ నెట్స్‌లో సుదీర్ఘంగా బ్యాటింగ్ చేశాడు. అయితే చివరి టీ20లో రాహుల్ అదరగొట్టడంతో మయాంక్‌కు అరంగేట్రం చేసే అవకాశం వస్తుందా చూడాలి. మొదట నెట్స్‌లో భారీ షాట్లు ప్రాక్టీస్ చేసిన టీమ్ఇండియా అనంతరం ఫీల్డింగ్‌పై దృష్టిపెట్టింది. టీ20 సిరీస్‌లో చెత్త ఫీల్డింగ్‌తో విమర్శలు మూటగట్టుకున్న మనవాళ్లు.. వన్డేల్లో అలాంటి పొరపాట్లు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా క్యాచింగ్ ప్రాక్టీస్ చేశారు. మరోవైపు వెస్టిండీస్ ప్లేయర్లు కూడా సాధన కొనసాగించారు.

# కష్టాల్లో కివీస్

- ఆస్ట్రేలియాతో డే అండ్ నైట్ టెస్టు

**పెర్త్:** హ్యాట్రిక్ సెంచరీల హీరో లబుషేన్ (143; 18 ఫోర్లు, 1 సిక్స్) పోరాటానికి.. పేసర్ స్టార్క్ (4/31) మెరుపులు తోడవడంతో న్యూజిలాండ్‌తో జరుగుతున్న డే అండ్ నైట్ టెస్టులో ఆస్ట్రేలియా మంచి స్థితిలో నిలిచింది. కంగారూలు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో చెలరేగడంతో శుక్రవారం ఆట ముగిసే సమయానికి కివీస్ 32 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 109 పరుగులు చేసింది. కెప్టెన్ కేన్ విలియమ్సన్ (34), రాస్ టేలర్ (66 బ్యాటింగ్; 8 ఫోర్లు) మినహా మిగిలిన వారంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. రావెల్ (1), లాథమ్ (0), నికోల్స్ (7), వాగ్నర్ (0) ఏమాత్రం ప్రభావం చూపలేకపోయారు. చేతిలో 5 వికెట్లు ఉన్న న్యూజిలాండ్.. ప్రత్యర్థి తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 307 పరుగులు వెనుకబడి ఉంది. టేలర్‌తో పాటు వాట్లింగ్ (0) క్రీజులో ఉన్నాడు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 248/4తో రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా చివరకు 416 పరుగులకు ఆలౌటైంది. లబుషేన్ (143) క్రితం రోజు స్కోరుకు 33 పరుగులు జోడించి వెనుదిరిగితే.. హెడ్ (56), పైన్ (39), స్టార్క్ (30) విలువైన పరుగులు జోడించారు. కివీస్ బౌలర్లలో సౌథీ, వాగ్నర్ చెరో 4 వికెట్లు పడగొట్టారు.

## జాతీయస్థాయి స్కేటింగ్ టోర్నీకి జ్ఞానేంద్ర

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి:** జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు రాష్ట్రానికి చెందిన జ్ఞానేంద్ర ఎలకొండ ఎంపికయ్యాడు. ఈ నెల 25వ తేదీ నుంచి బెలగావి(కర్ణాటక)లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం తరపున జ్ఞానేంద్ర బరిలోకి దిగుతాడు.

**సత్తాచాటిన శ్రీవిజ్ఞ:** 65వ ఎస్‌జీఎఫ్ పోటీలకు రాష్ట్ర యువ స్కేటర్ శ్రీవిజ్ఞ ఎంపికైంది. హైదరాబాద్‌లో తాజాగా ముగిసిన అంతర్ జిల్లా స్కేటింగ్ పోటీల్లో శ్రీవిజ్ఞ సత్తాచాటింది. అండర్-14 విభాగంలో బరిలోకి దిగిన విజ్ఞ..స్వర్ణ పతకంతో సహా, రజత పతకాలను సొంతం చేసుకుంది. 57వ జాతీయ ఆర్ఎస్ఎఫ్ఐ పోటీల్లో కూడా శ్రీ విజ్ఞ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనుంది.

# సింధుకు ఓదార్పు విజయం

**గెలుపుతో సీజన్ ముగించిన భారత స్టార్**

**వరల్డ్ టూర్ ఫైనల్స్ నుంచి నిష్క్రమణ**

**గ్వాంగ్‌జూ:** భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో ఓదార్పు విజయం దక్కింది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలో దిగిన తెలుగమ్మాయి ఇప్పటికే వరుస పరాజయాలతో సెమీస్ రేసు నుంచి నిష్క్రమించగా.. శుక్రవారం జరిగిన చివరి మ్యాచ్‌లో విజయం సాధించింది. నామమాత్రపు పోరులో ప్రపంచ చాంపియన్ సింధు 21-19, 21-19తో హె బింగ్ జియావో (చైనా)పై నెగ్గింది. ఈ ఏడాది ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మినహా.. ఒక్క టోర్నీలోనూ స్థాయికితగ్గ ప్రదర్శన చేయలేకపోయిన సింధు.. సీజన్ ముగింపు టోర్నీలోనూ అదే తడబాటు కొనసాగించింది. వరల్డ్ టూర్ ఫైనల్స్ గ్రూప్-ఏలో భాగంగా తొలి రెండు మ్యాచ్‌ల్లో యమగుచి (జపాన్), చెన్ యూ ఫీ (చైనా) చేతిలో పరాజయం పాలై సెమీస్ అవకాశాలను కోల్పోయిన సింధు ఆఖరి మ్యాచ్‌లో బింగ్ జియావోపై నెగ్గినా ఫలితం లేకపోయింది. అయితే ఈ పోరులో సింధు మునుపటి వాడి కనబర్చడం ఒక్కటే కాస్త ఉపశమనం కలిగించే అంశం. తొలి గేమ్ ఆరంభంలో ఆత్మరక్షణలో పడిపోయిన సింధు.. ఒక దశలో 9-18తో పరాజయానికి చేరువైంది. ఈ దశలో అసామాన్య పోరాటం కనబర్చిన పీవీ.. వరస పాయింట్లతో విజృంభించింది. ప్రత్యర్థికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా 9 పాయింట్లు చేజిక్కించుకొని 18-18తో స్కోరు సమం చేసింది. అదే జోరులో మరో మూడు పాయింట్లు ఖాతాలో వేసుకొని 21-19తో గేమ్‌ను సొంతం చేసుకుంది. బింగ్ జియావో ఎడమ చేత్తో కొట్టిన బలమైన స్మాష్‌లకు.. సింధు అంతే బలమైన రిటర్న్‌లతో బదులిచ్చింది. తొలి గేమ్ విజయం ఇచ్చిన ఆత్మవిశ్వాసం రెండో గేమ్ మొదలెట్టిన సింధు.. అదే దూకుడు కొనసాగించి 11-6తో బ్రేక్‌కు వెళ్లింది. విరామం తర్వాత చైనా ప్లేయర్ కాస్త ప్రతిఘటన చూపినా.. తెలుగమ్మాయి దూకుడు ముందు నిలువలేకపోయి వరుస గేమ్‌ల్లో ఓటమి పాలైంది. ఈ విజయంతో సింధు గ్రూప్‌లో మూడో స్థానంతో టోర్నీని ముగించింది. ఇక వచ్చే ఏడాది ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్‌లోనే సింధు బరిలో దిగనుంది.



## ఏంటీ తడబాటు..?

నమస్తే తెలంగాణ క్రీడావిభాగం

**రియో** ఒలిపిక్స్ (2016)లో రజత పతకం సాధించిన పీవీ సింధు.. టోక్యో (2020)లో కచ్చితంగా స్వర్ణం నెగ్గుతుందని యావత్ భారతావణి ఆశించింది. అందుకు తగ్గట్లే ఈ తెలుగమ్మాయి నిలకడైన ఆటతో అభిమానుల అంచనాలను మోస్తూ వచ్చింది. ఏనాడు విజయ గర్వం దరిచేరనివ్వని ఆమె.. గతేడాది కాలంగా సత్తామేరకు ఆడలేకపోతున్నది. టోక్యో ఒలింపిక్స్‌కు ఇంకా ఎక్కువ సమయం లేని నేపథ్యంలో ఆమె తడబాటు కలవరపెడుతున్నది. సరైన సన్నాహకం కోసం చిన్న చిన్న టోర్నీల్లో పాల్గొనకుండా.. ఎంపిక చేసిన టోర్నమెంట్‌లలో మాత్రమే బరిలో దిగినా.. ఫలితాలు మాత్రం అంతంత మాత్రంగానే వచ్చాయి. ఈ ఏడాది ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ నెగ్గడం తప్ప సింధు మెరుపులు పెద్దగా కనిపించలేదు. ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్‌లో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన సింధు.. మలేసియా ఓపెన్‌లో రెండో రౌండ్‌కే పరిమితమైంది.



# INDIAN NAVY

## An Ocean of Opportunities

**10+2 (B.TECH) CADET ENTRY SCHEME (PERMANENT COMMISSION)**

**COURSE COMMENCING – JUL 2020**

Indian Navy invites online application for a four year degree course under the 10+2 (B.Tech) Cadet Entry Scheme from unmarried eligible Male candidates who Passed Senior Secondary Examination (10+2 Pattern) or its equivalent examinations from any Board with at least 70% aggregate marks in Physics, Chemistry and Mathematics (PCM) and at least 50% marks in English (either in Class X or Class XII).

**Age Limit.**

Born between 02 Jan 2001 and 01 Jul 2003 (Both dates inclusive).

**Note:**

(a) Candidates are to register and submit their application on the recruitment website www.joinindiannavy.gov.in from 29 Nov to 19 Dec 2019. To save time during the application submission window, candidates can fill in their details and upload documents in advance.

(b) Online (e-application):- Whilst filling up the e-application, it is advisable to keep the relevant documents readily available to enable correct filling up of personal particulars.

(c) Details are to be filled up as given in the Matriculation Certificate/12th Certificate.

(d) Fields such as e-mail address, mobile number are mandatory fields.

(e) All relevant documents (preferably in original) Date of birth proof (as per 10th /12th certificates), 10th marksheet, 12th marksheet, JEE (Main)-2019 score card (indicating All India Rank) and a recent passport size colour photograph should be scanned in original in JPG/TIFF format, for attaching the same while filling up the application.

(f) If any scanned document is not legible / readable for any reason, the application will be rejected.

(g) Print one copy of online application form and carry it along with original certificates/documents while appearing for SSB interview.

**IMPORTANT –**

(a) The full advertisement regarding detailed information and selection procedure will be published in Employment News dated 23 Nov 19 and will also be available on www.joinindiannavy.gov.in. The candidates can apply 29 Nov to 19 Dec 2019. It is advisable to apply early, to avoid network congestion on last date.

(b) Please read the instructions given on the website carefully before finally submitting your online application.

(c) Your application is subject to subsequent scrutiny. The application can be rejected, if found INELIGIBLE/INVALID at any point of time.

(d) After closing of online application, no request will be entertained for amendment in the uploaded documents.

(e) Your candidature will be cancelled if any declaration is found wrong at any stage of selection process.

(f) The terms and conditions, given in this Advertisement, are subject to change and should, therefore, be treated as guidelines only.

**Apply online through QR Code**
Step1: Download QR Code Scanner App
Step2: Open QR Code Scanner App and Scan it
Step3:Open URL & follow the instructions

davp 10701/11/0029/1920


మన కరీంనగర్‌లో
X'MAS FESTIVE SALE
upto 50% OFF
క్రిస్మస్‌కై సరికొత్త స్టాకుతో...
సౌత్ ఇండియా షాపింగ్ మాల్
ఉస్మాన్‌పుర, కరీంనగర్.
ఫోన్: 0878-224 0225
ధర్మవరం, కంచి, ఆరణి, పోచంపల్లి, ఉప్పాడ,
కోయంబత్తూర్, గద్వాల్, కేరళల నుండి
ప్రత్యేకశ్రేణి పట్టు చీరలు
మీ మనసుకునచ్చే డిజైనర్ శారీస్, డ్రెస్ మెటీరియల్స్, క్యాటలాగ్,
హైఫ్యాన్సీ శారీస్ ఇంకా మరెన్నో...
Laxmipati Sarees Catalogue Saree 2 ₹ 1295
బెనారస్ చందేరి పట్టు కాంజీవరంపట్టు బగల్‌పురి పట్టు
పైఠాని పట్టు సంబల్‌పురి పట్టు కలంకారి పట్టు పటోల పట్టు
₹16650 11995
₹14295 9950
₹8150 1950
₹4450 3295
₹4244 2750
₹2750 1995
₹1950 1495
₹1650 1295
MENS' WEAR
Raymond Combo Pack ₹949 50% OFF
FLAT 50% OFF
Turkey silk saree 3 ₹599
Sana silk saree 2 ₹595
Black Beauty Silk Saree 3 ₹500
Ladies Jeggings 2 ₹695
Ladies Duppattas 4 ₹500
Buy3 Get2 Free
FLAT 20% OFF
Buy2 Get2 Free
Buy2 Get1 Free
Buy1@ 20% OFF
Banaras Lehenga ₹1650 995
Ladies Kurtis 2 ₹545
Patiyala Dress 2 ₹1395
Renial silk sarees 3 ₹500
Dress Material 3 ₹999
*Conditions apply
24X7 ONLINE SHOPPING VISIT www.SISMO.in


జంటనగరాలలోనే
అతి తక్కువ ధరలతో
క్రిస్మస్ షాపింగ్ సందడి
2 ₹333
2 ₹444
2 ₹555
2 ₹666
2 కుర్తీలు ₹400
5 లెగ్గింగ్‌లు ₹500
2 డ్రెస్ మెటీరియల్స్ ₹600
2 సల్వార్ సూట్స్ ₹1200
2 కాటన్ ఫ్రాక్స్ ₹333
3 కుర్తీలు ₹555
2 టి-షర్ట్స్ ₹555
3 ట్రాక్ పాంట్స్ ₹555
3 జీన్స్ ₹999
3 కాటన్ ట్రౌజర్స్ ₹999
4 ఫార్మల్ పాంట్స్ ₹999
3 ట్రాక్ పాంట్స్ ₹999
5 కేజువల్ షర్ట్స్ ₹999
5 ఫార్మల్ షర్ట్స్ ₹999
1 బ్లేజర్ ₹999
5 టి-షర్ట్స్ ₹999
క్రిస్మస్ ప్రత్యేక కలెక్షన్ పై
సరికొత్త డిజైన్లలో
మనసుదోచే
ఫెస్టివ్ కలెక్షన్స్
66% వరకు
భారీ తగ్గింపు
CHRISTMAS CELEBRATIONS
*Conditions apply
The CHENNAI SHOPPING MALL
Hyderabad & Secunderabad
VAN HEUSEN Allen Solly Levi's CLASSIC POLO LOUIS PHILIPPE mufti Arvind LINEN CLUB Grasim LINEN VOGUE
WHITE HOUSE PAN AMERICA TWILLS KILLER DUKE OCM DIGJAM Raymond

నమస్తే తెలంగాణ /nt.zindagi
WWW.NTNEWS.COM
# జిందగీ
శనివారం 14 డిసెంబర్ 2019




## @34 నిర్మలా సీతారామన్

ప్రస్తుత కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరో ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. ఫోర్బ్స్ అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో ఒకరిగా నిలిచారు. తొలిసారి ఫోర్బ్స్ జాబితాలో 34వ సానం సంపాదించుకున్న నిర్మలా సీతారామన్‌కు దేశమంతా అభినందనలు తెలుపుతున్నది. క్వీన్ ఎలిజబెత్-2, ఇవాంకా ట్రంప్ కన్నా ముందుస్థానంలో మన నిర్మలా సీతారామన్ ఉండడం గమనార్హం. తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జన్మించిన సీతారామన్.. మన తెలుగింటి కోడలు. భర్త పరకాల ప్రభాకర్. ఢిల్లీలోని జేఎన్‌యూ నుంచి ఎంఫిల్ చేశారు. భారతదేశం నుంచి పూర్తిస్థాయిలో రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళ ఈమె. గతంలో జాతీయ మహిళా కమిషన్ చైర్మన్‌గా పనిచేశారు. అప్పుడు మహిళలకు 33శాతం రిజర్వేషన్ తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న సీతారామన్.. దేశ ఆర్థికాంశాల్లో కూడా తనదైన ముద్రవేస్తున్నారు.

## @1 ఏంజెల మెర్కెల్

జర్మనీ మొదటి మహిళా చాన్స్‌లర్. 2005లో బాధ్యతలు స్వీకరించి నాలుగో దఫా కొనసాగుతున్నారు. 2021 నాటికి మరో దఫా పదవి స్వీకరించనని ప్రకటించారు మెర్కెల్. జర్మనీ ఆర్థిక సంక్షోభం నుంచి వృద్ధి చెందడానికి మెర్కెల్ కీలకంగా పని చేశారు. బ్రెగ్జిట్ ప్రభావాన్ని ఎదుర్కొంటూ సాగుతున్న ప్రభుత్వంలో మెర్కెల్ దృఢంగా ఉన్నారు. 2018లో ఫోర్బ్స్ విడుదల చేసిన 'శక్తిమంతులజాబితా'లో ఆమె అత్యంత శక్తిమంతమైన నాలుగో స్థానంలో ఉన్నారు. 2019లో విడుదలైన 'శక్తిమంతులైన మహిళల జాబితా'లో మొదటి స్థానంలో నిలిచారు. జర్మనీలోని లెయ్‌ప్జిగ్ యూనివర్సిటీ నుంచి ఫిజికల్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశారు మెర్కెల్. ఈమె ఫోర్బ్స్ అత్యంత శక్తిమంతమైన మహిళ జాబితాలో వరుసగా తొమ్మిదోసారి స్థానం సంపాదించడం విశేషం.

**ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రతీ ఏటా విడుదల చేసే శక్తిమంతమైన మహిళల జాబితాలో మన దేశానికి చెందిన నలుగురు మహిళలకు చోటు దక్కింది. వీరిలో తెలుగు రాష్ట్రాలకు సుపరిచితురాలు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 34వ స్థానంలో నిలిచారు. ఆమెతో పాటుగా హెచ్‌సీఎల్ సీఈవో, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రోషిణి నాడార్ మల్హోత్రా, బయోకాన్ వ్యవస్థాపకులు కిరణ్ మజుందార్ షా, ల్యాండ్‌మార్క్ గ్రూప్ సీఈవో రేణుకా జగిత్యాని (ఎన్ఆర్ఐ) ఉన్నారు. వీరితోపాటుగా ఈసారి ప్రత్యేకంగా నిలిచిన మరికొందరు 'పవర్‌ఫుల్' మహిళలను పరిచయం చేస్తున్నాం. నవతరం వీరిని చూసి ఎదగాలని, స్ఫూర్తి పొందాలని ఈ కథనం.**

# మిమ్మల్ని చూసి ఎదగాలి.. నవతరం

ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రపంచవ్యాప్తంగా బిజినెస్, టెక్నాలజీ, ఫైనాన్స్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, పాలిటిక్స్, ఫిలాంత్రోపి వంటి ఆరు విభాగాల్లో తమదైన ముద్ర వేసిన 100 మంది మహిళలకు 'ఫోర్బ్స్ మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్' జాబితాలో స్థానం కల్పించింది. ఈ జాబితాలో ఉత్తర అమెరికాకు చెందిన వారు 50 మంది ఉన్నారు. ఆసియా పసిఫిక్ ప్రాంతం నుంచి 21 మంది, యూరప్ నుంచి 18 మంది ఉన్నారు. యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి ఐదుగురు జాబితాలో స్థానం దక్కించుకున్నారు. ఈ ఏడాది ఫోర్బ్స్ జాబితాలో 23 మంది కొత్తగా స్థానం పొందారు. వారిలో నిర్మలా సీతారామన్ కూడా ఒకరు. ఎన్విరాన్‌మెంటల్ యాక్టివిస్ట్ గ్రేటా థన్‌బర్గ్ 16 ఏళ్లకే ఈ జాబితాలో స్థానం (100వ స్థానం) దక్కించుకున్నారు. లిస్ట్‌లోని వారందరి కన్నా ఈమె వయసే తక్కువ.

## @54 రోషిణి నాడార్

రోషిణి నాడార్ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈవో. 37 ఏండ్ల ఈమె కంపెనీ విజయపథంలో ముందుకుసాగడానికి వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు. రూ.8,100 కోట్ల డాలర్ల విలువైన కంపెనీని లాభాల బాటలో నడిపిస్తున్నారు. ఈ ఏడాది ఫోర్బ్స్ మ్యాగజైన్ జాబితాలో 54వ స్థానంలో నిలిచారు. రోషిణి పదోతరగతి వరకు ఢిల్లీలో చదువుకున్నారు. కమ్యూనికేషన్‌లో డిగ్రీని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ నుంచి పొందారు. కేరళ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో సోషల్ ఎంటర్‌ప్రైజ్ మేనేజ్‌మెంట్ అండ్ స్ట్రాటజీపై ఎంబీఏ చదివారు. చదువు పూర్తయ్యాక హెచ్‌సీఎల్ కంపెనీలో మామూలు ఉద్యోగిగా చేరారు. ఏడాది తర్వాత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం హెచ్‌సీఎల్ కార్పొరేషన్ సీఈవోగా కూడా వ్యవహరిస్తున్నారు. ఫిలాంత్రోఫిలో ఉన్నత విద్యనభ్యసించిన రోషిణి తన తల్లితో కలిసి అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈమెకు శిఖర్ మల్హోత్రతో పెండ్లి జరిగింది. వీరికి అర్మాన్ అనే కొడుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఎన్డీటీవీ అందించే ప్రతిష్ఠాత్మక 'యంగ్ ఫిలాంత్రోఫిస్ట్' పురస్కారాన్ని 2014లో అందుకున్నారు.

## @65 కిరణ్ మజుందార్ షా

ఈ ఏడాది ఫోర్బ్స్ జాబితాలో 65వ స్థానంలో ఉన్న కిరణ్ మజుందర్ షా.. 2018లో 60వ స్థానం, 2017లో 64స్థానంలో నిలిచారు. 1978లో బెంగళూరులో బయోకాన్ అనే బయోఫార్మాస్యూటికల్ సంస్థను ఏర్పాటు చేశారు. అమెరికాకు చెందిన బయోసైన్స్ సంస్థలు కొన్ని ఆమె కంపెనీకి పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారి సహకారంతో మజుందర్‌షా అమెరికాలో మరొక ఔషధాల తయారీ సంస్థను ఏర్పాటు చేశారు. క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే రెండు రకాల ఔషధాల తయారీకి అమెరికా అనుమతి లభించింది. మొట్టమొదటిసారిగా ఇతర దేశాల్లో భారతదేశానికి చెందిన ఓ బయోఫార్మా సంస్థను ఏర్పాటు చేసిన ఘనత ఈమెకే దక్కింది. చిన్న షెడ్డులో కేవలం రూ.10వేలతో మొదలు పెట్టిన కంపెనీ నేడు వైద్యరంగంలో అగ్రగామిగా మారింది. బయోరంగంలో విశిష్ఠసేవలందించిన ఆమెను ది ఎకనామిస్ట్ అండ్ ఫార్చ్యూన్ సంస్థ 'ఇండియా బయోటెక్ క్వీన్'గా అభివర్ణించింది. న్యూయార్క్ టైమ్స్ పత్రిక 'ఇండియాస్ మదర్ ఆఫ్ ఇన్వెన్షన్' అంటూ కొనియాడింది. 2005లో పద్మ భూషణ్ తోపాటు ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు అందుకున్నారు. బల్లారత్ విశ్వవిద్యాలయం ఆమెకు గౌరవడాక్టరేట్ అందించింది.

## @2 క్రిస్టీన్ లగార్డ్



ఫ్రాన్స్‌కు చెందిన క్రిస్టీన్ లగార్డ్ యూరోపియన్ సెంట్రల్‌బ్యాంక్ (ఈసీబీ) అధ్యక్షురాలిగా 2019 నవంబర్ నుంచి క్రిస్టీన్ లగార్డ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. లగార్డ్ ఒక ఫ్రెంచ్ రాజకీయవేత్త, న్యాయవాది. దీనికి ముందు 2011-2019 మధ్య కాలంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి(ఐఎమ్ఎఫ్)కు చైర్, మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. లగార్డ్ ఫ్రాన్స్ ప్రభుత్వంలో వివిధ మంత్రి పదవులు నిర్వహించారు. ఐఎంఎఫ్‌కు నాయకత్వం వహించిన మొదటి మహిళ. 2009 నవంబర్ 16న 'ఫైనాన్షియల్ టైమ్స్' ఆమెను యూరోజోన్‌లో 'ఉత్తమ ఆర్థికమంత్రి'గా పేర్కొన్నది. ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐదేండ్ల కాలానికి 2011 జూన్ 5న ఎంపికవగా.. రెండోసారి 2016 జూలై 5న తిరిగి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు క్రిస్టీన్ లగార్డ్. ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ పదవికి ఎంపికైన తొలిమహిళ లగార్డ్. ఈసీబీ అధ్యక్షురాలిగా తొలి ప్రసంగంలోనే దేశీయ అవకాశాలను అందిపుచ్చుకుంటూ.. మల్టీపుల్ బిజినెస్‌లో దృష్టిపెట్టాలని పిలుపునిచ్చారు. 63 ఏండ్ల లగార్డ్ 'ఫ్రెంచ్ సింక్రోనైజ్డ్ స్విమ్మింగ్ టీమ్'లో సభ్యురాలు. ప్రపంచంలోని అతిపెద్ద న్యాయసంస్థలలో ఒకటైన 'బేకర్ అండ్ ఎంపీ'లో చైర్మన్‌గా పనిచేసిన మొదటి మహిళ.

## @3 నాన్సీ పెలోసి



యునైటెడ్ స్టేట్స్ ప్రతినిధుల సభకు మూడోసారి స్పీకర్‌గా 2019 నవంబర్‌లో నాన్సీ పెలోసి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో 2007 నుంచి 2011 వరకు స్పీకర్ పదవిలో ఉన్నారు. 2019లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా గళం వినిపించిన వారిలో నాన్సీ మొదటి మహిళ. అమెరికా అధ్యక్షుడు తర్వాత అంతటి హోదా(రెండో ర్యాంక్)లో గుర్తింపు తెచ్చుకున్నారు నాన్సీ. 2013లో 'నేషనల్ ఉమెన్స్ హాల్ ఆఫ్ ఫేమ్'లో స్థానం సంపాదించారు. ఆమె 2003 నుంచి హౌస్ డెమొక్రాట్లకు నాయకత్వం వహిస్తున్నారు. 2003-2007 వరకు హౌస్ మైనారిటీ నాయకురాలిగా ఉన్నారు. ఆపై స్పీకర్‌గా ఎన్నికయ్యారు. చిన్నవయసు నుంచే పెలోసి రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారు. ఆమె తండ్రి థామస్ డి అలెశాంద్రోతో పాటు పలు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. అలా నాన్సీకి రాజకీయంపై పట్టు దొరికింది. 79 యేండ్ల నాన్సీకి ఐదుగురు పిల్లలు. ట్రినిటీ వాషింగ్టన్ యూనివర్సిటీలో బ్యాచులర్ ఆఫ్ ఆర్ట్స్/సైన్స్ చేశారు. భర్త ఫ్రాంక్ పెలోసి. ఫోర్బ్స్ ప్రకటించిన ప్రపంచంలోని 100 మంది అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో నాన్సీ పెలోసి మూడవ స్థానంలో నిలిచారు.

## @100 గ్రేటా థన్‌బర్గ్



గ్రేటా స్వీడన్‌కు చెందిన అమ్మాయి. ప్రపంచ వ్యాప్తంగా గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించాలని ఆమె పోరాడుతున్నది. దీని కోసం ఆమె పాఠశాల నుంచి బయటకు వచ్చింది. 2018 'స్కూల్ స్ట్రైక్ ఫర్ క్లైమెట్' అనే ప్లకార్డుతో స్వీడన్ పార్లమెంట్ ఎదుట ఆందోళన చేసింది. ఆమె మద్దతుతో 112 దేశాల్లోని, 1659 పట్టణాల్లో లక్షలాది మంది విద్యార్థులు గ్లోబల్ వార్మింగ్‌పై యుద్ధం ప్రకటించారు. అదే సమయంలో గ్రేటా ప్రపంచ వ్యాప్త మీడియాలో సంచలనంగా మారారు. వాతావరణ భౌగోళిక పరిస్థితులు సాధారణ స్థాయికి రావాలంటే ప్రభుత్వాలు, ప్రజలు కలిసి కృషి చేయాలంటున్నది. అందుకే అందరికీ అవగాహన పెంచేందుకు తన గళాన్ని వినిపిస్తున్నది. '2019 నోబెల్ శాంతి' బహుమతి అందుకోవడానికి ఎంపికైన వారిలో అత్యంత చిన్న వయస్కురాలు. గ్రేటా స్వీడన్‌లో జనవరి 03, 2003న జన్మించింది. తల్లి మలెనా ప్రముఖ గాయకురాలు. తండ్రి స్వాంట్ థన్‌బర్గ్ నటుడు.

## @96 రేణుక జగిత్యాని



దుబాయ్‌లోని ప్రముఖ మల్టీనేషన్ బిజినెస్ సంస్థ 'ల్యాండ్ మార్క్'కు చైర్‌పర్సన్, సీఈఓగా కొనసాగుతున్నారు రేణుక జగిత్యాని. ల్యాండ్ మార్క్ సంస్థను ఆమె భర్త మిక్కీ జగిత్యాని స్థాపించారు. తమిళనాడులోని చెన్నైకి చెందిన వీరి కుటుంబం పలు దేశాల్లో 'ల్యాండ్‌మార్క్' వ్యాపార సామ్రాజాన్ని స్థాపించారు. మిక్కీ మొదట బహ్రెయిన్‌లో ఓ బేబీ సబ్బుల షాపును నెలకొల్పారు. తర్వాత మరో ఆరు షాపులను ప్రారంభించారు. ఆ సమయంలో గల్ఫ్ యుద్ధం జరగడంతో తన వ్యాపారాన్ని దుబాయ్‌కు మార్చారు. అక్కడే 'ల్యాండ్‌మార్క్' పేరుతో ఎలక్ట్రానిక్స్, ఫర్నీచర్, ఫ్యాషన్, బడ్జెట్ హోటల్స్ నెలకొల్పాడు. అలా తన వ్యాపారాన్ని పలు దేశాల్లో విస్తరిస్తూ.. 'ఫోర్బ్స్ బిలియనీర్స్' లిస్టులో స్థానం సంపాదించారు. భర్తతో పాటు 20 యేండ్లుగా వ్యాపార బాధ్యతలను చూసుకుంటూ, కార్పొరేట్ వ్యవస్థలో కొత్త వ్యూహాలను అనుసరిస్తూ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించడంలో రేణుక కీలకంగా వ్యవహరించారు. ప్రస్తుతం ల్యాండ్‌మార్క్ సంస్థ ద్వారా 50వేలకు పైగా ఉద్యోగుల బాగోగులను పర్యవేక్షిస్తున్నారు రేణుక జగిత్యాని.

## @40 ఎలిజబెత్-2



16 స్వతంత్ర సార్వభౌమ దేశాలను పాలిస్తున్న మహారాణి ఎలిజబెత్-2. ఆమె చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్ సుప్రీం గవర్నర్ హోదాలో కూడా కొనసాగుతున్నారు. రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా ఆమె యాక్సిలరీ టెరిటోరియల్ సర్వీస్(సహాయక భూభాగ సేవలో )పనిచేశారు. ఎలిజబెత్ రాణి, ఫిలిప్స్‌లకు నవంబర్ 20, 1947న వివాహమైంది. అనంతరం ఆమె తమ ఆధీనంలోని అన్ని రాజ్యాల్లో బహిరంగంగా రాణిగా ప్రకటించబడ్డారు. 1977లో ఎలిజబెత్ తన పట్టాభిషేక రజతోత్సవాన్ని జరుపుకున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లో అత్యధిక కాలం పాలన సాగించిన చక్రవర్తుల్లో మూడో వ్యక్తిగా ఆమె గుర్తింపు పొందారు. ఎక్కువ కాలం జీవించిన బ్రిటీష్ దేశాధిపతిగా ఎలిజబెత్-2 గుర్తింపు పొందారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు ఆమెకు గౌరవ పురస్కారాలు అందజేశాయి. రాణి ఎలిజబెత్-2 ఫోర్బ్స్ జాబితాలో 40వ స్థానంలో నిలిచారు.

## @42 ఇవాంక ట్రంప్



38 ఏండ్ల ఇవాంక పెన్సిల్వేనియా యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో గ్రాడ్యుయేషన్ చదివారు. నాలుగైదు భాషల్లో ఆమెకు పట్టున్నది. అమెరికా అధ్యక్షుడికి కుమార్తెగా, సలహాదారుగా విధులు నిర్వహిస్తున్నారు. మొదట ఆమె ఓ రియల్ ఎస్టేట్ సంస్థలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా పని చేశారు. ఆ తర్వాత తన తండ్రి వ్యాపార సంస్థ అయిన 'ది ట్రంప్ ఆర్గనైజేషన్'లో ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. 'ది ట్రంప్ ఆర్గనైజేషన్' గ్రూప్‌లో 500 రకాల వ్యాపార సంస్థలున్నాయి. వీటిలో 250 సంస్థలు ట్రంప్ పేరుతోనే పలు వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇవాంక 'చాయ్ లైఫ్‌లైన్' పేరుతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి క్యాన్సర్ బాధితులకు సాయం అందిస్తున్నారు. ఫ్యాషన్ రంగంపై ఆసక్తితో ఇవాంక మోడల్‌గా మారింది. పలు టెలివిజన్‌రియాలిటీ షోల్లో కనిపించింది. జ్యువెలరీతోపాటు దుస్తుల్లోనూ సరికొత్త డిజైన్లు అందిస్తున్నది. ఈ సంస్థ ద్వారా కొన్ని కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తున్నది. ఎక్కువమంది మహిళలకు ఉపాధి కల్పిస్తూ అవసరమైన ప్రోత్సాహాన్నిస్తున్నారు. ఫోర్బ్స్ జాబితాలో 42వ ర్యాంకు వచ్చింది.

# ఇయర్‌ఫోన్స్ వాడితే ప్రమాదమా?



- వాహనాల మీద వెళ్లే సమయంలో ఈయర్ ఫోన్స్ పెట్టుకోవడం మంచిది కాదు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ.
- చెవులు ఒక స్థాయి వరకు మాత్రమే శబ్దాన్ని వినగలవు. ఆ స్థాయి శబ్దం దాటి ఎక్కువ సమయం విన్నా చెవి నరాలు ఇబ్బందికి గురవుతాయి. అత్యధిక శబ్దం రావడం వల్ల చెవి నరాలు వైబ్రేట్ అయ్యి అవి వాటి పనిని సక్రమంగా నిర్వర్తించలేవు.
- ఒకరి ఇయర్ ఫోన్స్ మరొకరు వాడడం కూడా మంచిది కాదు. ఎందుకంటే ఒకరి చెవిలోని ఇన్‌ఫెక్షన్ మరొకరి చెవికి సోకే అవకాశం ఉన్నది. దీంతో లేనిపోని జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువ. బడ్స్ ఉన్న ఇయర్ ఫోన్స్ వాడడం మంచిది. బడ్స్‌ను కనీసం వారంలో ఒక్కసారైనా శుభ్రపర్చాలి. దానివల్ల ఇన్‌ఫెక్షన్ రాకుండా ఉంటుంది.
- 15 నిమిషాల కంటే ఎక్కువ సమయం ఇయర్ ఫోన్స్ వాడకూడదని అలా వాడాల్సి వస్తే మధ్యమధ్యలో కొంత బ్రేక్ ఇవ్వాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. లేకుంటే వినికిడి, మెదడుకు సంబంధించిన సమస్యలు వస్తాయని వారు చెబుతున్నారు.

# విజయానికి వైకల్యం అడ్డుకాదు

ఈమె పేరు ఇమాన్ జవాన్. బాల్యంలో డైస్లెక్సియాతో బాధపడింది. తన తోటి పిల్లలంతా ఆడుతూ పాడుతూ హాయిగా చదువుకుంటుండేవారు. ఆమె మాత్రం ఏ పనిలోనూ చురుగ్గా ఉండేదికాదు. అర్థం చేసుకోలేకపోయేది. ఆమె పరిస్థితి తెలియని వారివద్ద ఉండేందుకు ఇష్టపడదు. ఇమాన్ తల్లి ఒకరోజు స్నేహితురాలి సలహాతో పంచగానిలోని బోర్డింగ్ స్కూల్లో చేర్పించింది. డైస్లెక్సియాతో బాధపడుతున్న పిల్లలను ఎలా తీర్చిదిద్దాలో అక్కడి ఉపాధ్యాయులకు తెలుసు. అప్పటి నుంచి ఇమాన్ జీవితం మారిపోయింది. అంగవైకల్యాన్ని అధిగమించింది. ముంబైలోని జై హింద్ కాలేజ్‌లో లైఫ్ సైన్సెస్‌లో బ్యాచిలర్ డిగ్రీ చేసింది. సెయింట్ జేవియర్స్ కాలేజీలో ఫోరెన్సిక్ సైన్స్



డిప్లొమా, యూకేలో కార్డిఫ్ విశ్వవిద్యాలయంలో ఎంబీఏ చేసింది. ఇమాన్ మొదట్లో జెనెటిక్ ఇంజినీరింగ్ చదువాలనుకున్నది. కానీ సమయం గడిచేసరికి ఫోరెన్సిక్ సైన్స్ ఎంచుకున్నది. ఆ తర్వాత కొన్నిరోజులు ముంబై పోలీసులతో కలిసి పనిచేసింది. పోలీస్‌లతో రౌండ్లకు వెళ్లడం, వారి బలగాలు ఎలా పనిచేస్తున్నాయి. వారు ఏ విభాగాలకు వెళ్తారు అనే విషయాల గురించి చాలా తెలుసుకున్నది. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ విభాగాల్ని సందర్శించింది. మొత్తానికి పోలీసుల జ్ఞానాన్ని పంచుకున్నది. ఫోరెన్సిక్ శాస్త్రవేత్తగానే జీవించాలనుకోలేదు. జియోపీక్ ఎనర్జీలో బిజినెస్ డెవలపర్‌గా చేరింది. తర్వాత 2011లో ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న సంస్థలలో ఒకటైన సన్యూటీ ఆర్ఈఐను ప్రారంభించింది. ఇది వాణిజ్య, యుటిలిటీ-స్కేల్ పునరుత్పాదక ఇంధన పరిష్కారాలను అభివృద్ధి చేస్తుంది.

# ఫలితం కోసం వేచి చూడాల్సిందే!



- క్రీమ్స్, లోషన్స్ వాడగానే రిజల్ట్స్ కనిపించవు. ఏ బ్యూటీకేర్ ప్రొడక్ట్ వాడినా చర్మంపై ఫలితం రావాలంటే 28 రోజుల సమయం పడుతుంది.
- ఒక్కో స్కిన్ ప్రొడక్టుకు ఒక్కో వెయిటింగ్ పీరియడ్ ఉంటుంది. అప్పటి వరకు ఆ లోషన్ లేదా క్రీమ్ వాడుతూనే ఉండాలి. అప్పుడే అనుకున్న రిజల్ట్స్ వచ్చే అవకాశం ఉంటుంది. క్లెన్సర్‌ను రోజులో ఎన్ని సార్లు రాసినా ఎక్కువ సమయం నిలవదు. ఈ క్రీమ్ చర్మాన్ని శుభ్రపర్చడానికి మాత్రమే పనిచేస్తుంది. పొడి చర్మంతో ఉన్నవారు క్లెన్సర్‌ను నెలరోజులు వాడితే మార్పును గమనించవచ్చు.
- ముడతలతో బాధపడే వారు వాడే సెరమ్ క్రీమ్ కనీసం ఆరు వారాల నుంచి 8 వారాల పాటు వాడాలి. ఈ నిర్ణీత సమయంలో వాడితేనే ఆశించిన ఫలితం కనిపించే అవకాశం ఉంటుందని స్కిన్‌కేర్ నిపుణులు చెబుతున్నారు.

నమస్తే తెలంగాణ
సంపద
[ కరీంనగర్ ]
శనివారం 14 డిసెంబర్ 2019

## 'అపర్ణా' ప్రీమియం కిటికీలు..

ప్రీమియం అల్యూమినియం కిటికీల విభాగంలోకి అపర్ణా కన్‌స్ట్రక్షన్స్ అడుగుపెట్టింది. అల్టెజా పేరుతో విడుదల చేసిన ఈ కిటికీలను తయారు చేయడానికి హాంకాంగ్‌కు చెందిన క్రాఫ్ట్ హోల్డింగ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అశ్విన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రీమియం కిటికీలను తయారు చేయడానికి సంగారెడ్డి వద్ద రూ.50 కోట్లతో ప్రత్యేక యూనిట్‌ను నెలకొల్పుతున్నామని, అది వచ్చే ఏడాది అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రస్తుతం బాచుపల్లి వద్ద ఉన్న యూనిట్‌లోనే నెలకు 75 వేల చదరపు అడుగుల ప్రీమియం కిటికీలను తయారు చేస్తున్నామని వెల్లడించారు. రియల్ ఎస్టేట్ రంగం వినియోగించే అన్ని రకాల వస్తువుల్ని అందించాలన్న కృత నిశ్చయంతో ఉన్నామన్నారు. వచ్చే ఏడాది చివరికల్లా.. ఈ విభాగంలో పది శాతం మార్కెట్ వాటాను అందుకోవాలన్న బృహత్ లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు తెలిపారు. భారత్‌లో వీటికి ఇప్పుడిప్పుడే ఆదరణ పెరుగుతున్నదని, రూ.1,500 కోట్ల స్థాయిలో ఉన్న ఈ పరిశ్రమలో దేశీయ, అంతర్జాతీయ సంస్థలు అధిక వాటాను కైవసం చేసుకున్నాయని వివరించారు. సంయుక్త భాగస్వామ్యంలో ఏర్పాటు చేసిన ఈ వెంచర్‌లో అపర్ణా సంస్థకు 74 శాతం, క్రాఫ్ట్‌కు 26 శాతం వాటా ఉందన్నారు. ఈ కిటికీలను హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, ముంబైలలో విక్రయించడానికి స్థానిక రిటైలర్లతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. బెంగళూరులో ప్రత్యేక డిజైన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు.




# పదేండ్లు..5000 కోట్లు

- 'రియల్' మార్క్.. ఆర్క్
- 55 ప్రాజెక్టులు పూర్తి
- నిర్మాణంలో ఎనిమిది..
- 50 లక్షలకు పైగా చ.అ.ల నిర్మాణం

**'సరిగ్గా 30 ఏండ్ల క్రితం.. మొట్టమొదటి కాంట్రాక్టు వచ్చింది. ఎలాగైనా పూర్తి చేయాలన్న లక్ష్యంతో అంగీకరించా. హైదరాబాద్ నుంచి భానూరు దాకా బండి మీద వెళ్లేవాడ్ని. నాణ్యతగా చేపట్టడం వల్ల మంచి పేరొచ్చింది. ఇక అక్కడ్నుంచి వెను తిరుగలేదు. ముప్పయ్యేండ్లలో యాభైకి పైగా ప్రాజెక్టుల్ని పూర్తి చేశా. పూర్తయ్యే ప్రతి ప్రాజెక్టు వల్ల ఒకరకమైన సంతృప్తి కలిగేది. నాణ్యతలో రాజీపడకపోవడంతో కొన్నింట్లో నష్టాలొచ్చాయి. అయినా, నిరుత్సాహ పడలేదు. ధైర్యంగా అడుగు ముందుకేయడంతో.. నేడు రూ.100 కోట్ల కంపెనీగా అవతరించా'మని ఆర్క్ గ్రూప్ ఛైర్మన్ గుమ్మి రాంరెడ్డి వివరించారు. రియల్, మౌలిక సదుపాయాల రంగంలో తమ ముప్పయ్యేండ్ల ప్రస్థానం గురించి.. 'సంపద'కు ప్రత్యేకంగా వివరించారు. సారాంశం ఆయన మాటల్లోనే..**




''మొదట కేవలం లక్షన్నర విలువ గల కాంట్రాక్టును భానూరులోని బీడీఎల్‌లో చేపట్టాను. ప్రప్రథమంగా కట్టింది.. ఓ ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్. నేను చూపెట్టిన నాణ్యతను గమనించాకే.. తదుపరి కంట్రాక్టులను కూడా అప్పగించారు. మొత్తం కలిపి కోటి పది లక్షల విలువ గల పనుల్ని అక్కడే పూర్తి చేశాను. కేవలం ధనార్జనే ధ్యేయంగా కాకుండా.. నాణ్యమైన నిర్మాణాల్ని చేపట్టాలన్న లక్ష్యాన్ని మొదట్లోనే నిర్దేశించుకున్నాను. అందుకే, నేను చేపట్టిన ప్రతి కార్పొరేట్, ప్రభుత్వ రంగ సంస్థల భవనాలు, అపార్టుమెంట్లు నాణ్యంగా కనిపిస్తాయి. ఓవర్ హెడ్ ట్యాంకులు, ఇన్‌స్టిట్యూషనల్ భవనాలు, ఇంజినీరింగ్ కాలేజీలు, మహీంద్రా గ్రూప్, స్నేడర్ ఎలక్ట్రిక్, జేబీఎం గ్రూపు, అటామిక్ ఎనర్జీ వంటి పారిశ్రామిక భవనాల్ని విజయవంతంగా పూర్తి చేశా. ఆదిభట్లలో టాటా బోయింగ్ ఎయిరోస్పేస్ ప్రాజెక్టు, టాటా లాక్‌హీడ్ మార్టిన్, టాటా సికోర్స్కీ, జీఈ వంటి కట్టడాల్ని చేపట్టాం. ఇలా, ఇప్పటివరకూ యాభై లక్షలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో పలు ప్రాజెక్టుల్ని విజయవంతంగా పూర్తి చేశాం. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, తమిళనాడు, కర్ణాటకల్లో కార్యకలాపాల్ని నిర్వహిస్తున్నాను.

- ఇప్పటివరకూ రిఫరల్స్ మీదే నిర్మాణాల్ని చేపట్టాను. స్థల యజమానులే స్వయంగా వచ్చి భూములను ఇవ్వడం వల్ల నివాస సముదాయాల్ని సకాలంలో పూర్తి చేయగలిగాను. ఇక నుంచి తమ వ్యాపార దృక్పథాన్ని మార్చాలనే నిర్ణయానికొచ్చాను. ఇక నుంచి మార్కెట్లోకి నేరుగా వెళ్లాలని.. విలువలను మర్చిపోకుండా వ్యాపారాన్ని చేపట్టాలని భావిస్తున్నాను. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, భారతదేశమంతటా విస్తరించాలనే బృహత్ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకున్నాను. 2030 నాటికి ఆర్క్ సంస్థను రూ.5 వేల కోట్ల కంపెనీగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాను.

- కేవలం బిల్డింగులు, కాంక్రీటు స్ట్రక్చర్లను నిర్మించడమే కాకుండా.. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యాక్రమాల్ని క్రమం తప్పకుండా నిర్వహించడానికి ఆర్క్ ఫౌండేషన్ ఏర్పాటు చేశా. పేద విద్యార్థులకు చదువులు చెప్పించడం, సైకిళ్లు, ల్యాప్ టాప్లను అందించడం వంటివి క్రమం తప్పకుండా చేపడుతున్నా. మనకెంతో ఇచ్చిన సమాజానికి తిరిగి ఎంతో కొంత ఇవ్వాలన్న లక్ష్యంతో చేస్తున్న సేవా కార్యక్రమాల్ని విస్తరించాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నా. ముప్పయ్యేండ్లలో మేం విలువలతో కూడిన వ్యాపారాన్ని చేసినట్లే.. 2030 నాటికి 5 వేల కోట్ల లక్ష్యానికి చేరుకోవాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి వడివడిగా అడుగులు ముందుకేస్తున్నాం. ప్రస్తుతం రూ.100 కోట్లుగా ఉన్న తమ సంస్థ.. ఏడాదికల్లా రూ.200 కోట్లకు చేరుకుంటుంది. అలా, ప్రతిఏటా సంస్థను అభివృద్ధి పథంలోకి తీసుకెళతామన్న ఆత్మవిశ్వాసం మాలో ఉంది.''



### వ్యాపారంతో సమాజసేవ

ఆర్క్ సంస్థ విజయం పట్ల, గత 30 ఏండ్లుగా తాము అధిరోహించిన శిఖరాల పట్ల ఎంతో గర్వంగా ఉన్నాం. తమ ఉద్యోగుల అంకితభావం, తమపై వినియోగదారులకు ఉన్న నమ్మకంతోనే ఇది సాధ్యమైంది. పారదర్శకత కలిగి ఉండటంతోపాటు గృహ కొనుగోలుదారుల, అమ్మకందారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు తమ సంస్థను విస్తరించడానికి శ్రమిస్తున్నాం. రానున్న రోజుల్లో తమ సంస్థ మరిన్ని విజయాలను అందుకుంటుంది. కార్పొరేట్, ప్రభుత్వ సంస్థలు, నివాస ప్రాజెక్టులకు ప్రతిష్ఠాత్మక నిర్మాణాలను అందించాలనే తమ నిబద్ధతకు నిదర్శనమని చెప్పొచ్చు. రానున్న రోజుల్లో అటు వ్యాపారంతో పాటు ఇటు సమాజ సేవ కూడా చేయాలన్న ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం.

–గుమ్మి మేఘన, సీఈవో, ఆర్క్ గ్రూప్

## ప్రీలాంచ్‌లో కొనొద్దు..

ప్రీ లాంచ్.. సాఫ్ట్ లాంచ్ అంటూ కొందరు డెవలపర్లు నేటికీ ప్లాట్లు, ఫ్లాట్లు, విల్లాలను విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారు. రేటు తక్కువ అంటూ అమాయక కొనుగోలుదారులను బుట్టలో వేసుకుంటున్నారని తెలంగాణ రెరా అథారిటీ అంటున్నది. రెరాలో నమోదు చేసుకోకుండా.. భూమిపూజ పేరిట తక్కువ ధరకే ప్లాట్లు, ఫ్లాట్లు అంటూ మోసపూరితమైన ప్రకటనల్ని గుప్పిస్తున్నారని.. ఇలాంటి ప్రాజెక్టుల్లో ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయకూడదని రెరా హెచ్చరిస్తున్నది. కొందరు ప్రమోటర్లు తెలివిగా ఏం చేస్తున్నారంటే.. ఆరంభంలో రూ.5 లక్షలు లేదా రూ.10 లక్షలు తీసుకుని ఫ్లాట్‌ను కేటాయిస్తున్నామని అంటున్నారు. తీరా, కొంతకాలమయ్యాక రేటు పెరగడంతో ఆశ పెరిగి.. ఎలాగోలా సొమ్ము వెనక్కి తీసుకోవాలంటూ బెదిరిస్తున్నారు. ఈ తరహా మోసానికి గురైన ప్రమోటర్లు రెరా అథారిటీని సంప్రదిస్తున్నారు. అందుకే, ముందస్తు కొనుగోళ్ల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలంగాణ రెరా అథారిటీ సూచిస్తున్నది.



### ప్రకటనల్లో రెరా వెబ్‌సైటు తప్పనిసరి..

రెరా నుంచి అనుమతి తీసుకోకుండా ప్రీ లాంచుల కింద ప్లాట్లు, ఫ్లాట్లు అమ్మే ప్రమోటర్లపై సంబంధిత స్థానిక సంస్థలకు చెందిన మున్సిపల్ కమిషనర్లు, గ్రామ పంచాయతీలైతే డిస్ట్రిక్ట్ పంచాయతీ ఆఫీసర్లు చర్యల్ని తీసుకోవాల్సి ఉంటుంది. హెచ్‌ఎండీఏ పరిధిలో దాదాపు 45 మున్సిపాలిటీల్లో ఎక్కువ లేఅవుట్లు పుట్టుకొస్తున్నాయి. రెరా అనుమతి తీసుకోకుండా ప్రకటనలు విడుదల చేసి లేఅవుట్లు, అపార్టుమెంట్లకు షోకాజ్ నోటీసులను సెక్షన్ 3(1) కింద అందజేస్తున్నారు. ఒకవైపు స్థానిక సంస్థల నుంచి ఒత్తిడి పెరగాలి, మరోవైపు రెరా నుంచి ఒత్తిడి ఉంటుంది. కొంతమంది ప్రాజెక్టులను నమోదు చేసిన తర్వాత, ప్రతి ప్రకటనలో డెవలపర్లు రెరా రిజిస్ట్రేషన్ నెంబర్, రెరా వెబ్‌సైటు గురించి తప్పనిసరిగా పేర్కొనాలి. ఇలాంటి వారి మీద ప్రాజెక్టు వ్యయంలో ఐదు శాతం జరిమానాను రెరా అథారిటీ వసూలు చేస్తున్నది. కొనుగోలుదారులు, ప్రమోటర్ల వద్ద నెలకొనే వివాదాలను పరిష్కరించేందుకు రెరా అథారిటీ ప్రత్యేకంగా డిస్ప్యూట్ రిజల్యూషన్ ఫోరంను ఏర్పాటు చేసింది. ఇందుకు సంబంధించి అతిత్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశమున్నది.

### ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వచ్చినా సరే..

2017 తర్వాత అనుమతి తీసుకుని.. అపార్టుమెంటును పూర్తి చేసి.. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వచ్చి కొనుగోలుదారులకు అప్పగించినా సరే.. రెరా వద్ద ఆయా ప్రాజెక్టులను నమోదు చేసుకోవాలి. ఐదేండ్ల వరకూ స్ట్రక్చర్ లయబిలిటీ ఉంటుంది కాబట్టి, తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిందే. టీఎస్ రెరా రిజిస్ట్రేషన్ ఉన్నదా? లేదా? అన్నది చూశాకే కొనుగోలు చేయాలి. రెరాలో నమోదు కాని ప్రాజెక్టుల్లో కొనుగోలు చేసిన తర్వాత.. ఎలాంటి సమస్యలు ఎదురైనా పరిష్కరించడం కష్టమవుతుందని గుర్తుంచుకోవాలి.

## నకిలీ ఆర్కిటెక్టులతో జాగ్రత్త

**ఆర్కిటెక్చర్ కోర్సు చేయకుండానే.. కొందరు కాంట్రాక్టర్లు, ఇంటీరియర్ డిజైనర్లు.. తమ హంగూ, ఆర్భాటాన్ని చూపెడుతూ.. ఆర్కిటెక్టులుగా చెలామణి అవుతున్నారు. వీరు చేసే తప్పిదాల వల్ల అసలైన ఆర్కిటెక్టులకు చెడ్డ పేరొస్తుంది. ఏదైనా భవనంలో సమస్య తలెత్తితే, అది ఆర్కిటెక్టు పొరపాటు అని అందరూ అంటున్నారే తప్ప.. ఆ వ్యక్తి అసలైన ఆర్కిటెక్టా? కాదా? అనే విషయాన్ని ఎవరూ ఆలోచించడం లేదు. కాబట్టి, ఇక నుంచి మీరు ఇల్లు నిర్మించాలనే నిర్ణయానికి వచ్చాక.. మీ బిల్డింగ్ డ్రాయింగ్ గీసే వ్యక్తి సిసలైన ఆర్కిటెక్టా? కాదా? అనే విషయాన్ని పక్కాగా తెలుసుకున్నాకే తుది నిర్ణయం తీసుకోండి.**



కొంతకాలం నుంచి మన దేశంలో పూర్తి స్థాయి ఆర్కిటెక్చర్ కోర్సు చేయకుండానే.. కొందరు వ్యక్తులు తాము ఆర్కిటెక్టులని చెప్పుకుంటున్నారు. ప్రభుత్వం అనుమతించిన లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్లు, ఇంజినీర్లు, సర్వేయర్లు భవనాలకు సంబంధించిన డ్రాయింగులు చేయవచ్చు. భవనాల పర్యవేక్షణ బాధ్యతను చేపట్టొచ్చు. కాకపోతే, సాంకేతికంగా చూస్తే.. వారిని 'ఆర్కిటెక్టు' అని పిలవకూడదు. అవునా? అయితే, ఆర్కిటెక్ట్ అంటే ఎవరు మరి?

### ఐదేండ్లు కోర్సు చేస్తేనే..

మనదేశంలో ఐదేండ్ల పాటు బీఆర్క్ డిగ్రీ పూర్తి చేసిన ప్రతిఒక్కరూ పార్లమెంట్ చట్టం ద్వారా రూపొందించిన 'కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్' వద్ద ఆర్కిటెక్ట్‌గా నమోదు చేసుకోవాలి. అలా నమోదైన వారినే ఆర్కిటెక్టులుగా పిలుస్తారు. లేదా, వారు ప్రొఫెషనల్ ఆర్కిటెక్టులు కాదని అర్థం. ఆర్కిటెక్ట్ కోర్సు పూర్తి చేశాక.. వారివారి అభిరుచిని బట్టి, ల్యాండ్ స్కేప్, ఇంటీరియర్, అర్బన్ డిజైన్, హౌసింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, కన్జర్వేషన్ వంటి వాటిలో మాస్టర్స్ కావొచ్చు. వాస్తవానికి ఆర్కిటెక్ట్ అనే వృత్తినిపుణులు అన్ని రకాల భవనాలను చేపట్టగలరు. కొందరు మాత్రం కొన్ని భవనాల్ని ప్రత్యేకంగా డిజైన్ చేయగలరు.

### ఇంతింత కాదయా..

ఆర్కిటెక్ట్ అంటే ఇంటికి సంబంధించిన డిజైన్లు మాత్రమే అందజేస్తారనేది కరెక్టు కాదు. నిజానికి, ఒక నిర్మాణానికి సంబంధించి వీరు రకరకాల సేవలను అందిస్తారు. స్థలం ఎంపికలో సాయం చేయడమే కాకుండా ఆయా స్థలం ప్రత్యేకతలు, లోటుపాట్లను క్షుణ్నంగా చెబుతారు. క్లయింట్ల అవసరాలను బట్టి డ్రాయింగులను సిద్ధం చేస్తారు. ప్రభుత్వ నిర్మాణ నిబంధనల ప్రకారం నిర్మాణ పనులను చేపడతారు. ఒక ఇంటికి ఎంత ఖర్చవుతుందనే సమాచారాన్ని సిద్ధం చేస్తారు. నిర్మాణం ఎలా ఉంటుందనే అంశాన్ని కళ్లకు అద్దినట్లు చూపెట్టే త్రీడీ నమూనాల్ని రూపొందిస్తారు. అనుమతుల కోసం అవసరమయ్యే భవనాల డ్రాయింగులను తయారు చేస్తారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి అర్హులైన గుత్తేదారుల నుంచి టెండర్లను ఆహ్వానించడం.. వారిలో అర్హులైన వారిని ఖరారు చేయడం, నిర్మాణానికి కావాల్సిన ఫ్లోర్ ప్లాన్లు, ఎలివేషన్లు, సెక్షన్ డిటెయిల్స్ వంటివి రూపొందిస్తారు. నిర్మాణానికి అవసరమయ్యే ఇతర కన్సల్టెంట్లను ఖరారు చేయడం, స్ట్రక్చరల్, ప్లంబింగ్, మంచినీటి సరఫరా, అగ్నిమాపక నిరోధక వంటి వాటికి చెందిన అర్హులైన వారిని ఆర్కిటెక్టులు ఎంపిక చేస్తారు. వీరందరి మధ్య ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లడం ఆర్కిటెక్ట్ బాధ్యత. క్లయింట్ల ఆలోచనలకు తగ్గట్టు.. ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్, ఇంటీరియర్ డిజైనర్లు, హెచ్‌వీఏసీ నిపుణులు, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ వంటి నిపుణుల్ని ఆర్కిటెక్ట్ ఎంపిక చేస్తారు.

- నిర్మాణం జరిగే స్థలాన్ని క్రమం తప్పకుండా సందర్శించడం, డిజైన్ల ప్రకారం నిర్మాణ పనులు జరుగుతున్నాయా లేవా వంటి అంశాల్ని పర్యవేక్షించడం.. ఏవైనా సమస్యలు తలెత్తితే పరిష్కరిస్తుంటారు. నాణ్యమైన భవన నిర్మాణ వస్తు సామగ్రిని గుత్తేదారులు వాడుతున్నారా లేదా వంటివి జాగ్రత్తగా గమనిస్తారు. నిర్మాణాలకు అవసరమయ్యే వస్తువుల్ని కొనిపించడం వంటివీ ఆర్కిటెక్టు బాధ్యత. మొత్తానికి, స్థలం ఎంపిక నుంచి డిజైన్లు ఖరారు చేయడం, నిర్మాణ పనులను పర్యవేక్షించడంతో బాటు నిర్వహణలో ఎలాంటి లోపాలు రానంత వరకూ బాధ్యత వహించేది ఆర్కిటెక్ట్ మాత్రమే. ఒక భవనం నిబంధనలను అనుగుణంగా, మనసుకు నచ్చేలా తీర్చిదిద్దడంలో తనదే కీలక పాత్ర.

## ఓఆర్ఆర్ పరిధిలో టీడీఆర్ ఓకే!



జీవో నెం.330 ప్రకారం.. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏలు జారీ చేసిన టీడీఆర్ సర్టిఫికెట్లను ఆయా ప్రాంతాల పరిధిలో మాత్రమే వినియోగించుకోవాలి. కాకపోతే, వీటిని ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో కూడా వినియోగించుకునేందుకు అనుమతించాలని తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ సభ్యులు హెచ్‌ఎండీఏ అధికారులను కోరారు. డీపీఎంఎస్ ఆన్‌లైన్ విధానం అనుమతించకపోవడం వల్ల తాము టీడీఆర్ ఫైళ్లను అంగీకరించడం లేదని హెచ్‌ఎండీఏ ఇంతకాలం చెబుతూ వస్తున్నది. అయితే, ఓఆర్ఆర్ పరిధిలో వినియోగించుకునే అవకాశమున్న టీడీఆర్ ఫైళ్లను ఆన్‌లైన్‌లో కాకుండా కనీసం మ్యానువల్ విధానంలోనైనా అనుమతించాలని హెచ్‌ఎండీఏ డైరెక్టర్ల దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందిస్తూ వారం రోజుల్లోగా టీడీఆర్ ఫైళ్లను అనుమతిస్తామని తెలిపారు. దీంతో, టీడీఎఫ్ హర్షం వ్యక్తం చేస్తున్నది. హెచ్‌ఎండీఏ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల అటు నిర్మాణ రంగానికి ఇటు స్థల యజమానులకు ఎంతో ఉపయోగం ఉంటుందని టీబీఎఫ్ ఉపాధ్యక్షుడు జేటీ విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు.

## రూ. 40 లక్షల్లోపు ఫ్లాట్లు ఇక్కడే

**భాగ్యనగరంలో స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసుకోవాలని అనుకుంటున్నారా? మరి, మీ బడ్జెట్ కేవలం రూ.40 లక్షలేనా? అయితే, మీలాంటి కొనుగోలుదారుల కోసమే పలు ప్రాంతాల్లో కొందరు డెవలపర్లు అపార్టుమెంట్లను నిర్మిస్తున్నారనే విషయం తెలుసా? మరి, అవి ఎక్కడెక్కడ ఉన్నాయంటే..**

| ప్రాజెక్టు పేరు | ఎక్కడ | నిర్మాణ సంస్థ | ఫ్లాటు విస్తీర్ణం (చ.అలో) | రేటు(లక్షల్లో) |
|---|---|---|---|---|
| రోచిశ్‌మతీ నోవియో హోమ్స్ | ఆదిభట్ల | రోచిశ్మతీ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు | 925 | 34.2 |
| శ్రీ గజానన హోమ్స్ | కొంపల్లి | గజానన హోమ్స్ | 1000 | 37 |
| బండారి బ్లాసమ్స్ | ఘట్‌కేసర్ | లక్ష్మీ ఇన్‌ఫ్రాటెక్ | 1100 | 33 |
| శ్రీవస్త ఎలైట్ | బాచుపల్లి | శ్రీవస్త ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ | 1130 | 36.2 |
| ఆర్‌వీ అక్షోభ్య | బండ్లగూడ | ఆర్‌వీ డెవలపర్స్ | 700 | 39.6 |
| వెంకటాద్రి హైట్స్ | ఘట్‌కేసర్ | వెంచ్యురా హౌసింగ్ ప్రై.లి | 750 | 37.4 |
| నెస్ట్‌కాన్ అస్టర్ | కొంపల్లి | నెస్ట్‌కాన్ షెల్టర్ ప్రై.లి | 1080 | 40 |

★ కేవలం అవగాహన కోసమే. తుది రేటుకు సంస్థను సంప్రదించండి.

# సరికొత్త అటవీ సాధ్యమిలా..

**జపాన్ దేశంలో మిక్స్‌డ్ ప్లాంటేషన్ ప్రారంభమైందని చాలామంది అంటున్నారని.. కానీ, వారి కంటే ముందే హైదరాబాద్‌లో తాము ఈ పోకడకు శ్రీకారం చుట్టామని ప్రగతి గ్రూప్ సీఎండీ జీబీకే రావు తెలిపారు. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ఇటీవల ప్రగతి రిసార్ట్స్‌కు ప్లాటినం అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా ఆయన 'సంపద'తో ప్రత్యేకంగా మాట్లాడుతూ.. తక్కువ విస్తీర్ణంలో అధిక స్థాయిలో మొక్కల్ని పెంచడం ద్వారా సరికొత్త అటవి ప్రాంతం సాక్షాత్కరిస్తుందన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..**

మిక్స్‌డ్ ప్లాంటేషన్ లో భాగంగా.. ప్రతి అడుగుకి ఒక మొక్కను నాటాలి. ఇలా పూలు, పండ్లు, ఇతర మొక్కల్ని విరివిగా నాటినప్పుడే అవి గుబురుగా పెరుగుతాయి. అందులోకి మనుష్యులు కూడా వెళ్లడానికి వీల్లేని విధంగా అభివృద్ధి చేయాలి. మధ్యమధ్యలో పొడువు చెట్లను పెంచాలి. ఇలా, ఓ వినూత్న పద్ధతిలో దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో సరికొత్త అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాం. తెలంగాణ మొత్తం పచ్చదనంతో కళకళలాడటానికి.. ప్రభుత్వమెంతో ప్రతిష్ఠాత్మకంగా హరితహారం చేపడుతోంది. అయితే, హైదరాబాద్ పచ్చదనంతో పరఢవిల్లాలంటే.. గార్డెన్ టౌన్‌షిప్పులకు శ్రీకారం చుట్టాలి. దాదాపు వంద నుంచి రెండు వందల ఎకరాల స్థలంలో.. డెబ్బయ్ ఐదు శాతం విస్తీర్ణంలో పచ్చదనానికి, ఇరవై ఐదు శాతం స్థలంలో నిర్మాణాలు వచ్చేలా వీటిని ఏర్పాటు చేయాలి.

### గ్రీన్ కవర్ పెరగాలంటే..

భాగ్యనగరమంతా కాంక్రీటు జంగిల్లా మారింది. ట్రాఫిక్ రణగొణధ్వనులు.. వాయు, శబ్ద కాలుష్యాలతో.. నగర జీవనం అస్తవ్యస్తంగా మారిపోయింది. 1953లో హైదరాబాద్ చుట్టూ 33.5 శాతమున్న గ్రీన్ కవరేజీ.. ఇటీవల కాలంలో గణనీయంగా తగ్గిపోయింది. కెనడాలో ప్రతి వ్యక్తికి 8,900 చొప్పున మొక్కలు ఉంటే.. మనదేశంలో మాత్రం 27 మొక్కలు మాత్రమే ఉన్నాయి. ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా సంకల్పించింది. అయితే, ఈ ప్రక్రియలో మరింత జోరు పెరగాలంటే నిర్మాణ సంస్థలను భాగస్వామ్యం చేయాలని నిపుణులు అభ్యర్థిస్తున్నారు. ఈ విధానానికి పూర్తి స్థాయి ప్రోత్సాహాన్ని ఇవ్వాలని కోరుతున్నారు. సుస్థిరమైన అభివృద్ధికి చిరునామాగా మారేవిధంగా ఈ గార్డెన టౌన్‌షిప్పులను ఏర్పాటు చేయాలని చెబుతున్నారు. మరి, ఈ పచ్చదనాల పట్టణాల్లో పలు ముఖ్యమైన అంశాలకు ప్రాధాన్యతను కల్పించాల్సిన అవసరముందన్నారు.



- ఉద్యోగం, నివాసం అక్కడే ఉండేలా ఏర్పాట్లు
- పచ్చిక బయళ్లకు స్థానం
- షాపింగ్ మాళ్లు
- కమ్యూనిటీ ఫార్మింగ్,
- గోశాల ఏర్పాటు
- ఫార్మింగ్ షీప్, పౌల్ట్రీ, చేపల కొలను
- పాఠశాలలు
- సౌర విద్యుత్తు
- వర్షపు నీటి సంరక్షణ కేంద్రాలు
- ఔషధ మొక్కల పెంపకం
- పాదాచారుల స్థలం, ఎవెన్యూ ప్లాంటేషన్‌తో కూడుకున్న సైకిల్ మార్గాలు
- సివరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు/ మురుగునీటి వ్యవస్థ
- వ్యర్థ పదార్థాల నియంత్రణ వ్యవస్థ
- వినోద కేంద్రాలు, విశ్రాంతి సదుపాయాలు

### సీఎం ప్రత్యేక కృషి

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తెలంగాణలో గ్రీన్ కవర్‌ను పెంచడానికి ప్రత్యేక శ్రద్ధ చూపెడుతున్నారు. ఈ నేపథ్యంలో, కాంక్రీటు జంగిల్లా మారిన నగరంపై ఒత్తిడి తగ్గాలంటే.. గార్డెన్ టౌన్‌షిప్పులను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రజలు ఒకే స్థలంలో ఉద్యోగం చేసి.. అక్కడ్నుంచి రెండు అడుగులు వేయగానే ఇంటికెళ్లి.. పచ్చదనాల ప్రకృతిలో సేదతీరేలా వీటిని అభివృద్ధి చేయాలి. ఇదో యజ్ఞం తరహాలో చేయాల్సిన ఆవశ్యకత ఉంది.



### సింగిల్ విండో అనుమతి..

ఓఆర్ఆర్ చుట్టుపక్కల నీరు పుష్కలంగా లభించే ప్రాంతాల్లో గార్డెన్ టౌన్‌షిప్పులకు సింగిల్ విండో విధానంలో అనుమతినివ్వాలి. అన్ని ప్రభుత్వ సంస్థల సమన్వయంతో భూమి పత్రాలను అనుసంధానం చేసి.. నామమాత్రపు రుసుము తీసుకుని అనుమతిని మంజూరు చేయాలి. అవసరమైతే పలు ప్రాంతాల్లో హెచ్‌ఎండీఏ ల్యాండ్ బ్యాంకును సిద్ధం చేసి.. ప్రైవేటు సంస్థల ద్వారా గార్డెన్ టౌన్‌షిప్పులను అభివృద్ధి చేయడానికి అవకాశాన్ని కల్పించాలి. పూర్తిగా పచ్చదనానికి పెద్దపీట వేస్తూ.. కార్యాలయాలు, నివాస గృహాలు, షాపింగ్ మరియు వినోద కేంద్రాలను అభివృద్ధి చేయాలి. వీటి సంఖ్య నగరం చుట్టూ పెరిగితే.. ప్రధాన ప్రాంతంపై ఒత్తిడి గణనీయంగా తగ్గడానికి ఆస్కారమున్నది. పైగా, పర్యావరణానికి పెద్దపీట వేసేందుకు ఔషధ మొక్కలు, గోశాల, కమ్యూనిటీ ఫార్మింగ్ వంటితో గార్డెన్ టౌన్‌షిప్పులను రూపొందించాలి.

SULTANPUR
Near Bachupally
hmda Growing Global
VILLA PLOTS
Beside ORR
Opp to Medical Device Park
15min. Drive from Miyapur
Bank Loan 75%
KEYSTONE DEVELOPERS
8688023402
8688021020

## బాలికలతో మంచిగా మెలుగుతాం!

### పాఠశాలల్లో బాలురతో ప్రతిజ్ఞ

### ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వెల్లడి

**న్యూఢిల్లీ:** బాలికలతో మంచిగా ప్రవర్తించేలా.. మహిళలపై నేరాలకు పాల్పడకుండా అన్ని పాఠశాలల్లో బాలురతో ఢిల్లీ ప్రభుత్వం ఇకపై ప్రతిజ్ఞ చేయిస్తుందని సీఎం కేజ్రీవాల్ ప్రకటించారు. శుక్రవారం ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) మహిళల సమావేశాన్ని ఉద్దేశిస్తూ కేజ్రీవాల్ మాట్లాడుతూ.. మహిళలపట్ల చెడుగా ప్రవర్తిస్తే రుకునేదిలేదని తమ ఇంట్లోని మగపిల్లలకు తల్లులు, అక్కలు, చెల్లెల్లు చెప్పాలని కేజ్రీవాల్ సూచించారు. తమ ప్రభుత్వం చదువుకునే బాలురతో కొంత కాలం వరకు క్రమం తప్పకుండా ప్రతిజ్ఞ చేయిస్తుందని ఆయన చెప్పారు. మహిళలతో చెడుగా ప్రవర్తించకూడదని, మర్యాదగా ఉండాలని చదువుకునే బాలికలు కూడా తమ సోదరులకు చెప్పాలని కోరారు. మహిళలను గౌరవించే విషయమై ఒకసారి సోదరులతో మాట్లాడిన తర్వాత ఆ విషయాన్ని తరగతిలో అందరిముందు తెలియజేయాలని సూచించారు. మహిళల రక్షణకు భరోసా కల్పించే చర్యలను తమ ప్రభుత్వం తీసుకున్నదని ఆయన తెలిపారు. చీకటి ప్రాంతాల్లో రెండు లక్షల వీధి దీపాలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మహిళలు బస్సుల్లో భద్రంగా ప్రయాణించేందుకు మార్షల్స్‌ను నియమించామని చెప్తూ.. పోలీసుభద్రతను కేంద్రం పెంచాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు.

## శ్రీవారికి భారీగా విరాళాలు

**తిరుమల:** తిరుమల శ్రీవారికి భారీగా విరాళాలు అందాయి. మూడేండ్లకు సరిపడే రూ.1.20 కోట్లు విలువైన వస్త్రాలను ఓ అజ్ఞాత భక్తుడు విరాళంగా అందించారు. అట్లూరి వెంకటేశ్ అనే భక్తుడు అన్నప్రసాదం పథకానికి రూ.1.05 కోట్లు, సంజయ్ అనే భక్తుడు రూ.51 లక్షలు విరాళంగా ఇచ్చారు. రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రూ.10 లక్షల విరాళాన్ని అందించారు.



## కొమురవెల్లి మల్లన్న కల్యాణానికి ఆహ్వానం

### మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేసిన ఆలయ ఈవో

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో ఈ నెల 22న జరిగే మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ఆహ్వానం అందింది. శుక్రవారం హైదరాబాద్‌లోని అరణ్యభవన్‌లో ఆలయ ఈవో వెంకటేశ్, పూజారులు, ఇతరులు మంత్రిని కలిసి కల్యాణమహోత్సవ ఆహ్వానపత్రికను అందజేశారు.



# ఆ నలుగురిని ఉరితీయండి

- పాటియాలా హౌస్ కోర్టులో నిర్భయ తల్లి పిటిషన్
- బుధవారం నాటికి విచారణ వాయిదా
- అక్షయ్ రివ్యూ పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ సుప్రీంలోనూ నిర్భయ తల్లి పిటిషన్






**న్యూఢిల్లీ:** నిర్భయ దోషులకు వెంటనే ఉరిశిక్ష అమలుచేయాలంటూ నిర్భయ తల్లి ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణను అదనపు సెషన్స్ న్యాయమూర్తి జస్టిస్ సతీశ్‌కుమార్ అరోరా ఈ నెల 18కి వాయిదా వేశారు. నిర్భయ దోషుల్లో ఒకడు అక్షయ్‌కుమార్‌సింగ్ పెట్టుకొన్న రివ్యూ పిటిషన్‌పై ఈ నెల 17న సుప్రీంకోర్టులో విచారణ జరుగనున్నందున.. నిర్భయ తల్లి పిటిషన్‌ను మరుసటిరోజు (బుధవారం) విచారించేలా కోర్టు వాయిదా వేసింది. నలుగురు దోషులను వెంటనే ఉరి తీసేందుకు వీలుగా వారంట్ జారీచేయాలని నిర్భయ తల్లి తన పిటిషన్‌లో కోర్టును కోరారు. ఉరిశిక్ష నుంచి తప్పించుకోవడంలో భాగంగానే వారు రివ్యూ పిటిషన్ అంటూ జిమ్మిక్కులు చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, అక్షయ్‌కుమార్‌సింగ్ పెట్టుకొన్న రివ్యూ పిటిషన్‌ను విచారించవద్దని, తక్షణమే వారికి ఉరిశిక్ష అమలుచేయాలని నిర్భయ తల్లి సుప్రీంకోర్టులో కూడా పిటిషన్ వేశారు. దీనిపైనా ఈ నెల 17న విచారిస్తామని సుప్రీం పేర్కొన్నది. అక్షయ్‌కుమార్‌సింగ్ రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎస్‌ఏ బోబ్డే నేతృత్వంలోని ధర్మాసనం విచారిస్తున్నది. నిర్భయ కేసులో దోషులను గుర్తించేందుకు అక్షయ్, ముఖేశ్, పవన్‌గుప్తా, వినయ్‌శర్మలను పాటియాలా కోర్టులోని న్యాయమూర్తి చాంబర్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రవేశపెట్టగా.. న్యాయమూర్తి వారిని గుర్తించారు. ముఖేశ్ తరఫు న్యాయవాది శుక్రవారం విచారణకు హాజరుకాకపోవడంతో.. విచారణను వాయిదా వేస్తున్నట్టు న్యాయమూర్తి ప్రకటించారు. ముఖేశ్, పవన్‌గుప్తా, వినయ్‌శర్మలు పెట్టుకొన్ని రివ్యూ పిటిషన్లను గత ఏడాది జూలై 9న సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఇటీవల అక్షయ్ క్షమాభిక్ష పిటిషన్‌ను ఢిల్లీ ప్రభుత్వంతోపాటు కేంద్రం కూడా తోసిపుచ్చింది. 2012 డిసెంబర్ 16 అర్ధరాత్రి నిర్భయపై మూకుమ్మడిగా లైంగికదాడి చేయడమేకాకుండా దారుణంగా హింసించి కదులుతున్న బస్సునుంచి కిందికి తోసేశారు. తీవ్రంగా గాయపడిన నిర్భయ దవాఖానలో చికిత్స పొందూ డిసెంబర్ 29న కన్నుమూశారు. ఆరుగురు దోషుల్లో రామ్‌సింగ్ జైలులో ఆత్మహత్యకు పాల్పడగా.. మైనర్ బాలుడిని జువైనల్ హోంకు తరలించి శిక్ష పూర్తవడంతో విడుదల చేశారు. మిగిలిన నలుగురికి కోర్టు 2017లో మరణశిక్ష విధించింది. ప్రస్తుతం నలుగురు నిందితులు తీహార్ జైలులో ఉన్నారు.

### ఉరి తీసేందుకు సిద్ధం

#### మీరట్ జైలు తలారీ పవన్ జల్లాద్ వెల్లడి



**నిర్భయ** కేసులో దోషులను ఉరి తీసేందుకు తాను సిద్ధమని ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జైలు తలారీ పవన్ జల్లాద్ సంకేతాలిచ్చారు. నలుగురు దోషులపై ఉరిశిక్షను అమలు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని వార్తలొచ్చిన నేపథ్యంలో ఇద్దరు తలారీలు కావాలని తమకు తీహార్ జైలు అధికారులు ఈ నెల తొమ్మిదో తేదీన లేఖ రాశారని యూపీ జైళ్లశాఖ అదనపు డీజీ ఆనంద్ కుమార్ ధ్రువీకరించారు. 'ఇద్దరు తలారీలు కావాలని తీహార్ జైలు అధికారులు కోరారు. కానీ లక్నో జైలు తలారీ అనారోగ్యంగా ఉన్నాడు. మీరట్ జైలు తలారీని ఉరిశిక్ష అమలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరాం' అని ఆనంద్‌కుమార్ చెప్పారు. ఈ నేపథ్యంలో మీరట్ జైలు తలారీ పవన్ జల్లాద్ పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడారు. తన తాత కల్లు జల్లాద్ గతంలో ఇందిరాగాంధీని దారుణంగా హత్య చేసిన ఇద్దరు దోషులను ఉరి తీశాడని శుక్రవారం తెలిపారు. 'మీరట్ జైలు అధికారులు అడిగితే నిర్భయ కేసులో దోషులను ఉరితీసేందుకు నేను సిద్ధం. ఇప్పటికైతే నాకు ఎటువంటి ఆదేశాలు రాలేదు. కానీ ఆదేశించిన 24 గంటల్లోపు విధులు నిర్వర్తించేందుకు నేను సిద్ధం. నా తాత కల్లు, తండ్రి బబ్బు కూడా తలారీలుగా పనిచేశారు. ఐదుగురిని ఉరి తీయడంలో నా తాతకు నేను సాయం చేశా. ఉరిశిక్ష అమలుకు ముందు రెండు నుంచి మూడు గంటలు అసలు ఏర్పాట్లు జరుగుతాయి. ముందు నేను ఉరితాడు గట్టిగా ఉందా? లేదా? అన్న సంగతి తనిఖీ చేయాలి. ఉరిశిక్ష అమలు చేసే వేదికను పరిశీలించాలి' అని వెల్లడించారు. అతి క్రూరమైన నేరాలకు పాల్పడిన వారికి ఉరిశిక్ష అమలు చేసేందుకు తనపై ఎటువంటి ఒత్తిడి లేదని స్పష్టం చేశారు.

### డిసెంబర్ 16లోపు శిక్ష అమలు చేయాలి: నిర్భయ తల్లి



**తన కుమార్తెపై** సామూహిక లైంగికదాడి జరిపి దారుణంగా హింసించిన దోషులను డిసెంబర్ 16లోపే (ఘటన జరిగిన రోజు) ఉరితీయాలని నిర్భయ తల్లి డిమాండ్ చేశారు. 'నిందితులకు కోర్టు ఉరిశిక్ష ప్రకటించి రెండున్నరేండ్లు అవుతున్నది. వారి రివ్యూ పిటిషన్లను కూడా తిరస్కరించి ఇప్పటికి 18 నెలలు కావస్తున్నది. అయినప్పటికీ వారిని ఉరితీయలేదు. దోషులను వెంటనే ఉరితీయాలని కోర్టును, ప్రభుత్వాన్ని కోరుతున్నా' అని తెలిపారు.

### కొనసాగుతున్న స్వాతి మలివాల్ దీక్ష



**నిర్భయ** దోషులకు వెంటనే ఉరిశిక్ష అమలుచేయాలంటూ ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ చేపట్టిన దీక్ష 10వ రోజుకు చేరింది. రాజ్‌ఘాట్‌లోని సమతాస్థల్ వద్ద స్వాతి మలివాల్ దీక్ష కొనసాగిస్తున్నారు. కాగా, శుక్రవారం దీక్షాశిబిరాన్ని నిర్భయ తల్లి సందర్శించి స్వాతికి మద్దతు తెలిపారు. నిర్భయకు న్యాయం జరుగాలంటూ స్వాతి మాలివాల్ గత 10 రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. నిర్భయ దోషులకు త్వరగా ఉరిశిక్ష అమలుచేసి స్వాతి మలివాల్ దీక్ష విరమించేలా చూడాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

### త్వరగా ఉరితీయండి: కేజ్రీవాల్

నిర్భయ దోషులను వెంటనే ఉరితీయాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. మరణశిక్షను అమలుచేయడానికి మిగిలిన అన్ని ప్రక్రియలను వెంటనే పూర్తిచేసి వీలైనంత త్వరగా దోషులను ఉరితీయాలన్నారు. యావత్ దేశ ప్రజానీకం నిర్భయకు న్యాయం జరుగాలంటూ.. దోషులను తక్షణమే ఉరితీయాలంటూ కోరుతున్నారని చెప్పారు.



మేడారంలో సమ్మక్క గద్దెను దర్శించుకుంటున్న డీఐజీ ప్రమోద్‌కుమార్

## మేడారంలో పర్యటించిన డీఐజీ

### అమ్మవార్లను తీసుకొచ్చే మార్గాల పరిశీలన

### బందోబస్తు ఏర్పాటుచేస్తామని పూజారులకు హామీ

**తాడ్వాయి(ములుగు):** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో శుక్రవారం వరంగల్ డీఐజీ ప్రమోద్‌కుమార్ పర్యటించారు. ట్రైనీ ఐపీఎస్‌ల బృందంతో మేడారం వచ్చిన ఆయన మొదటగా సమ్మక్క-సారక్క గద్దెలను దర్శించుకున్నారు. అనంతరం గద్దెల ఆవరణలో గల మంచెపైకి ఎక్కి పరిసరాలను పరిశీలించారు. జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సులువుగా అమ్మవార్లను దర్శనం చేసుకునేందుకు చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సంగ్రామ్‌సింగ్ పాటిల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమ్మక్క దేవత కొలువైన చిలకలగుట్ట ప్రధానద్వారం వద్దకు చేరుకుని తల్లి గుట్టపై నుంచి కిందికి తీసుకురావడం, గద్దెలపైకి చేర్చే క్రమంలో, భక్తుల వల్ల పూజారులకు ఇబ్బందులు కలుగకుండా తీసుకునే జాగ్రత్తలను తెలుసుకున్నారు. తల్లిని గద్దెలపైకి తీసుకువెళ్లే మార్గాలను పరిశీలించారు. ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేయడంతోపాటు రోప్‌లతో సిబ్బంది పూజారులపైకి ఎవరూ రాకుండా రక్షణ ఏర్పాటుచేస్తామని తెలిపారు. అనంతరం సారక్క దేవత కొలువైన కన్నెపల్లికి చేరుకునే రహదారితోపాటు తల్లి గుడిని పరిశీలించారు. మొదటగా సారక్క దేవతను దర్శించుకని పూజారి కాక సారయ్యతో మాట్లాడారు. తల్లిని గద్దెలపైకి తీసుకువచ్చే క్రమంలో ఏవైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని, సమస్యలు తమకు చెప్తే తల్లులను గద్దెలపైకి చేర్చేలా బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం కాల్వపల్లి, బయ్యక్కపేట దారులను పరిశీలించారు. ప్రైవేటు వాహనాల్లో వచ్చే భక్తులను ఎక్కడ నిలపుతారని, వారిని ఏ మార్గాల్లో దర్శనానికి పంపుతామని వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ములుగు ఏఎస్పీ సాయిచైతన్య ఉన్నారు.



ఆదిలాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దక్షిణ మధ్య రైల్వే జీఎం గజానన్ మాల్యా

## డిమాండ్ మేరకు సౌకర్యాలు

- దక్షిణ మధ్య రైల్వే జీఎం గజానన్ మాల్యా
- ఆదిలాబాద్ రైల్వేస్టేషన్ సందర్శన

**ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ:** ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి సౌకర్యాలు కల్పిస్తామని దక్షిణ మధ్య రైల్వే జీఎం గజానన్ మాల్యా చెప్పారు. శుక్రవారం ఆదిలాబాద్‌లో ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి రైల్వేస్టేషన్ ఆవరణలో మినీపార్కును ప్రారంభించారు. తర్వాత అధికారులతో సమీక్ష నిర్వహించారు. తిరుగుప్రయాణంలో తలమడుగు స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లాలో రైళ్లకు డిమాండ్ చాలా ఉందని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని చెప్పారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, ఆర్వోబీ, ఆర్‌యూబీ, కొత్త రైళ్లు, పొడిగింపు డిమాండ్ ఉన్నదని పేర్కొన్నారు. పిప్పల్‌కోటి ముద్కేడ్ వరకు ఎలక్ట్రిఫికేషన్ పనులకు టెండర్లు పూర్తిచేశామని, త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. వచ్చే ఏడాది డబ్లింగ్ పనులు పూర్తిచేస్తామని హామీఇచ్చారు. డివిజన్ పరిధిలో 24 మ్యానువల్ రైల్వే గేట్లను త్వరలో ఎత్తివేస్తున్నట్టు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి రైల్వేస్టేషన్‌లో సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్-ఆర్మూర్ లైన్ ఏర్పాటు విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని స్పష్టంచేశారు. రైల్వే జీఎం వెంట నాందేడ్ డీఆర్‌ఎంసింగ్, నాందేడ్ డీఎన్ సజ్జా తదితరులు ఉన్నారు.

# స్మార్ట్‌సిటీ పనుల్లో వేగం పెంచాలి

- మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా రోడ్ల నిర్మాణం
- కరీంనగర్ పట్టణ ప్రజలు సహకరించాలి
- బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల విజ్ఞప్తి



కరీంనగర్‌లో స్మార్ట్‌సిటీ పనులపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ కార్పొరేషన్, నమస్తే తెలంగాణ/కరీంనగర్ రూరల్:** కరీంనగర్‌లో స్మార్ట్‌సిటీ నిధులతో చేపడుతున్న రోడ్లన్నింటినీ వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం స్మార్ట్‌సిటీ పనులపై టౌన్‌ప్లానింగ్, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్మార్ట్‌సిటీలో భాగంగా నగరంలో తొలివిడత కింద ఏడు రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, మాస్టర్‌ప్లాన్ మేరకు రోడ్లను విస్తరిస్తున్నామని వివరించారు. ఈ రోడ్ల అభివృద్ధికి నగరవాసులంతా సహకరించాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో గతంలో మాస్టర్‌ప్లాన్ కంటే ముందే నిర్మించిన ఇండ్ల యజమానులను సంప్రదించి, ఒప్పించి 60 ఫీట్ల మేరకు విస్తరించేలా చర్యలు చేపడుతామని చెప్పారు. స్మార్ట్‌సిటీ పనులకు అనుగుణంగానే రోడ్లను సుందరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్‌రోడ్లు ఎలా ఉంటాయో చూపించేందుకు ప్రతిరోడ్డులోనూ కిలోమీటర్ మేరకు ప్రస్తుతం రోడ్లను వేస్తామని, వీటిని చూసైనా నగరవాసులు రోడ్ల అభివృద్ధి కోసం మాస్టర్‌ప్లాన్ మేరకు ఆక్రమణలను తొలగించుకోవాలని కోరారు. ఈ పనులను వచ్చే జూన్‌నాటికి పూర్తిచేసేలా దృష్టి పెడుతున్నామని చెప్పారు. సమావేశంలో నగర కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్‌ఈ భద్రయ్య, డీసీపీ పురుషోత్తం, టీపీవో శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

### ఆడబిడ్డల సంతోషమే లక్ష్యం

ప్రతి ఆడబిడ్డ సంతోషమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని చింతకుంటలో రూ. 9 లక్షల 60 వేల సీడీపీ, రూ. 14 లక్షల 60 వేల డీఎంఎఫ్‌టీ నిధులతో నిర్మిస్తున్న మహిళా సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి మహిళ ఆత్మగౌరవంతో బతకాలని, ఆర్థిక సాధికారత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి శ్రీలత, జెడ్పీటీసీ సభ్యురాలు పిట్టల కరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్షియల్ కార్పొరేషన్ జేఎండీగా శ్రీనివాసులు



వేముల శ్రీనివాసులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ (ఎస్‌ఎఫ్‌సీ) జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వేముల శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. స్టాంప్‌లు, రిజిస్ట్రేషన్‌శాఖ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న శ్రీనివాసులుకు ఎస్‌ఎఫ్‌సీ జాయింట్ ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్ ఎస్‌ఎఫ్‌సీ జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

## తిరుమలలో వ్యక్తి ఆత్మహత్య

**తిరుమల:** తిరుమలలో గుర్తుతెలియని వ్యక్తి (40) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం 5.30 గంటల సమయంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి కైంకర్యాల కోసం పాలను తీసుకొచ్చే లారీ వచ్చింది. అనంతరం లారీ తిరిగి వెళ్తున్న సమయంలో అకస్మాత్తుగా ఓ వ్యక్తి లారీ వెనుక టైర్ల కింద పడ్డాడు. అతనిపైనుంచి లారీ టైర్లు వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. అక్కడే ఉన్న సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని మొదట తిరుమలలోని అశ్విని దవాఖానకు తీసుకెళ్లి, అనంతరం పోస్టుమార్టం నిమిత్తం తిరుపతిలోని ఎస్వీ దవాఖానకు తరలించారు. మృతుడిని తమిళనాడువాసిగా అనుమానిస్తున్నారు. ఆత్మహత్యపై తిరుమల వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదుచేసుకున్నారు.

## శ్రీవారి దర్శనానికి నకిలీ సిఫారసు లేఖ

### గుంటూరుకు చెందిన వ్యక్తి అరెస్ట్

**తిరుమల:** తిరుమల శ్రీవారి దర్శనానికి నకిలీ సిఫారసు లేఖలను పంపిన వ్యక్తిని పోలీసులు శుక్రవారం అరెస్టుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన వెంకటరత్నారెడ్డి అనే వ్యక్తి ముంబైలో ఇంటెలిజెన్స్ అసిస్టెంట్ కమిషనర్ అంటూ తిరుమల జేఈవో కార్యాలయానికి సిఫారసు లేఖను పంపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు రత్నారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో గతంలోనూ ఇదే తరహాలో దర్శనంచేసుకున్నట్టు రత్నారెడ్డి వెల్లడించాడని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల సిఫారసు లేఖలను జేఈవో కార్యాలయ సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.



నల్లగొండ జిల్లా ఎన్జీకొత్తపెల్లి, రామాంజపురం మధ్య రోడ్డు కిందకి దిగి నిలిచిపోయిన బస్సు

## ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం

### 18 మంది ప్రయాణికులు క్షేమం

**శాలిగౌరారం:** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల పరిధిలోని ఎన్జీకొత్తపెల్లి, రామాంజపురం గ్రామాల మధ్య శుక్రవారం ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. నకిరేకల్ నుంచి వయా శాలిగౌరారం మీదుగా మోత్కూర్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎన్జీకొత్తపెల్లి, రామాంజపురం గ్రామాల మధ్యకు చేరుకోగానే వ్యవసాయ పొలాలను దున్నేందుకు వస్తున్న ట్రాక్టర్‌డ్రైవర్ రోడ్డును అడ్డంగా దాటేందుకు ప్రయత్నించాడు. అకస్మాత్తుగా రోడ్డుపైకి ట్రాక్టర్ రావడంతో బస్‌డ్రైవర్ చాకచక్యంగా బస్సును మెల్లగా రోడ్డు కిందకి దింపి ప్రమాదం నుంచి తప్పించాడు. రోడ్డుపక్కనే గొయ్యి ఉన్నదని, బస్సు కొద్దిదూరం వెళ్తే పెనుప్రమాదం జరిగిదేనని ప్రయాణికులు ఆందోళన వ్యక్తంచేశారు. ఆ సమయంలో బస్సులో ప్రయాణిస్తున్న 18మంది భయాందోళతో కేకలు వేశారు. ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా రోడ్డుపైకి రావడంతోనే ఘటనకు కారణమని స్థానిక ఎస్సైకి బస్‌డ్రైవర్ నాగాచారి ఫిర్యాదు చేశారు.

## కేంద్రంలో భారీ ఎత్తున ఉన్నతాధికారుల బదిలీలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 13:** కేంద్ర ప్రభుత్వం భారీస్థాయిలో ఉన్నతాధికారులను బదిలీ చేసింది. 1987 తమిళనాడు క్యాడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి టీవీ సోమనాథన్ వ్యయ వ్యవహారాల కార్యదర్శిగా నియమితులయ్యారు. అక్టోబర్ 25న జమ్ముకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం లెఫ్టినెంట్ గవర్నర్‌గా గిరీష్ చంద్ర ముర్ము నియమితులైనప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉందని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ (డీవోపీటీ) తెలిపింది. ప్రస్తుతం ఆర్థిక సేవల విభాగం ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న రవిమిట్టల్‌ను సమాచార, ప్రసారాల శాఖ కార్యదర్శిగా నియమించినట్లు డీవోపీటీ శుక్రవారం జారీచేసిన ఆదేశాల్లో పేర్కొన్నది. ఇప్పటివరకు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ కార్యదర్శిగా ఉన్న అమిత్ ఖరేను ఆర్ సుబ్రమణ్యం స్థానంలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా బదిలీ చేసింది. ఇక 1984 బ్యాచ్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఆదాయం పన్నుశాఖ) అధికారిగా ఉన్న సంజయ్‌కుమార్ మిశ్రాకు కార్యదర్శిగా పదోన్నతి కల్పిస్తూ క్యాబినెట్ కేంద్ర నియామకాల కమిటీ ఆమోదముద్ర వేసింది. ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న కేపీ కృష్ణన్ స్థానంలో నైపుణ్యాభివృద్ధి, ఎంటర్‌ప్రెన్యూర్ శాఖ కార్యదర్శిగా ప్రస్తుతం నూతన సంప్రదాయేతర ఇంధన వనరుల శాఖ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌ను నియమించింది. ప్రస్తుత సాంస్కృతికశాఖ కార్యదర్శి అరుణ్ గోయల్‌ను భారీ పరిశ్రమలశాఖ కార్యదర్శిగా బదిలీ చేసింది.

# 23 నుంచి పుస్తక ప్రదర్శన

### హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ వెల్లడి



శుక్రవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో వివరాలు వెల్లడిస్తున్న హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఈ నెల 23 నుంచి జనవరి 1వ తేదీ వరకు ఎన్టీఆర్ స్టేడియంలో హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రోత్సాహంతో ఐదేండ్లుగా విజయవంతంగా పుస్తక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయస్థాయి గుర్తింపుపొందిన హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ఢిల్లీ, కోల్‌కతా, రాజస్థాన్ తర్వాత దేశంలోనే నాలుగోస్థానం దక్కించుకున్నదని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రదర్శనలో 330 స్టాల్స్‌లో తెలుగు, హిందీ, ఇంగ్లిష్, తమిళం, సంస్కృతం, ఉర్దూ, మరాఠీ, కన్నడ భాషలకు చెందిన పుస్తకాలు ఉంటాయన్నారు. విదేశీ ప్రచురణకర్తలు కూడా పాల్గొంటారని చెప్పారు. పుస్తక ప్రదర్శనలో భాగంగా ప్రతిరోజూ సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు, బాలసాహిత్య మేళాలు, కవిసమ్మేళనాలు నిర్వహిస్తామన్నారు. బాలమేళాలో 24న ఫ్యాన్సీడ్రెస్, మిమిక్రీవార్, 25న చిత్రలేఖనం, ఒక్క నిమిషం తెలుగు, 26న బాల కవిసమ్మేళనం, మ్యాజిక్ మసాల, 27న బృంద నృత్యపోటీలు, 28న పాటలపోటీలు (సోలో), వ్యాస రచన, 29న కథలుచెప్పడం, రాయడం, వినూత్న కళా ప్రదర్శన, 30న సైన్స్‌తో మనం, మాట్లాడే బొమ్మ వర్క్‌షాప్ ( వెంట్రిలాక్విజమ్), 31న క్రాఫ్ట్స్, పప్పెట్ వర్క్‌షాప్ కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. 31న విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తామన్నారు. సమావేశంలో హైదరాబాద్ బుక్‌ఫెయిర్ కార్యదర్శి కోయ చంద్రమోహన్, కోశాధికారి పీ రాజేశ్వర్‌రావు, బీసీ స్టడీ సర్కిల్ అధికారి బాలాచారి, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్ అసెంబ్లీ సమీపంలో చిరుత హల్‌చల్



**జైపూర్, డిసెంబర్ 13:** రాజస్థాన్ రాజధాని జైపూర్ నగరంలో ఓ చిరుత హల్‌చల్ చేసింది. ఆ రాష్ట్ర అసెంబ్లీ సమీపంలోని గ్రేటర్ కైలాస్ కాలనీలోకి ప్రవేశించిన ఈ చిరుతను బంధించడానికి అటవీశాఖ అధికారులు రెండురోజులపాటు శ్రమించాల్సి వచ్చింది. గురు, శుక్రవారాల్లో నగరంలోని వివిధ కాలనీల్లో హల్‌చల్‌చేసిన ఈ చిరుత చివరకు అసెంబ్లీ భవనం వెనుక వీధిలోని ఓ ఇంటి టెర్రస్ పైభాగంలోని స్టోర్‌రూంలో చిక్కింది. దీనిని బంధించే క్రమంలో ఇద్దరు అటవీశాఖ అధికారులు గాయపడ్డారు. దీనికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం సమీపంలోని జహ్లానా అడవిలో వదిలిపెడుతామని అధికారులు చెప్పారు.

నమస్తే తెలంగాణ
చిత్రం
[కరీంనగర్]
శనివారం 14 డిసెంబర్ 2019


'వరల్డ్‌ఫేమస్‌లవర్' చిత్రంలో విజయ్‌దేవరకొండ, ఇజాబెల్లె లెయితె

# సినిమా ప్రభావం చూపిస్తుంది


దీపికాపదుకునే

సినిమా సమాజాన్ని ప్రభావితం చేస్తుందని..ముఖ్యంగా యువత బాగా ఆకర్షితులవుతారని చెప్పింది దీపికాపదుకునే. సినిమాలు కేవలం వినోదానికే అనే సిద్ధాంతాన్ని తాను విశ్వసించనని, సమాజంలో బాధ్యతల్ని పెంపొందించే సినిమాలు రావాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఛపాక్' చిత్ర టీజర్ ఇటీవలే విడుదలైన విషయం తెలిసిందే. యాసిడ్ దాడి బాధితురాలు లక్ష్మీ అగర్వాల్ జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన దీపికాపదుకునే యువతపై సినిమా ప్రభావం గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. 'పాశ్చాత్య పాప్ సంస్కృతి ప్రభావంతో బాలీవుడ్ చిత్రసీమలో ఒకప్పుడు ఎన్నో గీతాలు తెరకెక్కాయి. యువతరంపై అవి తీవ్ర ప్రభావం చూపించాయి. సినీ తారల ఫ్యాషన్స్, స్టైల్స్‌ను ఎంతో ఉన్నత విజ్ఞానవంతులైన యువత కూడా ఫాలో అవుతుంటారు. కాబట్టి సమాజంపై సినిమా ప్రభావం తప్పకుండా ఉంటుంది. పరిశ్రమలోకి వచ్చిన తర్వాత క్రమంగా నాకు ఈ విషయం అర్థమైంది. సినిమాల ద్వారా మంచిని అందించే ప్రయత్నం చేస్తే అది కొద్దిమందికి చేరుకున్నా సంతోషమే' అని చెప్పింది దీపికాపదుకునే. రెండేళ్ల విరామం తర్వాత ఆమె హిందీలో నటించిన 'ఛపాక్' చిత్రం జనవరి 10న ప్రేక్షకులముందుకురానుంది.

# మత్తులో తికమక


కాలభైరవ, శ్రీసింహా, అతుల్య

'ఏమైందో తెలియని తికమక.. మత్తెక్కే అణువణువున ఇక...' అంటూ పాటపాడుకుంటున్నారు కీరవాణి తనయుడు శ్రీసింహా. ఆయన కథానాయకుడిగా అరంగేట్రం చేస్తున్న చిత్రం 'మత్తు వదలరా'. రితేష్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై చిరంజీవి (చెర్రీ), హేమలత నిర్మిస్తున్నారు. ఈ నెల 25న చిత్రం ప్రేక్షకులముందుకురానుంది. ఈ చిత్రంలోని 'ఏమైందో తెలియని తికమక' అనే లిరికల్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. రాకేందుమౌళి సాహిత్యాన్ని అందించిన ఈ గీతాన్ని పృథ్వీచంద్ర ఆలపించారు. కీరవాణి పెద్ద కుమారుడు కాలభైరవ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రచారంతో సినిమా ప్రమోషన్స్‌కు శ్రీకారం చుట్టారు. నిర్మాతలు మాట్లాడుతూ 'ప్రేక్షకులకు చిత్రం చేరువ కావడానికి పబ్లిసిటిని వినూత్నంగా చేయాల్సిన అవసరం వుంది. అందుకే ఈ చిత్ర ప్రచారాన్ని సరికొత్త పంథాలో ప్లాన్ చేశాం. వినోదం మేళవించిన మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ చిత్రమిది. ఇటీవల రామ్‌చరణ్ విడుదల చేసిన టీజర్‌కు అనూహ్య స్పందన లభిస్తోంది. ఈ సినిమా ద్వారా కొత్త నటుల్ని, సాంకేతిక నిపుణుల్ని తెలుగు చిత్రసీమకు పరిచయం చేస్తున్నాం' అన్నారు. నరేష్ ఆగస్త్య, అతుల్య చంద్ర, సత్య, వెన్నెలకిషోర్, బ్రహ్మాజీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సురేష్ సారంగం, ఎడిటర్: కార్తీక్ శ్రీనివాస్.


ఆర్.కె.గౌడ్, శ్యామ్, మంగ్లి, గురురాజ్, ముత్తమ్మ, సత్యప్రకాష్

# సోషల్‌మీడియాపై గీతం

'సత్యప్రకాష్ విలనిజాన్ని చాలా సినిమాల్లో చూశాను. ఆ అనుభవంతో ఈ సినిమా సెట్స్‌లో ఆయన్ని చూడగానే భయపడ్డాను. తెరవెనుక సత్యప్రకాష్ స్వభావం, తెలుగు భాషపై ఆయనకున్న పట్టు చూసి ఆశ్చర్యపోయాను' అని తెలిపింది గాయని మంగ్లి. నటుడు సత్యప్రకాష్ దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'ఊల్లాల ఊల్లాల'. నటరాజ్, నూరిన్, అంకిత నాయకానాయికలుగా నటిస్తున్నారు. సుఖీభవ మూవీస్ పతాకంపై గురురాజ్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలోని 'రాం రాం ' అనే పాటను గురువారం చిత్రబృందం విడుదలచేసింది. మంగ్లి, రోల్‌రైడాలతో కలిసి ఈ పాటను హాస్యనటుడు రఘుబాబు ఆలపించారు. కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించారు. ఈ సందర్భంగా మంగ్లి మాట్లాడుతూ 'ఈ పాట స్వయంగా ఆలపించడమే నాకుండా ఇందులో నటించాను. అలాగే హీరోయిన్ నూరిన్ పాత్రకు డబ్బింగ్ చెప్పాను' అని తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ 'జనవరి 1న ఈ సినిమాను విడుదలచేయనున్నాం. హారర్ థ్రిల్లర్ కథాంశంతో సత్యప్రకాష్ అద్భుతంగా సినిమాను రూపొందించారు' అని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఒకమాదిరిగా, బయటమరోలా ప్రవర్తించే మనస్తత్వాల్ని ఆధారంగా చేసుకొని 'రాం రాం..' పాటను రాసినట్లు గేయరచయిత కాసర్ల శ్యామ్ పేర్కొన్నారు. తనను నమ్మి దర్శకుడిగా అవకాశం ఇచ్చిన నిర్మాత గురురాజ్‌కు రుణపడి ఉంటానని సత్యప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతాని రామకృష్ణగౌడ్, జాయ్ తదితరులు పాల్గొన్నారు.














